Published by Telangana

TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

సంపుటి : 01 సంచిక : 147 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్ గురువారం 05-06-2025 పేజీలు :12 వెల :2/-

## విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా "సత్యమేవ జయతే" తెలుగు దినపత్రికలో బ్యూరో మండలాల రిపోర్టర్గా పనిచేయుటకు జిల్లాల నియోజకవర్గ స్థాయిలో ఉత్సవంతులు అయిన యువతి యువకులు కావలెను కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 9398191920.

- ఐపిఎల్‌లో విజేతగా నిలిచినఆర్‌సిబి జట్టు సన్మాన కార్యక్రమంలో విషాదం
- బెంగళూరు చిన్నస్వామిస్టేడియంలో తొక్కిసలాట
- న్యాయవిచారణకు ఆదేశించినకర్నాటక సిఎం సిద్ధరామయ్య
- మృతుల కుటుంబాలకు రూ.10లక్షలఎక్స్‌గ్రేషియా
- 35వేల మందిసామర్థం ఉన్న స్టేడియంలోకి 2లక్షల మంది అభిమానుల రాక
- గేట్లు బద్ధలుకొట్టుకొని దూసుకొచ్చిన అభిమానులు
- లాఠీఛార్జి, తొక్కిసలాట బౌరింగ్, వైదేహిఆసుపత్రులకు క్షతగాత్రులతరలింపు
- ఆసుపత్రులకు వెళ్లిబాధితులను పరామర్శించిన ఆ రాష్ట్ర సిఎం, డిప్యూటీ సిఎం
- తొక్కిసలాటపై రాష్ట్రపతి దిగ్భ్రాంతి
- హృదయ విదారక ఘటన : ప్రధాని

## విజయోత్సవంలో



# అపశ్రుతి

## ఆర్సీబీ విక్టరీ పరేడ్‌లో తొక్కిసలాట -11మంది దుర్మరణం

బెంగళూరు: ఆర్సీబీ గెలుపు సంబరాలలో విషాదం చోటు చేసుకుంది.. ఐపిఎల్ ట్రోపీని సాధించిన సందర్బంగా బెంగళూరు చిన్న స్వామి స్టేడియంలో నిర్వహించిన గెలుపు పరేడ్ కు వేలాదిగా అభిమానులు తరలివచ్చారు.. దీంతో జరిగిన తొక్కిసలాటలో11 మంది దుర్మరణం చెందారు.. పలువురు గాయపడ్డారు.. వారిలో అనేకమంది పరిస్థితి విషమంగా ఉంది..కాగాబెంగళూరు చిన్నస్వామి స్టేడియంలో జరిగిన ఈ విక్టరీ కార్యక్రమంలో గవర్నర్, సీఎం, మంత్రులు, టీమ్ సభ్యులు పాల్గొన్నారు.. ఈ సందర్భంగా తమ అభిమాన క్రీడాకారులను చూసేందుకు స్టేడియం లోపలికి ఒక్కసారిగా అభిమానులు తోసుకెళ్లారు.. బారికేడ్లు దూకి లోపలికి ప్రవేశించారు. ఒక్కసారిగా వేలాది మంది చొచ్చుకురావడంలో అభిమానులను పోలీసులు అదుపుచేయలేకపోయారు. ఈ సమయంలోనే తొక్కిసలాట జరిగింది.. అనేకమంది గాయపడ్డారు.. గాయపడిన వారిని చికిత్స కోసం తరలిస్తుండగా వారిలో 11 మంది మరణించారు..

క్రికెట్‌లో రాయల్ ఛాలెంజ్ బెంగళూరు (ఆర్సీబీ) విజయోత్సవ వేడుక 11 మంది ప్రాణాలను బలిగొంది. 50 మందికి గాయాలు అయ్యాయి. వీరిలో ఆరుగురు పరిస్థితి విషమంగా ఉంది. స్థానిక ప్రఖ్యాత చిన్నస్వామి స్టేడియంలో ఈ దారుణ ఘటన జరిగింది. మృతులలో ఆరుగురు పురుషులు, నలుగురు మహిళలు ఉన్నారు. ఐపిఎల్‌లో కర్నాటకకు చెందిన ఆర్‌సిబి జట్టు విజయం సాధించడంతో కర్నాటక రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యపు కర్నాటక క్రికెట్ అసోసియేషన్ (కెసిఎ) బుధవారం పెద్ద ఎత్తున విజయోత్సవ సభ ఏర్పాటు చేసింది. ఎందరో రాజకీయ నేతలు, సినీ దిగ్గజాలు, పలు రంగాలకు చెందిన వారు, వేలాదిగా తరలివచ్చిన ఈ కార్యక్రమంలో తొక్కిసలాట జరిగి, ఊపిరాడని స్థితిలో 11 మంది దుర్మరణం చెందారు. కార్యక్రమం ఇక్కడి విధాన్ సౌధ ఆవరణలో ఏర్పాటు అయింది. 18 సంవత్సరాల నిరీక్షణ తరువాత ఈ ఐపిఎల్‌లో ఈ జట్టుకు తొలిసారి ఈ విజయం దక్కింది. దీనితో కాంగ్రెస్ ప్రభుత్వం భారీ స్థాయిలో విజయోత్సవ సభ ఏర్పాటు చేసింది. కన్నడ భాషాభిమానం పొంగిపొర్లే కర్నాటకలో ఈ సభకు వేలాదిగా జనం తరలివచ్చారు. అయితే సరైన ఏర్పాట్లు లేకపోవడం, జనం అత్యుత్సాహంతో పరిస్థితి అదుపు తప్పి, తొక్కిసలాటకు దారితీసిందని వెల్లడైంది. క్రీడాభిమానులు ఒక్కసారి ముందుకు వెళ్లడంతో తొక్కిసలాటకు దారితీసింది. స్టేడియం ప్రవేశ ద్వారాల వద్ద జనం కేరింతలు చివరికి తొక్కిసలాటతో జనం గావుకేకల హాహాకారాల మధ్య విషాదానికి దారితీశాయి. తమ క్రికెట్ వీరులను దగ్గరి నుంచి చూడాలనే వెర్రితనం చివరికి వారి ప్రాణాల మీదికి తీసుకువచ్చింది. ఓ వైపు ఉత్సవం ముందు స్టేడియం బయట వేచి ఉన్న జనం అంతకంతకూ పెరిగిపోతూ ఉండటంతో వారిని అదుపు చేసేందుకు బెంగళూరు పోలీసు బృందాలు కష్టపడాల్సి వచ్చిం ది. ఓ దశలో వారిపై లాఠీఛార్జీకి కూడా దిగారు.
ఆర్‌సిబి గెలుపు ట్రోఫీతో జట్టు బెంగళూరుకు వచ్చింది. ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్ ఇతరులు విమానాశ్రయానికి వెళ్లి జట్టుకు

మిగతా 2లో



## రెండు దశల్లో

# జనగణన

- జనగణనతోపాటే కులగణన కేంద్రం ప్రకటన
- 2026 అక్టోబర్‌లో మంచు కురిసే ప్రాంతాల్లో గణన
- 2027లో దేశంలోని ఇతర ప్రాంతాల్లో నిర్వహణ
- 16ఏళ్ల తరువాత తొలిసారిగా జరుగుతున్న జనగణన
- 1881 తరువాత కులగణన చేపట్టడం ఇదే తొలిసారి

**న్యూఢిల్లీ :** కేంద్ర ప్రభుత్వం అత్యంత కీలకమైన దేశ జన గణన బృహత్తర కార్యక్రమ ఆరంభ ప్రకటన వెలువరించింది. భారతదేశ 16వ జ నాభా లెక్కలు (సెన్సస్) ఈసారి కులాల వారి జనాభా లెక్కింపులతో పా టు చేపడుతారని బుధవారం నాటి అధికారిక ప్రకటనలో తెలిపారు. 20 27 జనవరి 1 నుంచి ఈ ప్రక్రియ చేపడుతారని వివరించారు. ఇక ఈ జనగణనకు పేర్ల నమోదు సంబంధిత రెఫరెన్స్ తేదీని 2026 అక్టోబర్ 1గా ఖరారు చేశారు. ప్రపంచంలోనే అత్యధిక జనాభా గల దేశంలో జనగణన అందులోనూ ఈసారి కులాల వారిగా లెక్కింపు అనేది అత్యంత కిలక పరిణామం కానుంది. రెండు దశల్లో ఈ కార్యక్రమం సాగుతుంది. మంచు ఎక్కువగా కురిసే లద్ధాక్ ఇతర ప్రాంతాలలో ఈ జనాభా లెక్కల కార్యక్రమాన్ని 2027 మార్చి 1 నుంచి వేసవి కాల ఆరంభ దశలో చేపడుతారని ప్రకటనలో తెలిపారు. 2011 తరువాత 16 సంవత్సరాలకు ఈ సెన్సస్ జరుగుతుంది. కులగణనకు 30 లక్షలకు పైగా గణాంక కర్తలు ఎన్యూమరేటర్స్ విధుల్లోకి దిగుతారు. వారికి సూపర్‌వైజర్లు కూడా ఉంటారు. దేశంలోని అన్ని ప్రాంతాలకు ఇళ్ల వరకూ వెళ్లి జనాభాలెక్కలకు దిగడం, ఇందులో భాగంగానే ఈసారి కొత్తగా

మిగతా 2లో



# ప్రైవేట్ దగాఖానాలు

- ఇష్టారాజ్యంగా ఫీజులు వసూలు
- నాణ్యత లేని వైద్యసేవలు
- తరచూ వెలుగుచూస్తున్న వైద్యం వికటిస్తున్న ఘటనలు
- గాల్లో రోగుల ప్రాణాలు.. పట్టించుకోని అధికారులు
- తూతూ మంత్రంగా విచారణ.. కానరాని చర్యలు
- కలెక్టర్ జోక్యం చేసుకోవాలని ప్రజల వేడుకోలు

**సత్యమేవ జయతే - నిజామాబాద్ :** ఉమ్మడి జిల్లాలో నకిలీ వైద్యుల కలకలం రేగగా.. చాలా చోట్ల వైద్యం చేస్తున్న వ్యక్తులకు సరైన అర్హతలు ఉండడంలేదు. తమకు సంబంధంలేని, అవగాహన, నైపుణ్యం లేని అంశంలో జోక్యం చేసుకుంటుండడం రోగుల ప్రాణాల మీదికి తెస్తున్నది. ఉదాహరణకు శస్త్ర చికిత్సకు ముందు రోగికి మత్తు మందును సంబంధిత విభాగంలోని నిపుణులే రోగి ఆరోగ్య పరిస్థితిని వాకబు చేసి సరైన డోసును అందిస్తారు. కానీ నిజామాబాద్‌లో ఇందుకు విరుద్ధంగా మత్తు మందు ఎక్కిస్తున్నారు. ఇష్టమొచ్చినట్లుగా ఇతర విభాగాలకు చెందిన డాక్టర్లే మత్తు మందు సూదిని చేత బడుతున్నారు. ఎంత మొత్తంలో, ఏ మోతాదులో ఇస్తున్నారో అర్థం కాని పరిస్థితి. ప్రస్తుతం మత్తు మందు డాక్టర్ల కొరత విపరీతంగా వేధిస్తున్నది. ఈ మధ్య కాలంలోనే పేరుమోసిన మత్తు మందు డాక్టర్ కూడా హైదరాబాద్‌కు మకాం మార్చారు. దీంతో అందుబాటులో ఉండే వారి సంఖ్య ఒకరిద్దకన్నా ఎక్కువగా లేదు.
అలాంటప్పుడు రోజుకు పదుల సంఖ్యలో జరుగుతున్న ఆపరేషన్లకు మత్తు మందు ఇస్తున్నదెవరు?

మిగతా 2లో

# సంగారెడ్డి జిల్లాలో సరిగా 108 సేవలు అందించలేకపోతున్న జీవీకే ఈఎంఆర్ఐ 108 సంస్థ

- -ఎక్కడికక్కడ వెహికల్స్ ను డౌన్లో పెడుతున్న సిబ్బంది
- - 108 పైలెట్స్ ఉంటే ఏంటీలు ఉండరు
- -ఈఎంటిలు ఉంటే పైలెట్స్ ఉండరు
- -మ్యాన్ పవర్ లేక ఎక్కడికక్కడ నిలిచిపోతున్న 108 వాహనాలు
- -సేవలు సరిగా అందించలేక మనుషుల ప్రాణాలు గాల్లో కలుస్తున్న వైనం
- -సంగారెడ్డి జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్రవైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ మరియు కలెక్టర్ వల్లూరు క్రాంతి చేతులమీదుగా 23 కొత్త వాహనాలను ప్రారంభించిన ఫలితం మాత్రం శూన్యం
- -దీనిపైన వైద్య ఆరోగ్య శాఖ మంత్రి మరియు జిల్లా కలెక్టర్ గారు సమీక్షించి కొత్త సిబ్బందిని నియమించాలని కోరుతున్న పలు ప్రజాసంఘాల నాయకులు



2లో



## ప్రాణాలు పోతున్నా పట్టించుకోరా..? లైట్స్ లేకపోవడంతో హైవేపై అంధకారం

2లో

## 11 లక్షల సబ్‌స్క్రైబర్లున్న యూట్యూబర్‌కు షాక్.. గూఢచర్యం కేసులో అరెస్ట్!




2లో



## వానా కాలం.. జర పైలం..

## విద్యుత్ ప్రమాదాలతో

# అప్రమత్తతే రక్ష!

**సత్యమేవ జయతే - యాచారం :** విద్యుత్ ప్రమాదాలతో ప్రజలు, రైతులు, మూగ జీవాల ప్రాణాలు గాల్లో కలుస్తున్నాయి. వానాకాలం సందర్భంగా గాలివానకు విద్యుత్ స్తంభాలు విరిగిపడడం, విద్యుత్ వైర్లు తెగిపడడం, తీగలు కిందకు వాలిపోవడంతో విద్యుత్ ప్రమాదాలు తరచుగా జరుగుతున్నాయి. వర్షాకాలంలో విద్యుత్ ప్రమాదాలు పెరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని అధికారులు పేర్కొంటున్నారు. ప్రమాదాల నివారణకు తగు జాగ్రత్తలు పాటించాలని విద్యుత్ శాఖ అధికారులు తెలుపుతున్నారు. రైతులు ఇప్పటికే జోరుగా వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యారు. వ్యవసాయ బావుల మోటార్లు, స్టార్టర్ల వద్ద జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. ప్రజలు పలు జాగ్రత్తలు పాటించడం ద్వారా ప్రమాదాల నుంచి రక్షించుకోవచ్చని తెలుపుతున్నారు.

**ప్రమాదాలకు గురికాకుండా...**

మండలంలో వ్యవసాయ పొలాల వద్ద పశువులు, రైతులు మృతి చెందిన ఘటనలు ఎన్నో ఉన్నాయి. వర్షాలు పడినప్పుడు, ఇతర సమయాల్లో విద్యుత్ తీగలు తెగిపడడం, విద్యుత్ స్తంభాలు విరిగిపడి విద్యుత్ సరఫరా జరగడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. దీంతో ప్రజలు ఇంట్లో తీగలపై దుస్తులు ఆరవేసేటప్పుడు

మిగతా 2లో

# రెండు దశల్లో జనగణన

ఎవరెవరు ఏ కులానికి చెందిన వారు? అనే వివరాలను సేకరించడం అత్యంత సంక్లిష్టమైన అత్యంత శ్రమతో కూడిన కార్యక్రమం కానుంది. కులగణన వల్ల కులాలలో ఉన్న సామాజిక ఆర్థిక స్థితిగతుల గురించి విశ్లేషించుకునేందుకు వీలేర్పడుతుందని ప్రభుత్వం పేర్కొంది. జమ్మూ కశ్మీర్‌తో పాటు హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ వంటి మంచుకురిసే ప్రాంతాల్లోనూ రెండో దశలో సెన్సస్ సాగుతుంది.

**1881 తరువాత ఇదే తొలి కుల ప్రాతిపదిక జనగణన**

భారతదేశంలో సమగ్ర కులాల వారి జనాభా లెక్కల ప్రక్రియ బ్రిటిష్ వారి హయాంలో 1881 నుంచి 1931 మధ్యకాలంలో సుదీర్ఘంగా సాగింది. అప్పటికి జనాభా తక్కువనే. ఇక యుపిఎ ప్రభుత్వం 2011లో బలాల వారిగా సామాజిక ఆర్థిక స్థితిగతుల ప్రాతిపదికన కుల గణన 'ఎస్ఇసిసి) ని నిర్వహించింది.అప్పుడు కులాలవారి కీలక సమాచారం సేకరించారు. అయితే తెలియని రాజకీయ కారణాలతో ఈ వివరాలను వెలుగులోకి తీసుకురాలేదు. కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు పెద్ద ఎత్తున దేశంలో కులాల ప్రాతిపదికన జనాభా లెక్కల సేకరణ జరగాల్సిందేనని, అప్పుడే బడుగు వర్గాల ఆర్థిక సామాజిక, రాజకీయ స్థితిగతులు తెలిసి వస్తాయని పేర్కొంటూ వస్తోంది. ఇటీవలే ప్రధాని మోడీ ఈ డిమాండ్‌తో నిమిత్తం లేకుండానే దేశంలో కులాల జనగణన ప్రక్రియ ఉంటుందని ప్రకటించారు.

**తెలంగాణ, బీహార్‌లో మూడేళ్ల క్రితమే ఈ ప్రక్రియ**

కులాల వారి జనగణన ప్రక్రియను తెలంగాణ రాష్ట్రం, బీహార్‌లలో గత మూడేళ్లలోనే పూర్తి చేశారు. అయితే ఇది జాతీయ దృక్పథ అంశం కావడంతో ఈ సమగ్ర నివేదిక అధికారికంగా వెలుగులోకి రాలేదు. .సెన్సస్ సంబంధిత నోటిఫికేషన్ , రెఫరెన్స్ తేదీలను దాదాపుగా ఈ నెల 16 వ తేదీన వెలువరించే గెజిట్ ద్వారా ప్రకటిస్తారు. 1948 నాటి సెన్సస్ యాక్ట్ సెక్షన్ 3 నిబంధనల పరిధిలో ఈ గెజిట్ విడుదల అవుతుందని అధికార వర్గాలు బుధవారం తెలిపాయి.

రాజ్యాంగ నియమావళి ప్రకారం దేశ జనాభా గణన అది ఏ రూపంలో సాగినా పూర్తిగా కేంద్ర ప్రభుత్వ పరిధిలోకి వస్తుంది. సెవెన్త్ షెడ్యూల్‌లోని యూనియన్ లిస్ట్ 69 వ నిబంధన ఈ విషయాన్ని స్పష్టం చేస్తోంది.

రాష్ట్రాలు ఇప్పటివరకూ చేపట్టిన రాష్ట్రాలవారి జనగణనలు కేవలం రాజకీయ కోణాలతో , సమాజంలో అపోహలు సందేహాల కల్పనకు ఉద్దేశించినవే అని ఇవి అనధికారికం అని , పారదర్శకత లోపించినవి అని పైగా పలు హెచ్చుతగ్గులతో అసమగ్రరీతిలో సాగించినవే అని కేంద్రం బుధవారంనాటి ప్రకటనలో తెలిపింది.

ఈ ఏడాది ఎప్రిల్ 30వ తేదీన ప్రధాని మోడీ అధ్యక్షతన జరిగిన రాజకీయ వ్యవహారాల కేబినెట్ కమిటీ సమావేశంలోనే ఈసారి జనాభా గణనలో కులాల వారి జన గణన ఉంటుందని తెలిపారు. ఈ మేరకు ఈ కమిటీ కీలక నిర్ణయం తీసుకుంది. త్వరలోనే బీహార్, బెంగాల్‌లో జరిగే అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలోనే మోడీ సర్కారు ఈ ప్రక్రియకు దిగిందని కాంగ్రెస్ విమర్శించింది. కుల జనగణన తమ విజయం అని పేర్కొంటోంది. ఇక సామాన్యుడు అయితే ఎటువంటి కులగణన జరిగినా జరగకపోయినా తమ బతుకులు కథ వ్యథ ఇంతే అని వాపోతున్నాడు.

# ప్రైవేట్ దగాఖానలు

అన్నది అంతుచిక్కని ప్రశ్నగా మారింది. చాలా ఆపరేషన్లలో మత్తు మందు డోస్ ఎక్కువ కావడం, సరైన మోతాదులో ఇవ్వకపోవడం వల్ల ఇబ్బందులు తలెత్తిన సందర్భాలు అనేకం ఉన్నా పట్టించుకునే నాథుడు లేకుండా పోయాడు. హోదా ఒకటుంటే దవాఖాన లోపల మరో చికిత్స అందిస్తున్నారు. రికార్డుల్లో మాత్రం పేర్లను తారుమారు చేసి రాస్తున్నట్లుగా తెలుస్తున్నప్పటికీ వైద్యారోగ్య శాఖ తనిఖీ బృందాలకు ఇవేమీ కనిపించకపోవడం గమనార్హం.



**– పైన పటారం..లోన లోటారం..**

ప్రైవేట్ దవాఖానల్లో వైద్యం పైన పటారం లోన లోటారం చందంగా మారింది. చూడడానికి కార్పొరేట్ హంగులు, ఆర్భాటాలు ఏర్పాటు చేస్తున్నప్పటికీ వైద్య సేవల్లో మాత్రం నాణ్యత కనిపించడం లేదు. విపరీతమైన పీఆర్ నెట్వర్క్‌ను ఏర్పాటు చేయించుకుని రోగులను ఇబ్బడి ముబ్బడిగా ఇన్ పేషెంట్లుగా చేర్చుకుంటున్నారు.

చిన్న సమస్యతో వస్తే నానా రకాల భయాలు జొప్పించి రూ.లక్షల్లో బిల్లులు వేసి జేబులు గుల్లా చేస్తున్నారు. కొన్ని కేసుల్లో చిన్నపాటి సమస్యతో వస్తే ఏకంగా ప్రాణాలే పోతున్నాయి.

ఇలాంటి ఘటనలు నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లోని ప్రైవేటు దవాఖానల్లో తరచూ వెలుగు చూస్తున్నాయి.

వెన్నుపూస శస్త్ర చికిత్స కోసం వచ్చిన ఓ మహిళ మృతి చెందిన ఘటన వెలుగు చూడడంతో ఇప్పుడు మరోసారి ఈ వ్యవహారం చర్చనీయాంశంగా మారింది. ఈ వ్యవహారంలో ఏం జరిగిందో ఏమో కాని ప్రైవేటు దవాఖానల్లో కాలు పెట్టాలంటేనే జనాలు జంకే పరిస్థితి ఏర్పడింది. ప్రైవేటు దవాఖానల ఆగడాలపై కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు చొరవ తీసుకుని తనిఖీలకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. సాధారణ ప్రసవాల విషయంలో పూర్వ కలెక్టర్ నారాయణ రెడ్డి అద్భుతమైన చొరవ తీసుకున్నారు. ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి దవాఖాన నిర్వాహకులను దారికి తీసుకువచ్చారు.

నారాయణ రెడ్డి మాదిరిగా ప్రస్తుత కలెక్టర్ స్పందించాలని ప్రజలు కోరుతున్నారు. ప్రజలకు మేలు చేసే విధంగా ప్రైవేటు దవాఖానలకు ముకుతాడు వేసి తనదైన మార్క్‌ను చూపించాలని వేడుకుంటున్నారు.

**– వైద్యారోగ్య శాఖ లోపాల పుట్ట**

నిజామాబాద్ జిల్లా వైద్యారోగ్య శాఖ లోపాల పుట్టగా మారింది. తనిఖీలు లేకపోవడంతో ప్రైవేటు దవాఖానల్లో దోపిడీ తంతుకు అడ్డూ అదుపు లేకుండా పోయింది. దీంతో సామాన్యులు దోపిడీకి గురవుతున్నారు. అసలు ప్రైవేట్ దవాఖానల్లో ఏం జరుగుతుందో అర్థం కాని పరిస్థితి ఏర్పడింది. వైద్య సేవల్లో లోపాలు బహిర్గతమైతే సామాన్యులకు అనేక చట్టాలు అనుకూలంగా ఉన్నాయి. వైద్య నిర్లక్ష్యంతో ప్రాణ నష్టం జరిగినట్లు ఫిర్యాదు అందిన వెంటనే తెలంగాణ వైద్యారోగ్య శాఖ చర్యలు చేపట్టాల్సి ఉంటుంది. డీఎంహెచ్‌వో ఆధ్వర్యంలో స్వతంత్ర విచారణ సంఘం ఏర్పాటు చేయాలి. ఈ సంఘం దవాఖాన రికార్డులు, చికిత్స ప్రక్రియ, సిబ్బంది నిర్వహణను పరిశీలిస్తుంది. ఆరు రోజుల క్రితం వివాహిత మృతి కేసులో డిప్యూటి డీఎంహెచ్‌వో ఆధ్వర్యంలో పరిశీలన చేపట్టారు.దవాఖాన లైసెన్స్, వైద్య సౌకర్యాలు, సిబ్బంది అర్హతలను ఈ విచారణ కమిటీ తనిఖీ చేస్తుంది. నిర్లక్ష్యం నిరూపితమైతే, దవాఖాన లైసెన్స్ సస్పెండ్ చేయవచ్చు. జరిమానా కూడా విధించవచ్చు. ఆరోగ్య శ్రీ లేదా ఇతర ప్రభుత్వ పథకాల కింద చికిత్స జరిగినతే ఆరోగ్య శ్రీ ట్రస్ట్ లేదా జిల్లా వైద్యారోగ్య శాఖలో ఫిర్యాదు నమో దు చేయవచ్చు. వైద్య సిబ్బంది ఈ అంశంలో నిర్లక్ష్యం వహిస్తే సస్పెన్షన్, బదిలీ లేదా శాఖాపరమైన చర్యలు తీసుకోవచ్చు. భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) సెక్షన్ 106(1) ప్రకారం ఎవరైనా నిర్లక్ష్యం లేదా హఠాత్తు చర్య వల్ల మరణం సంభవిస్తే ఏడేండ్ల వరకు జైలు శిక్ష, జరిమానా విధించవచ్చు.

**– వైద్యసేవల్లో లోపాలపై ఫిర్యాదు చేస్తే చర్యలు**

ప్రైవేటు దవాఖానల్లో వైద్యంవల్ల ఎవరికైనా ఇబ్బందులు తలెత్తినా, లోపాలు వెలుగు చూసినా వైద్యారోగ్య శాఖకు ఫిర్యాదు చేయవచ్చు. ఫిర్యాదు ఆధారంగా విచారణ చేపట్టి సదరు ప్రైవేటు దవాఖానపై చర్యలు తీసుకుంటాం. డాక్టర్ లైసెన్సు రద్దు కోసం చర్యలు కూడా చేపడతాం. ఈమధ్యే చోటుచేసుకున్న ఓ వివాహిత మృతిపై మాకు ఇప్పటి వరకు ఫిర్యాదు రాలేదు. అసలు ఏం జరిగిందో తెలుసుకునేందుకు మా నిపుణుల బృందం దవాఖానకు వెళ్లి పూర్తి వివరాలను సేకరిస్తున్నది.

– రాజశ్రీ, వైద్యారోగ్య శాఖ అధికారిణి, నిజామాబాద్ జిల్లా

– వార్త సేకరణ : విక్రమ్ బత్తుల (సత్యమేవ జయతే తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ )

# సంగారెడ్డి జిల్లాలో సరిగా 108 సేవలు అందించలేకపోతున్న జీవీకే ఈఎంఆర్ఐ 108 సంస్థ

**సత్యమేవ జయతే –సంగారెడ్డి**

సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో అంగరంగ వైభవంగా 23 అంబులెన్సును తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ మరియు జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి చేతుల మీదుగా నూతన వాహనాలను ప్రారంభించారు అయితే ప్రస్తుతం సంగారెడ్డిలో గత మూడు నెలలుగా 108 అంబులెన్స్ సర్వీసులు సరిగా సేవలు అందించలేకపోతున్నాయి దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సంగారెడ్డి జిల్లాలో మొత్తం 23 అంబులెన్స్‌లు ఉండగా. అవి సరిగా పనిచేయకపోవడంతో జీవీకే ఈఎంఆర్ఐ సంగారెడ్డి ఇఎంఈలు సరిగా మెయింటెనెన్స్ చేయలేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈఎంటిలు ఉంటే పైలెట్స్ ఉండరు, పైలెట్స్ ఉంటే ఇఎంటిలు ఉండరు. ఈ సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులకు కూడా ఇన్ టైం లో కూడా సరిగా జీతాలు ఇవ్వడం లేదని సమాచారం వస్తుంది దీంతో ఏ సమయంలో ఎలాంటి కేసులు వచ్చినా సర్వీస్ అందించడంలో




ఫెయిల్ అవుతున్న 108 అంబులెన్స్ సర్వీసులు. దీంతో 108 అంబులెన్సును డౌన్లో పెట్టాల్సి వస్తుంది. ఈ సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులకు కూడా ఇన్ టైం లో కూడా సరిగా జీతాలు ఇవ్వడం లేదని సమాచారం వస్తుంది .ఇది ఎంతవరకు నిజమో అబద్ధమో కూడా జిల్లా కలెక్టర్ గారు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి గారు సంబంధిత అధికారులు ఒకసారి సమీక్షించాలని పలు ప్రజాసంఘాల నాయకులు కోరుతున్నారు. ఇలా శాలరీలు లేటుగా ఇవ్వడం వల్ల కూడా మానేస్తున్నారని సమాచారం. అయితే కొత్తగా మళ్లీ నూతన సిబ్బందిని రిక్రూట్మెంట్ చేసి కొత్తవారికి ఉద్యోగాలు ఇచ్చి సిబ్బంది నియమించి మళ్లీ యధావిధిగా మంచి సేవలు అందించాలని అదేవిధంగా 108 లో పనిచేస్తున్న ఉద్యోగస్తులు జీతాలు పెంచుతామని ప్రభుత్వం హామీ ఇచ్చింది.ఇప్పటివరకు కూడా వారి జీతాలు పెంచడంలో ఎలాంటి చొరవ ప్రభుత్వం తీసుకోలేదని ప్రభుత్వం వారి జీతాలు పెంచుతామని మాట ఇచ్చిన ప్రకారం వారి జీతాలు పెంచాలని పలు ప్రజా సంఘాల నాయకులు కోరుతున్నారు.

# వానా కాలం.. జర పైలం.. విద్యుత్ ప్రమాదాలతో అప్రమత్తతే రక్ష!

అప్రమత్తంగా ఉండాలి. వర్షానికి తడిసిన గోడలను, విద్యుత్ స్తంభాలను ముట్టుకోకూడదు. విద్యుత్ సరఫరా, ప్రమాదాల సమయాల్లో టోల్ ఫ్రీ. నంబర్ 18004250028, హెల్ప్ లైన్ 1912 సం బర్, విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం అందించాలని తెలుపుతున్నారు. విద్యుత్ ప్రమాదాలపై అధికారులు గ్రామాల్లో రైతులకు అవగాహన కల్పిస్తున్నారు.

**– వర్షాకాలం పాటించాల్సిన జాగ్రత్తలు..**

వ్యవసాయ బావుల వద్ద మోటార్లు, స్టార్టర్లను తడి చేతులతో తాకొద్దు.మోటార్లలో ఏమైనా సమస్యలు వచ్చినప్పుడు సొంతంగా మరమ్మతులు చేయకుండా సంబంధిత మెకానిక్ ను సంప్రదించాలి.విద్యుత్ సరఫరాలో సమస్యలు ఎదురైనప్పుడు రైతులు, ప్రజలు విద్యుత్ అధికారులకు సమాచారం ఇవ్వాలి. మోటార్ల వద్ద స్టార్టర్లను చెక్క బాక్సుల్లో ఎత్తుగా ఏర్పాటు చేసుకోవాలి.మోటార్లకు నేరుగా విద్యుత్ సరఫరా కాకుండా మధ్యలో ఫ్యూజ్ బాక్స్ ఏర్పాటు చేసుకోవాలి.

వర్షాలకు తెగిపడిన విద్యుత్ తీగలు, కూలినస్తంభాలల వద్ద విద్యుత్ సరఫరా అయితే వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలి.

ఇంటి ఆవరణలో ఏర్పాటు చేసుకున్న ఇనుప రేకులకు విద్యుత్ సరఫరా అయ్యే అవకాశాలు ఉన్నాయి. ఇనుప తీగలను దండాలుగా కట్టు కోవద్దు.పశువులు విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లు, తీగల వద్దకు వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలి. ప్రతి ఇంట్లో వైరింగ్ కోసం నాణ్యమైన ఉత్పత్తులను వినియోగించాలి. ముందస్తు జాగ్రత్తగా తప్పకుండా ఎర్తింగ్ చేసుకోవాలిచేతులతో ప్లగ్గు, మోటార్లను ముట్టుకోవద్దు. చార్జింగ్ పెట్టి సెల్ ఫోన్ లో మాట్లాడొద్దు. విద్యుత్ షాక్ కు గురైన వ్యక్తిని ముట్టుకోకుండా, అతడిని విద్యుత్ తీగల నుంచి వేరు చేసేందుకు కర్ర, ప్లాస్టిక్ వస్తువులతో ప్రయత్నించాలి. వ్యవసాయ క్షేత్రాల వద్ద నాణ్యత గల పంపు సెట్లను వినియోగించాలి.

ఇంట్లో, వ్యవసాయ పొలాల వద్ద విద్యుత్ వైర్లు ఫెయిల్ అయిన వాటిని గుర్తించి నాణ్యమైన కొత్తవి వినియోగించాలి.

# ప్రాణాలు పోతున్నా పట్టించుకోరా..? లైట్స్ లేకపోవడంతో హైవేపై అంధకారం

**సత్యమేవ జయతే – గుమ్మడిదల :** ఇది బాలానగర్ నుంచి మెదక్ వరకు ఉన్న జాతీయ రహదారి (765డీ) ఈ హైవే ఆధునీకరించినప్పటి నుంచి హైవేకు అయిన ఖర్చులను తీసుకోవడానికి గుమ్మడిదల మండల శివారులో టోల్ ప్లాజా కూడా ఏర్పాటు చేశారు. ఈ దారి మీదుగా పోవాలంటే ప్రతీ వాహనం టోల్ టాక్స్ చెల్లించవలసిందే. టోల్ టాక్స్‌ల వసూలు మీద ఉన్న శ్రద్ధ హైవేపై లైట్స్ ఏర్పాటుపై లేకపోవడంతో హైవేపై అంధకారం నెలకొంటుంది. గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని దోమడుగు మున్సిపల్ వార్డు మీదుగా వెలుతున్న హైవేపై అమరవీరుల స్థూపం నుంచి యూటర్న్ మీదుగా వెలుతున్న డా. బీఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు లైటింగ్ లేకపోవడంతో అంధకారమయంగా దర్శనమిస్తుంది. అంతే కాకుండా దోమడుగు యూటర్న్ వద్ద పగటి పూటనే వారంలో ఒకరోజు రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి.

ఈ ప్రమాదంలో వాహనదారులు ప్రాణాలు కోల్పోతున్నారు. మరి రాత్రివేళలో హైవే అంధకారంగా ఉంటే ఎన్ని ప్రమాదాలు జరుగుతాయి అంటూ హైవే అథారిటీ అధికారులను స్థానికులు ప్రశ్నిస్తున్నారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా వాహనదారుల ప్రయాణానికి సహకరించాలని స్థానిక ప్రజలు, నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

# 11 లక్షల సబ్‌స్క్రైబర్లున్న యూట్యూబర్‌కు షాక్.. గూఢచర్యం కేసులో అరెస్ట్!

**– పంజాబ్‌లో ప్రముఖ యూట్యూబర్ జస్బీర్ సింగ్ అరెస్ట్**

**– జ్యోతి మల్హోత్రాతో సంబంధాలున్నట్లు వెల్లడి**

**– జస్బీర్ ఆర్థిక లావాదేవీలు, కార్యకలాపాలపై ఆరా**

**సత్యమేవ జయతే– పంజాబ్ :** సోషల్ మీడియాలో సంచలనాలు సృష్టిస్తూ లక్షలాది మంది ఫాలోవర్లను సంపాదించుకున్న ప్రముఖ యూట్యూబర్ ఇప్పుడు గూఢచర్యం ఆరోపణలతో కటకటాల పాలయ్యాడు. పంజాబ్‌లో ఈ ఘటన చోటుచేసుకుంది. యూట్యూబ్‌లో 11 లక్షల మంది (1.1 మిలియన్) సబ్‌స్క్రైబర్లు కలిగిన జస్బీర్ సింగ్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. అతనిపై గూఢచర్యం ఆరోపణలు నమోదయ్యాయి.పంజాబ్‌కు చెందిన జస్బీర్ సింగ్ తన యూట్యూబ్ ఛానల్ ద్వారా విశేష ప్రజాదరణ పొందాడు. దేశ భద్రతకు సంబంధించిన సున్నితమైన సమాచారాన్ని చేరవేస్తూ గూఢచర్యానికి పాల్పడ్డాడన్న ఆరోపణలపై పంజాబ్ పోలీసులు జస్బీర్ సింగ్‌ను అదుపులోకి తీసుకున్నారు. గూఢచర్యం ఆరోపణలతో అరెస్ట్ అయిన జ్యోతి మల్హోత్రాతో జస్బీర్ సింగ్‌కు సంబంధాలున్నట్లు కూడా పోలీసులు గుర్తించారు. ఈ కోణంలో కూడా దర్యాప్తు ముమ్మరం చేశారు. జస్బీర్ సింగ్ కార్యకలాపాలు, ఆర్థిక లావాదేవీలు, ఎవరెవరితో సంబంధాలు కొనసాగిస్తున్నాడనే విషయాలపై పోలీసులు లోతుగా విచారణ జరుపుతున్నారు. భారీ సంఖ్యలో ఫాలోవర్లు ఉన్న ఒక యూట్యూబర్ ఇలా గూఢచర్యం ఆరోపణలతో అరెస్ట్ కావడం సోషల్ మీడియా వర్గాల్లో కూడా చర్చనీయాంశంగా మారింది. జస్బీర్ సింగ్ ప్రస్తుతం పోలీసుల కస్టడీలో ఉన్నాడు. విచారణ పూర్తయితే మరిన్ని వివరాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

# విజయోత్సవంలో అపశ్రుతి




స్వాగతం పలికారు. విరాట్ కోహ్లీ, కృనాల్ పాండ్య, టీమ్ డేవిడ్, దినేశ్ కార్తిక్‌కు ఆయన పుష్పగుచ్ఛాలు అందించి బెంగళూరుకు స్వాగతం పలికారు. క్రికెట్ ఎరుపు రంగు ఆర్‌సిబి జెండాలు పట్టుకుని తరలివచ్చారు. దీనితో విధాన్ సౌధ పరిసర ప్రాంతం అంతా ఎరుపు రంగుతో నిండింది. క్రికెట్ హీరోలను చూసేందుకు జనం గేట్లు, చెట్లు ఎక్కడంతో ఏం జరుగుతుందో తెలియని స్థితి ఏర్పడింది. గేట్ 2 నుంచి జనం లోపలికి వెళ్లడానికి యత్నించిన చేష్టలతో తొక్కిసలాట జరిగింది. మంగళవారం అహ్మదాబాద్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో ఆర్సీబీ ఈ ఫైనల్‌లో పంజాబ్ కింగ్స్‌ను 7 వికెట్ల తేడాతో ఓడించి కాలరేగరేసింది. ఆర్సీబీ ఈ విజయం సాధించడంతో మంగళవారం రాత్రి అంతా బెంగళూరులో సందడే సందడి వాతావరణం నెలకొంది. హోటల్స్‌లో వీధులలో సంబరాలు మిన్నంటాయి. కాగా బౌరింగ్ ఆస్పత్రిలో ఏడుగురు, వైదేహి ఆస్పత్రిలో నలుగురు మృతి చెందినట్లు అధికార వర్గాలు తెలిపాయి.

**ప్రధాని దిగ్భ్రాంతి...** చిన్నస్వామి స్టేడియం తొక్కిసలాట ఘటనపై ప్రధాని నరేంద్ర మోడీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతులకు సంతాపం తెలియజేసిన ప్రధాని మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అంతేకాదు ఆత్మీయులను కోల్పోయిన కుటుంబాలకు రూ.2 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. క్షతగాత్రులకు రూ.50 వేల పరిహారం చెల్లిస్తామని ప్రకటించారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం చేతకాని తనానికి నిదర్శనం.. తొక్కిసలాట ఘటనపై కిషన్ రెడ్డి

బెంగళూరు చిన్నస్వామి స్టేడియం వద్ద జరిగిన తొక్కిసలాట ఘటన చాలా దురదృష్టకరమని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ఈ ఘటనకు పూర్తిగా కర్ణాటక ప్రభుత్వం, పోలీసుల వైఫల్యమే కారణమని మండిపడ్డారు. ఆర్సిబి విక్టరీ పరేడ్ సందర్భంగా బెంగళూరు చిన్నస్వామి స్టేడియం వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనలో 11 మంది అభిమానులు ప్రాణాలు కోల్పోయారు.

ఈ ఘటనపై స్పందించిన కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. కర్నాటక కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేశారు. స్టేడియం వద్దకు భారీ సంఖ్యలో అభిమానులు వస్తారని తెలిసి కూడా తగిన ఏర్పాట్లు చేయకపోవడం దారుణమన్నారు. అభిమానులను నియంత్రించలేక పోయామని ఆ రాష్ట్ర సిఎం, డిప్యూటీ సిఎం ప్రకటించడం వారి చేతకాని తనానికి నిదర్శనమని ఆయన విమర్శలు చేశారు. తొక్కిసలాటలో ప్రాణాలు కోల్పోయిన వారి ఆత్మ శాంతించాలని కోరుకుంటున్నానని.. ఘటనలో గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించాలని కిషన్ రెడ్డి అన్నారు.

# టైగర్ జోన్ ఏర్పాటుకు ఉత్తర్వులు జారీ

**ఆదిలాబాద్ :** పెద్ద పులుల మనుగడ, సంరక్షణకు అనేక సవాళ్లు ఎదురవుతున్న నేపథ్యంలో ప్రభుత్వం కొమరం భీం, ఆసిఫాబాద్ డివిజన్లను టైగర్ కన్జర్వేషన్ జోన్‌గా ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, తెలంగాణ సరిహద్దుల ఆవాసంగా ఉన్న ప్రధానమైన పెద్ద పులుల కారిడార్ ను కన్జర్వేషన్ రిజర్వుగా గుర్తిస్తూ ప్రభుత్వం జీవో నెంబర్ 49 జారీ చేసింది. కొమరం భీం జిల్లాలోని ఈ రెండు అటవీ డివిజన్ లు ఇప్పటివరకు కవ్వాల్ టైగర్ రిజర్వ్ పరిధిలోనే కొనసాగుతోంది. తెలంగాణ మహారాష్ట్ర సరిహద్దుల్లోని కొమరం భీమ్ జిల్లాలోని ఈ రెండు డివిజన్ల అటవీ విస్తీర్ణం పరిధి 1,49,288.88 హెక్టార్లుగా విస్తరించి ఉంది. కొత్తగా ప్రభుత్వం ఆమోదించిన కన్జర్వేషన్ రిజర్వ్ అటవీ ప్రాంతం 1492.88 చదరపు హెక్టార్ల పరిధి గా విస్తరించింది. 78 రిజర్వ్ ఫారెస్ట్ బ్లాకు లుగా గుర్తిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.

**పెద్ద పులుల ఆవాసానికి అనువైన స్థలంగా**

పెద్దపులుల ఆవాసానికి అనువైన కాగజ్ నగర్ డివిజన్ లోని కదంబ, బెజ్జూర్, గార్లపేట్ ముఖ్యమైన కేంద్రాలుగా గుర్తించారు. కన్జర్వేషన్ రిజర్వ్ గా ప్రభుత్వం గుర్తించడంతో ఆసిఫాబాద్ డివిజన్ లోని ఆసిఫాబాద్, తీర్యాని, రెబ్బెన, కెరమెరి అటవీ రేంజ్ పరిధి, కాగజ్ నగర్ డివిజన్ లోని కాగజ్ నగర్, సిర్పూర్ టి, బెజ్జూర్, పెంచికల్పేట్, కార్జెల్లి రేంజ్ పరిధిలో పులులు వన్యప్రాణుల సంరక్షణకు ఇక పకడ్బందీ చర్యలు చేపట్టనున్నారు.

**మూడు రాష్ట్రాల సరిహద్దులకు టైగర్ రిజర్వ్ విస్తరణ**

కొమురం భీం జిల్లాలోని రెండు డివిజన్ లు టైగర్ రిజర్వు కన్జర్వేషన్ పరిధిలోకి రావడంతో మహారాష్ట్ర చంద్రపూర్ జిల్లాలోని తడోబా, అందేరి, ఇంద్రావతి, ఛత్తీస్‌గఢ్ టైగర్ జోన్ కారిడార్ మరింత వైశాల్యంతో విస్తరించనుంది. మూడు రాష్ట్రాల సరిహద్దులను అనుసంధానం చేస్తూ పెద్దపులలో సంరక్షణకు పకడ్బందీ చర్యలు తీసుకున్నారు.

**ఏజెన్సీలో ఆంక్షలు కఠినతరం**

ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా కవ్వాల్ టైగర్ జోన్ పరిధిలో ఇప్పటికే ఆంక్షలు ప్రజల్లో ఆందోళన కలిగిస్తుండగా, కొమురం భీం టైగర్ కన్జర్వేషన్ ఏర్పాటు వల్ల వందలాది పల్లెల్లో, అటవీ శివారు గూడెల్లో భయభ్రాంతులకు గురవుతున్నారు. అడవుల్లోకి వెళ్లకుండా నిషేధిస్తూ అటవీశాఖ ఆంక్షలు విధించే అవకాశం ఏర్పడింది. పంటచేలకు, వంట సరుకు కోసం అడవికి వెళ్లాలన్నా అధికారుల అనుమతి తప్పనిసరిగా మారింది. పంట చేనుకు కంచె వేసినా, పూరిగుడిసెకు పొరక తెచ్చినా ఇబ్బందులు తప్పవని ప్రజలు భావిస్తున్నారు. ఇప్పటికే వన్యప్రాణులను హత మారుస్తున్నారని, పంట చేనుకు కంచి ఏర్పాటు చేస్తున్నారని, పోడు భూముల్లో సాగు చేస్తున్నారని అటవీ సిబ్బంది.

వేధింపులకు గురి చేయడమే గాక కేసులు నమోదు చేస్తున్నట్టు ఈ ప్రాంత ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల పరిధిలో మానవ రాకపోకలు, సంబంధాలపై ఆంక్షలు విధించి గ్రామాలను కూడా తరలించే అవకాశం లేకపోలేదని స్థానికులు పేర్కొంటున్నారు. ప్రభుత్వం వన్యప్రాణుల భద్రత సంరక్షణ కోసం ఏర్పాటు చేసిన కన్జర్వేషన్ రిజర్వ్ ఉత్తర్వులను విరమించుకోవాలని, అటవీ ప్రాంత ప్రజలపై ఆంక్షలు లేకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

# ఊహించని రీతిలో జనం వచ్చారు: సిఎం సిద్ధరామయ్య

ఊహించిన దానికన్నా ఎన్నోరెట్ల మంది జనం రావడం వల్లనే తొక్కిసలాట ఘటన చోటు చేసుకుందని ముఖ్యమంత్రి సిద్ధ రామయ్య మీడియా సమావేశంలో చెప్పారు. స్టేడియం కెపాసిటీ 35 వేలు కాగా 2 3లక్షల మంది జనం తమ అభిమాన క్రికెట్ జట్టు విజయోత్సవంలో పాల్గొనడానికి స్టేడియం వద్దకు చేరుకున్నారని ఆయన చెప్పారు. తొక్కిసలాటలో 11 మంది చనిపోయారని, మరో 33మంది తీవ్రంగా గాయపడ్డారని ముఖ్యమంత్రి చెప్పారు. 'ఇది చాలా తీవ్రమైన దుర్ఘటన. దాదాపు 14 మంది ఔట్‌పేషంట్లుగా చికిత్స తీసుకున్నారు. నేను బౌరింగ్ ఆస్పత్రిని సందర్శించి క్షతగాత్రులను పరామర్శించాను. ఇలాంటి ఘటన ఇంతకు ముందు ఎన్నడూ జరగలేదు.

ఘటనపై ప్రభుత్వం తీవ్ర విచారం వ్యక్తం చేస్తోంది' అని ముఖ్యమంత్రి మీడియా సమావేశంలో చేసిన ప్రకటనలో తెలిపారు. 'జనం ఊహించినదానికన్నా ఎన్నో రెట్లు ఎక్కువ మంది వచ్చారు. విధాన సౌధ ముందు దాదాపు లక్ష మంది జనం చేరారు. అయితే అక్కడ ఎలాంటి ఘటనా చోటు చేసుకోలేదు. అయితే చిన్నస్వామి స్టేడియం వద్దనే మరణాలు సంభవించాయి. కర్నాటక క్రికెట్ అసోసియేషన్ కానీ, ప్రభుత్వం కానీ ఎవరు కూడా ఇంత మంది జనం వస్తారని భావించలేదు. స్టేడియంలో 35 వేల సీటింగ్ కెపాసిటీ ఉంది. అంతకంటే కాస్త ఎక్కువ మంది వస్తారని మేము అనుకున్నాం. అయితే దాదాపు 2 3లక్షల మంది అక్కడ గుమికూడారు' అని ముఖ్యమంత్రి చెప్పారు.

### అక్రమంగా జరుగుతున్న గోవుల రవాణాను అడ్డుకున్న బిజెపి నాయకులు రజనీకాంత్, సాయిరాం, బజరంగ్ దళ్ నాయకులు








సత్యమేవ జయతే- వట్ పల్లిసంగారెడ్డి జిల్లా వట్పల్లిలో అక్రమంగా జరుగుతున్న గోవుల రవాణాను అడ్డుకున్న బిజెపి నాయకులు రజనీకాంత్, సాయిరాం, బజరంగ్ దళ్ నాయకులు ప్రశాంత్ తదితరులపై జరిగిన దాడిని విశ్వహిందూ పరిషత్ నేషనల్ స్పోక్స్ పర్సన్ డాక్టర్ రావినూతల శశిధర్, మందిర్ మట్ జాతీయ అధ్యక్షులు రామరాజు లు ఖండించారు. ఈ సందర్భంగా దాడిలో గాయపడిన రజనీకాంత్ ను నారాయణఖేడ్లో పరామర్శించారు. అనంతరం నారాయణఖేడ్ డీఎస్పీ కార్యాలయంలో ఏ ఎస్ పి సంజీవరావుకు అక్రమ రవాణా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. చట్టానికి వ్యతిరేకంగా అక్రమంగా జరుగుతున్న ఆవుల రవాణా ను అడ్డుకోవాలని కోరారు. బజరంగ్దళ్ రాష్ట్ర అధ్యక్షులు సుభాష్ చందర్, హిందూ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## స్పీకర్ కు గడ్డం ప్రసాద్ కుమార్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన నవాబ్ పేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంకటయ్య..



సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా..తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కు నవాబ్ పేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మేడిపల్లి వెంకటయ్య శుభాకాంక్షలు తెలిపారు. వెంకటయ్య మాట్లాడుతూ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఇంకా ఎన్నో పుట్టిన రోజులు జరుపుకోవాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## భూ భారతి తో రెవిన్యూ సమస్యలు పరిష్కారం...



సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా. వికారాబాద్ మున్సిపల్ పరిధిలో ని కొత్తగాడి మరియు గోదంగూడ గ్రామాలకు సంబందించి భూభారతి రెవిన్యూ దరఖాస్తులు 55 వచ్చినట్లు అధికారులు తెలిపారు..మ్యూటీషన్ మరియు వారసత్వం దరఖాస్తు లు వచ్చాయి. ఈ కార్యక్రమం లో వికారాబాద్ డిప్యూటీ తహసీల్దార్ అనిత సీనియర్ అసిస్టెంట్ సురేష్ సరోజ హర్ష వర్ధన్ రెడ్డి.రెవిన్యూ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన ధరఖాస్తుల్లో అర్హులైన వారిని గుర్తించండి.









### ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలి.

### జిల్లా లో ఆరు గ్యారంటీల అమలు పై దృష్టి.

### సమగ్ర సమీక్ష సమావేశం %-% ప్రజా సంక్షేమ పథకాల అమలుపై మంత్రి దామోదర్ రాజనర్సింహ స్పష్టమైన ఆదేశాలు.

సత్యమేవ జయతే –సంగారెడ్డిరాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ బుధవారం సంగారెడ్డి జిల్లా పరిషత్ కార్యాలయంలో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు. ఈ సమీక్ష సమావేశం సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజా పాలన కార్యక్రమాల్లో ప్రజల నుంచి వచ్చిన ధరఖాస్తులను సమగ్రంగా పరిశీలించి, అర్హులైన వారికి ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలను వేగంగా, న్యాయంగా అందజేయాలని స్పష్టం చేశారు. ప్రతి ధరఖాస్తు ను నిర్లక్ష్యం చేయకుండా, అర్హతను పక్కాగా పరిశీలించి, తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలి...ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై ప్రత్యేకంగా చర్చించామని మంత్రి తెలిపారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణాల్లో అనవసరమైన జాప్యం జరుగకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా స్టీల్, సిమెంట్ వంటి నిర్మాణానికి అవసరమైన పరికరాలను నిర్ణీత ధరలకు లభించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఇసుక రీచ్‌లను మండల స్థాయిలో ఏర్పాటు చేయడం ద్వారా స్టీల్, సిమెంట్, సామగ్రి అందుబాటులో ఉండేలా చేయాలని అధికారులను ఆదేశించారు. ఇంటి నిర్మాణానికి భూమి లేని వారు ఉండటాన్ని దృష్టిలో పెట్టుకుని, వారికి సర్దుబాటు చేయదగిన ప్రభుత్వ భూమిని గుర్తించాలి అని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అవసరమైన నిధుల విషయానికొస్తే, మహిళా సంఘాల ద్వారానే రుణాలను అందించాలన్న సూచన చేశారాయన. స్వయం సహాయక మహిళా సంఘాలు ఈ విషయంలో కీలకపాత్ర పోషించాలన్నారు. దీనివల్ల మహిళల ఆర్థిక స్వావలంబన పెరగడంతోపాటు, నిర్మాణం వేగవంతం అవుతుందని అభిప్రాయపడ్డారు.

లిఆరు గ్యారంటీల అమలు పై దృష్టి.
ప్రభుత్వం ప్రజలకు హామీగా ఇచ్చిన ఆరు గ్యారంటీలను నిష్పక్షపాతంగా, అర్హులైన వారికి పూర్తిస్థాయిలో అమలు చేయాలని మంత్రి అన్నారు. ఈ గ్యారంటీలలో ముఖ్యమైన జీరో విద్యుత్ బిల్లు: విద్యుత్ వినియోగంలో నిర్దిష్ట పరిమితికి లోబడి వినియోగించిన కుటుంబాలకు విద్యుత్ బిల్లును మాఫీ చేయడం. ఈ ప్రయోజనం లబ్దిదారులకు నిరోధాలు లేకుండా అందించాలి. సబ్సిడీ గ్యాస్ పంపిణీ: మహిళా సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని, గ్యాస్ కనెక్షన్లపై రాయితీలను సమర్ధవంతంగా అమలు చేయాలి.

పేదలకు సన్నబియ్యం అందించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. మహిళా సంఘాలకు రుణాలు స్వయం సహాయక సంఘాల కు రుణాల వితరణ వేగవంతం చేయాలని పేర్కొన్నారు. పక్కా ఇల్లు ప్రతి కుటుంబానికి ఉండాలన్న లక్ష్యంతో ఇండ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలన్నారు. రాజీవ్ యువ వికాసంయువతను సామాజికంగా, ఆర్థికంగా ముందుకు తీసుకెళ్లే దిశగాఉపాధి అవకాశా లు కల్పించాలని సూచించారు.

ప్రజాపాలన కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను నిబంధనల ప్రకారం అర్హులైనవారికి వెంటనే సేవలు అందించాలన్నారు.

## బిఆర్ఎస్ యువ నాయకుడు పొన్నాల శ్రీనివాసరెడ్డి ఇంటికి తేనేటి విందుకు హాజరు..

### శ్రీనివాసరెడ్డి ఇంటికి తేనేటి విందుకు హాజరు..

### - మాజీమంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు

### - 109 భూ బాధితులకు అండగా ఉంటానని హామీ





సత్యమేవ జయతే–గుమ్మడిదల గుమ్మడిదల మండల కేంద్రంలో బుధవారం బీఆర్ఎస్ యువ నాయకుడు పొన్నాల శ్రీనివాస్ రెడ్డి తమ్ముడు మధుసూదన్ రెడ్డి వివాహం సందర్భంగా నిర్వహించిన తేనేటి విందుకు ముఖ్య అతిథిగా మాజీ మంత్రి హరీష్ రావు, సునీత లక్ష్మారెడ్డి హాజరయ్యారు.
ఈ సందర్భంగా గుమ్మడిదల సర్వే నెంబర్ 109 భూముల బాధితులు హరీష్ రావును కలిసి తమ సమస్యలను వినిపించారు. దీనిపై స్పందించిన హరీష్ రావు, భూ సమస్య పరిష్కారానికి తన పూర్తి సహకారం అందిస్తానని, బాధితులకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి, వెంకటేశం గౌడ్, మల్లేష్ గౌడ్, నరసింహారెడ్డి, నరేందర్ రెడ్డి,రాజశేఖర్, వెంకటేష్, మొగులయ్య, మంద భాస్కర్ రెడ్డి, ఆంజనేయులు, సత్తయ్య, సత్యనారాయణ, సూర్యనారాయణ, బాల్ రెడ్డి, మహేష్, జైపాల్ రెడ్డి, యాదగిరి, శ్రీనివాస్ తదితరులున్నారు.

# మున్సిపల్ ఎన్నికలకు తెలంగాణ ప్రభుత్వం సన్నద్ధం

### వార్డుల విభజనకు సంబంధించి నోటిఫికేషన్ విడుదల.

### రాష్ట్ర వ్యాప్తంగా 18 కొత్త మున్సిపాలిటీలు

### 5 కొత్త మున్సిపల్ కార్పొరేషన్లు ఏర్పాటులి

### 7 మున్సిపాలిటీల్లో సమీప గ్రామాలు విలీనం...




సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా.మున్సిపల్ ఎన్నికలకు తెలంగాణ ప్రభుత్వం సన్నద్ధమవుతోంది. కొత్త మున్సిపాలిటీలలో వార్డుల విభజనకు కసరత్తు చేసింది. ఈ మేరకు మున్సిపల్ శాఖ అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. వార్డుల విభజనకు సంబంధించి నోటిఫికేషన్ మంగళవారం విడుదల చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా 18 కొత్త మున్సిపాలిటీలు, 5 కొత్త మున్సిపల్ కార్పొరేషన్లు ఏర్పాటు కానున్నాయి. 7 మున్సిపాలిటీల్లో సమీప గ్రామాలు విలీనం అయ్యాయి. కొత్త మున్సిపాలిటీలు, కార్పొరేషన్‌లలో వార్డుల విభజన ప్రక్రియకు మున్సిపల్ శాఖ అధికారి శ్రీదేవి షెడ్యూల్ విడుదల చేశారు. ఈ నెల 21 వరకు వార్డుల విభజన ప్రక్రియ పూర్తి చేసేలా అధికారులను ఆదేశించారు.
త్వరలో రిజర్వేషన్‌లు ఖరారు..
ప్రభుత్వం ఇప్పటికే గ్రామాల్లో, పంచాయతీల్లో వార్డుల విభజన, ఓటరు జాబితాను తయారు చేసింది. ఎంపీటీసీల విభజన, ఓటరు జాబితాను సిద్ధం చేసి ఎన్నికలకు సన్నద్ధమవుతోంది. త్వరలో ఎన్నికలకు అవసరమైన రిజర్వేషన్లు ఖరారు చేయనున్నట్లు తెలియవచ్చింది. ఈ నేపథ్యంలో పట్టణాల్లోనూ వార్డుల విభజన చేపట్టడంతో ఆ తర్వాత ఓటరు జాబితా పూర్తికానుంది. అనంతరం ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉందని అధికారవర్గాలు చెబుతున్నాయి. పంచాయతీ, ఎంపీటీసీ సభ్యులు, జెడ్పీటీసీ ఎన్నికలు పూర్తి కాగానే పట్టణ స్థానిక సంస్థల (మున్సిపల్) ఎన్నికలు నిర్వహించనున్నారు. ఇందుకోసం యంత్రాంగం తగిన ఏర్పాట్లు చేస్తున్నది. స్థానిక సంస్థల ఎన్నికలు వరుసగా జరగనున్నాయి.
పునర్విభజన ఇలా..
కొహీర్, కేసముద్రం, అశ్వరావుపేట, స్టేషన్ ఘనపూర్, మద్దూర్, ఎదులాపురం, దేవరకద్ర, గడ్డపోతారం, గుమ్మడిదల, ఇస్నాపూర్, చేవెళ్ల, మొయినాబాద్, ములుగు, బిచ్కుంద, కల్లూరు, అలియాబాద్, మూడుచింతలపల్లి, ఎల్లంపేట మున్సిపాలిటీల్లో వార్డుల విభజన జరగనుంది. మహబూబ్ నగర్, మంచిర్యాల, కరీంనగర్, రామగుండం, కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్లు, నర్సంపేట, పరిగి, కొల్లాపూర్, ఆలేరు, బాన్సువాడ, జగిత్యాల, హాలియా మున్సిపాలిటీల్లో విలీనమైన ప్రాంతాల్లోనూ కొత్త వార్డులు ఏర్పాటు కానున్నాయి. కొత్త మున్సిపాలిటీల్లో వార్డుల విభజన తర్వాత జూన్ నెలాఖరు వరకు రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తి చేసి ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని భావిస్తోంది..

## ఎపిటోరియా ఫార్మా యూనిట్ 1, పరిశ్రమ ముందు కార్మికుల నిరసన..



సత్యమేవ జయతే/హత్నూర: మండల పరిధిలోని బోరుపట్ల గ్రామంలోని ఎపిటోరియా ఫార్మా పరిశ్రమ ( అరబిందో ఫార్మా ) యూనిట్ -1 పరిశ్రమ ముందు కార్మికులు బుధవారం నిరసన తెలిపారు, ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ ఎపిటోరియా పరిశ్రమ యజమాన్యం గత కొన్ని రోజులకేతం 35 మందికి పర్మనెంట్ ఎంప్లాయిమెంట్. మరియు మిగతా కార్మికులకు గ్రేట్ ప్రమోషన్స్ ఇస్తామని మాట తప్పుతుందని అన్నారు, ఎపిటోరియం పరిశ్రమ యజమాన్యం స్థానిక రాజకీయ నాయకులు అందడంతో కార్మికుల పొట్ట కొడుతున్నారని కార్మికులు వాపోయారు, ఈ కార్యక్రమంలో కార్మికులు సాయిరాం, సుధాకర్, మల్లేష్, ప్రభాకర్, భాస్కర్, ఆంజనేయులు, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

## : ఘనంగా తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ పుట్టినరోజు వేడుకలు..





సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా. వికారాబాద్ నియోజకవర్గంతో పాటుగా ఉమ్మడి రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు, అధికారులు, బంధు మిత్రులు వికారాబాద్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి విచ్చేసి స్పీకర్ ప్రసాద్ కుమార్ గారిని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ముందుగా వేద పండితులు మంత్రోచ్చారణతో ఆశీర్వదించారు. ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సభాపతి ప్రసాద్ కుమార్ గారిని ఓపెన్ టాప్ జీపులో కూర్చోబెట్టి వికారాబాద్ పట్టణంలో



## మెదక్ జిల్లాలో భూ భారతి రెవెన్యూ సదస్సులు షురూ కలెక్టర్

**-జూన్ 03 నుండి 20 వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహణ**

**-రైతుల నుండి విశేష స్పందన**

**టేక్మాల్ మండలం, షాబాద్ తాండ గ్రామంలో జరుగుతున్న భూ భారతి రెవెన్యూ సదస్సును పరిశీలించిన కలెక్టర్**

**ం31 రెవెన్యూ గ్రామాలలో రెవెన్యూలి సదస్సులు నిర్వహించగా 1150 దరఖాస్తులు స్వీకరణ**

**మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



సత్యమేవ జయతే- మెదక్ భూ భారతి రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులు ఆధారంగా రెవెన్యూ సిబ్బంది అవసరమైన చోట క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించి భూ సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకుంటారని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు
మంగళవారం టేక్మాల్ మండలం, షాబాద్ తాండ గ్రామంలో జరుగుతున్న భూ భారతి రెవెన్యూ సదస్సును ఆకస్మిక తనిఖీ చేసి ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన భూ భారతి చట్టంపై ఏప్రిల్ మాసంలో అన్ని మండలాల్లో అవగాహన సదస్సులు నిర్వహించామని తెలిపారు. అనంతరం చిలిపిచేడ్ మండలాన్ని పైలెట్ ప్రాజెక్టు గా ఎంపిక చేసి అన్ని గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించి ప్రజల నుండి విజ్ఞాపనలు, సలహాలు, సూచనలు తీసుకున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు అన్ని గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహణకు నిర్దేశించిన షెడ్యూలు ప్రకారం ఈ నెల 3వ తేదీ 20వ తేది వరకు జిల్లాలోని అన్ని గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈరోజు జిల్లా వ్యాప్తంగా 31రెవెన్యూ గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరిగిందని ఇందులో 1150 దాఖస్తులు రావడం జరిగిందని తెలిపారు. ప్రజలు ఇచ్చిన ప్రతి దరఖాస్తు రిజిస్టర్ లో నమోదు చేయాలని ఆదేశించారు. వచ్చిన దరఖాస్తు పరిశీలించి క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించి తదుపరి సమస్యల పరిష్కారానికి నోటీసులు జారీ చేసి చర్యలు తీసుకుంటామన్నారు . ప్రజలు రెవెన్యూ సదస్సులలో తమ భూ సమస్యలపై దరఖాస్తు ఇవ్వాలని సూచించారు. ఈ సందర్భంగా సదస్సుకు వచ్చిన ప్రజల భూములకు సంబంధించిన సమస్యలను కలెక్టర్ స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## పశువులు అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు.. సోషల్ మీడియాలో తప్పుడు పోస్టులపై నిఘా : పెద్దపల్లి డీసీపీ కరుణాకర్



సత్యమేవ జయతే - గోదావరిఖని గోదావరిఖని : రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు రాబోయే బక్రీద్ సందర్భంగా గోదావరిఖని ఏసీపీ పర్యవేక్షణలో గోదావరిఖని 1 టౌన్ పోలీస్ స్టేషన్ లో గోదావరిఖని 1 టౌన్, గోదావరిఖని 2 టౌన్ , రామగుండం సర్కిల్ పరిధిలోని ముస్లిం, హిందూ, క్రిస్టియన్ మత పెద్దలతో శాంతి సమావేశం (పీస్ కమిటీ) జరిగింది. ఈ సమావేశంకు పెద్దపల్లి డీసీపీ పి కర్ణాకర్ ముఖ్య అతితిగా హాజరై హిందూ, ముస్లిం మత పెద్దలతో మాట్లాడి పోలీసుల తరుపున సూచనలు, సలహాలను తప్పకుండా పాటించాలని డీసీపీ కోరారు.
గోదావరిఖని సబ్ డివిజన్ పరిధిలో హిందూ ముస్లిం సోదరులు అన్నదమ్ముల వలె కలిసిమెలిసి ముందుకు వెళుతున్నారని తెలిపారు. ఆయా మతస్తులు పండుగ సందర్భాల్లో అందరూ కలిసి కుటుంబ సభ్యులుగా పాల్గొంటున్నట్లు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ.. బక్రీద్ సందర్భంగా పశువుల రవాణాను అనుమతి లేకుండా చేయొద్దన్నారు. వెటర్నరీ డాక్టర్ సర్టిఫికెట్ లేకుండా ఎటువంటి ఆవుల రవాణా చేయకూడదని, పశు వుల కళేబరాలను, పశువుల వ్యర్థాలను బయట పడేయకుండా మున్సిపాలిటీ వారు ఏర్పాటు చేసే డిస్పోజల్ వాహనాలు, కవర్లలో మాత్రమే వేయాలన్నారు. అనుమతి లేకుండా ప్రజలకి ఇబ్బంది కలిగించే విధంగా బహిరంగ ప్రదేశాలలో పశువుల వధ చేసే వారిపై, పశువులను అక్రమంగా రవాణా చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.
- విస్తృతమైన పెట్రోలింగ్..
కొంతమంది యువత బక్రీద్ సందర్భంగా అతి ఉత్సాహంతో సోషల్ మీడియాలో వదంతులు ప్రచారం చేసి అల్లర్లు గొడవలకు పాల్పడే విధంగా కార్యకలాపాలకు పాల్పడితే చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పశువుల అక్రమ రవాణా జరిగే అవకాశం ఉండే ప్రాంతాలలో విస్తృతమైన పెట్రోలింగ్ చేయడం జరుగుతుంది అన్నారు. పశువుల అక్రమ రవాణా జరుగుతుందని కొంతమంది చట్టాన్ని ఎవరూ చేతుల్లోకి తీసుకోరాదని సూచించారు. చట్టానికి ఎవరూ అతీతులు కాదని, తమంతట తాముగా వెళ్లి వాహనాలను ఆపడం గాని పరిశీలించడం గాని చేసి అనవసర ఉద్రిక్తతలకు కారణమైన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.
సోషల్ మీడియాలో తప్పుడు పోస్టులు పెట్టే వారిపై నిఘా ఉంచినట్లు తెలిపారు. ఈ సమావేశంలో గోదావరిఖని ఏసీపీఎం రమేష్, సీఐలు ఇంద్రసేనారెడ్డి, ప్రసాద రావు, ప్రవీణ్ కుమార్, ఎస్ఐ లు రమేష్, భూమేష్, ఎన్టీపీసీ ఎస్ఐ ఉదయ్ కిరణ్, రామగుండం ఎస్ఐ సంధ్యారాణి, హిందూ ముస్లిం క్రిస్టియన్ మత పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యలు పరిష్కరించేందుకే రెవెన్యూ సదస్సులు! తహసిల్దార్ పర్వీన్ షేక్



సత్యమేవ జయతే/ హత్నూర:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న భూభారతి చట్టంతో భూ సమస్యలు పరిష్కరించేందు రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని హత్నూర తహసిల్దార్ పర్వీన్ షేక్ అన్నారు, ఇందులో భాగంగా బుధవారం మండలంలోని రొయ్యపల్లి గ్రామంలో : 5, షేర్ ఖాన్ పల్లి లో 09, నాగరంలో: 08, కోడిపాకలో,14,మొత్తం: 36 దరఖాస్తులు వచ్చాయి, ఈ సందర్భంగా తహసిల్దార్ పర్వీన్ షేక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి సదస్సులు ప్రతి గ్రామంలో నిర్వహిస్తామని అన్నారు, గ్రామాల్లో నెలకొన్న భూ సమస్య పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతామని ఆమె తెలిపారు, రైతులు ఎవరికైనా భూ సమస్యలు ఉంటే రెవెన్యూ సదస్సులో దరఖాస్తు చేసుకోవాలని ఆమె కోరారు, రైతుల నుండి వచ్చిన దరఖాస్తులు ఎప్పటికప్పుడు ఆన్లైన్లో నమోదు చేయడం జరుగుతుందని ఆమె పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ దావూద్ అహ్మద్, ఆర్ఐ హరిబాబు, సర్వేయర్ శ్రీనివాస్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

భూ సమస్యలు పరిష్కరించేందుకే రెవెన్యూ సదస్సులు! తహసిల్దార్ పర్వీన్ షేక్



సత్యమేవ జయతే/ హత్నూర:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న భూభారతి చట్టంతో భూ సమస్యలు పరిష్కరించేందు రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని హత్నూర తహసిల్దార్ పర్వీన్ షేక్ అన్నారు, ఇందులో భాగంగా
బుధవారం మండలంలోని రొయ్యపల్లి గ్రామంలో : 5, షేర్ ఖాన్ పల్లి లో 09, నాగరంలో: 08, కోడిపాకలో,14,మొత్తం: 36 దరఖాస్తులు వచ్చాయి, ఈ సందర్భంగా తహసిల్దార్ పర్వీన్ షేక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి సదస్సులు ప్రతి గ్రామంలో నిర్వహిస్తామని అన్నారు, గ్రామాల్లో నెలకొన్న భూ సమస్య పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతామని ఆమె తెలిపారు, రైతులు ఎవరికైనా భూ సమస్యలు ఉంటే రెవెన్యూ సదస్సులో దరఖాస్తు చేసుకోవాలని ఆమె కోరారు, రైతుల నుండి వచ్చిన దరఖాస్తులు ఎప్పటికప్పుడు ఆన్లైన్లో నమోదు చేయడం జరుగుతుందని ఆమె పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ దావూద్ అహ్మద్, ఆర్ఐ హరిబాబు, సర్వేయర్ శ్రీనివాస్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగేలా చర్యలు తీసుకోవాలి : కలెక్టర్ రాజర్షి షా



సత్యమేవ జయతే - ఆదిలాబాద్ ఆదిలాబాద్ : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగేలా అమ్మ ఆదర్శ కమిటీలు కృషి చేయాలని కలెక్టర్ రాజర్షి షా సూచించారు. ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్లతో కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడారు.
రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నందున ఉపాధ్యాయులు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు ప్రత్యేక చొరవ తీసుకొని పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగేలా కృషి చేయాలని అన్నారు. పాఠశాలలో మెరుగైన సదుపాయాలు కల్పించడం జరిగిందని, పాఠశాల విద్యార్థులతో కళకళలాడేలా, విస్తృత ప్రచారం, అవగాహన కల్పించాలని కోరారు.
తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేరేలా ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. అదేవిధంగా త్వరలో చేపట్టబోయే బడిబాట కార్యక్రమంలో కూడా విద్యార్థుల సంఖ్య పెరిగే విధంగా సమష్టిగా కృషి చేయాలని సూచించారు.

### భూములు, ఆస్తులు ఉన్నవారికే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నారు

సత్యమేవ జయతే - ములుగు ములుగు : ములుగు జిల్లా మంగపేట మండలం చెరుపల్లి (కొత్తపేట) లోని నాయకపోడు వాడకు చెందిన పలువురు నిరుపేదలకు వచ్చిన ఇండ్లను రద్దుచేసి భూములు ఆస్తులు ఉన్నవారికి ఎందుకు కేటాయి స్తున్నారని స్థానిక కాంగ్రెస్ నాయకులను తీరుపై పలువురు గిరిజన లబ్ధిదారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో తమ పేర్లు వచ్చాయని కొందరు లంచాలు తీసుకొని తమకు వచ్చిన ఇండ్లను తమకు అనుకూలమైన వారికి ఇచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు.
కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి గెలిపిస్తే ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో తమను మోసం చేశారని వాపోయారు. రోజు కూలి పనులు చేసుకుంటే గానీ పూట గడవని స్థితిలో ఉన్న తమ ఇండ్లను రద్దు చేయడంపై మంత్రి సీతక్క తో పాటు కాంగ్రెస్ నాయకుల వైఖరి పై పలువురు లబ్ధిదారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

సత్యమేవ జయతే



## హుజురాబాద్ ఏరియా ఆస్పత్రి సమస్యలపై కలెక్టర్ పమేలా సత్పతి ఆరా



సత్యమేవ జయతే – హుజూరాబాద్ హుజురాబాద్ : హుజురాబాద్ పట్టణంలోని ఏరియా ఆస్పత్రిని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటారు. అనంతరం ఆస్పత్రిలోని అన్ని వార్డులను పరిశీలించారు. . అనంతరం వైద్యసిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రతిరోజు ఎన్ని ఓపీలు చూస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. ప్రసవాల సంఖ్య పెంచాలని సూచించారు.

ఆస్పత్రికి వచ్చిన రోగులకు అందుబాటులో వైద్యులు ఉండి చికిత్సలు నిర్వహించాలని చెప్పారు. ఆస్పత్రి సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని చెప్పారు. వైద్యుల కొరత, మంచినీటి సమస్యతోపాటు మున్సిపల్ సిబ్బంది ఎప్పటికప్పుడు చెత్తను తొలగిస్తలేరని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.. స్పందించిన కలెక్టర్ చెత్తను ఎప్పటికప్పుడు డంపింగ్ యార్డ్ కు తరలించాలని కమిషనర్‌కు ఆదేశాలు జారీ చేశారు.

మంచినీటి సమస్య, వైద్యుల కొరతను త్వరలోనే తీరుస్తానని కలెక్టర్ హామీ ఇచ్చారు. కలెక్టర్ వెంట జిల్లా వైద్య విధాన పరిషత్ అధికారి చంద్రశేఖర్. ఏరియా ఆసుపత్రి ప్రధాన వైద్యాధికారి నారాయణరెడ్డి, వైద్యులు తదితరులు ఉన్నారు.

## జన హృదయ నేత మదన్‌లాల్‌కు ఘన నివాళి



సత్యమేవ జయతే – ఖమ్మం ఖమ్మం : ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గ మాజీ శాసనసభ్యుడు, బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి, దివంగత బానోత్ మదన్‌లాల్ సంస్మరణ సభను బీఆర్ఎస్ సింగరేణి మండలం ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. కారేపల్లిలోని వైఎస్ఎన్ గార్డెన్‌లో జరిగిన ఈ సంతాప సభకు పలు పార్టీల నాయకులు హాజరై మదన్‌లాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. గిరిజన బంజారా జాతిలో పుట్టిన మదన్‌లాల్ అన్ని వర్గాల సంక్షేమం కోసం పరితపించినట్లు తెలిపారు. ఎమ్మెల్యేగా ఐదేళ్ల పాటు నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని సేవలు అందించినట్లు చెప్పారు. ఆయన మరణం నియోజకవర్గ ప్రజలకు తీరని లోటు అన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీలు వాంకుడోత్ జగన్, ఉన్నం వీరేందర్, మాజీ వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, రైతు బంధు మాజీ కన్వీనర్ హనుమకొండ రమేశ్, మాజీ ఎంపీటీసీలు జడల వసంత, పెద్దబోయిన ఉమాశంకర్, మాజీ సర్పంచులు ఇస్రావత్ బన్సీలాల్, బానోత్ కుమార్, భూక్య రమణ, గూగులోత్ సక్రూనాయక్, ఉద్యమ నాయకులు జడల వెంకటేశ్వర్లు, భూక్య చందునాయక్, బీఆర్ఎస్ నాయకులు షేక్ గౌసుద్దీన్, గంగారబోయిన సత్యం, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, మండల అధ్యక్షుడు తలారి చంద్రప్రకాశ్, సీపీఎం మండల కార్యదర్శి కుందనపల్లి నరేంద్ర, సీపీఐ ఎంఎల్ (న్యూడెమోక్రసీ)మండల కార్యదర్శి వై.ప్రకాశ్, తేజ నాయక్, అంబేద్కర్ సంఘం నాయకుడు అదెర్ల రాములు, విశ్రాంత ఉద్యోగి బానోత్ రాములు, ఉపాధ్యాయ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## అనర్హులను ఎంపిక చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలి : బీఆర్ఎస్ నాయకులు



సత్యమేవ జయతే – వరంగల్ రూరల్ వరంగల్ రూరల్ : స్టేషన్ ఘనపూర్ మండల పరిధిలోని మూడు గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో అనర్హులను ఎంపిక చేసిన అధికారులపై చర్యలు తీసుకొని, అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలంటూ బుధవారం స్థానిక రైల్వేగేటు సమీపంలోని రహదారిపై బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పేదల ప్రభుత్వం అని చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం అసలైన నిరుపేదలకు కాకుండా కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు, పైసలు ఇచ్చిన వారికే ఇందిరమ్మ ఇండ్లను కేటాయించారని ఆరోపించారు.

మొదటి జాబితాలో అర్హులైన నిరుపేదలను ఎంపిక చేసి, తుది జాబితాలో అనర్హులను ఎంపిక చేశారని విమర్శించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో పార్టీ శ్రేణుల ప్రమేయం లేదని, అధికారులే విచారణ చేపట్టి నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేశారని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అనడం విడ్డూర మన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం అయితే మండలంలో మరోసారి విచారణ చేపట్టి అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను కేటాయించాలని డిమాండ్ చేశారు.

లేదంటే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు మునిగల రాజు, నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు మారపల్లి ప్రసాద్, సీనియర్ నాయకులు పెసరు సారయ్య, పార్షి రంగారావు, బంగ్లా శ్రీనివాస్, కలకోల సమ్మయ్య, నక్క ప్రవీణ్, గోవింద్ అశోక్, వీరా సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## అస్తవ్యస్తంగా డివిజన్ల విభజన.. తప్పులతడకగా ఓటర్ లెక్క : బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్




సత్యమేవ జయతే – కరీంనగర్ కరీంనగర్ : కాంగ్రెస్ పాలనలో కరీంనగర్ మున్సిపల్ టౌన్ ప్లానింగ్ రెవెన్యూ అధికారులు డీలిమిటేషన్‌ను శాస్త్రీయబద్ధంగా చేయలేదని బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్ విమర్శించారు. బుధవారం స్థానిక 37వ డివిజన్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 60 డివిజన్లను 66 డివిజన్లుగా శాస్త్రీయత లేకుండా ముసాయిదా తయారు చేశారని ఆరోపించారు. ఇందుకోసం టౌన్ ప్లానింగ్ రెవెన్యూ అధికారులు చివరకు ఐఏఎస్ అధికారులను సైతం తప్పుదారి పట్టించారని ఆరోపించారు. దీని వెనుక ఎవరున్నారో అధికారులు చెప్పాలన్నారు. డివిజన్‌లలో లేని ఓట్లను కలిపి ప్రజలను అయోమయానికి గురి చేస్తున్నారని విమర్శించారు.

సాంకేతికత ఎంత పెరిగినా డివిజన్ల బౌండరీస్ సరిగ్గా ఏర్పాటు చేయలేదన్నారు. దీనిపై కేంద్రమంత్రి బండి సంజయ్ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ సమాధానం చెప్పాలన్నారు. మున్సిపల్ అధికారులు ఏర్పాటు చేసిన ముసాయిదా జాబితా చూస్తే ఆశ్చర్యంగా ఉందన్నారు. టౌన్ ప్లానింగ్ అధికారులకు నగరంపై పట్టు లేనట్టుగా కనిపిస్తోందన్నారు. అధికారులు తయారు చేసిన తప్పుడు ముసాయిదా జాబితాపై ఐఏఎస్ అధికారులు గుడ్డిగా ఎలా సంతకం చేశారో అర్థం కావడం లేదన్నారు. ముసాయిదా జాబితాలో పారదర్శకత కొరవడిందన్నారు. వంద ఫీట్ల రోడ్డు.. 60 ఫీట్ల రోడ్లు హద్దులుగా డివిజన్లను విభజించాల్సి ఉన్నా ఎక్కడా పట్టించుకోలేదని విమర్శించారు. బీఆర్ఎస్ పాలనలో కరీంనగర్ గొప్ప నగరంగా అభివృద్ధి చెందిందన్నారు.

2020 మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ 13 గెలిస్తే కాంగ్రెస్ సున్నా స్థానాలకు పరిమితమైందన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ కు సున్నా బీజేపీ సింగిల్ డిజిట్ కే పరిమితమవుతుందన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేయలేని ఘనత కాంగ్రెస్‌దన్నారు. శాస్త్రీయంగా ఉన్న డివిజన్లను ఎందుకు డిస్టర్బ్ చేస్తున్నారని విమర్శించారు. తప్పుడు ముసాయిదాపై కలెక్టరును కలిసి అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరుతామని.. స్పందన లేకపోతే కోర్టును ఆశ్రయిస్తామన్నారు.

– బల్దియాపై ఎగిరేది బీఆర్ఎస్ జెండానే..

ఈ ఎన్నికల్లో బల్దియాపై ఎగిరేది బీఆర్ఎస్ జెండానే అన్నారు. నగరపాలక సంస్థ విడుదల చేసిన జాబితాలో ప్రతీ డివిజన్లో 5000 ఓటర్లు ఉన్నట్టు చూపించినారని వారు చూపించిన ఇంటి నెంబర్ల ప్రకారం ఓటర్ లిస్టును పరిశీలించగా కొత్తగా వారు తెలిపిన 20వ డివిజన్‌లో 3000 ఓటర్లు, 63వ డివిజన్‌లో 2000 ఓట్లు మాత్రమే ఉన్నాయన్నారు. 66 డివిజన్‌లో వారు చూపించిన ఓటర్ లిస్టుకు ఇప్పుడు కరీంనగర్ అందుబాటులో ఉన్న ఓటర్ లిస్టుకు ఎక్కడ కూడా పొంతన కలవడం లేదన్నారు. ప్రభుత్వం మరి అధికారులు తూతూ మంత్రంగా రాత్రికి రాత్రి వారికి నచ్చిన విధంగా డివిజన్లను డిలిమిటేషన్ చేసి ప్రజలను, నాయకులను అయోమయానికి గురి చేస్తున్నారని.. అధికారులపై వెంటనే చర్యలు తీసుకొని కేంద్ర ప్రభుత్వం ద్వారా ఆమోదం పొందిన ఏదైనా ఏజెన్సీతో డీలిమిటేషన్ ప్రక్రియ చేపించవలసిందిగా ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు.

ఈ సమావేశంలో మాజీ కార్పొరేటర్లు కంసాల శ్రీనివాస్ సుధాగోని మాధవి కృష్ణ ఏదుల రాజశేఖర్ నాంపల్లి శ్రీనివాస్, నక్క పద్మ, కృష్ణ, సదానంద చారి బీఆర్ఎస్ నాయకులు గడ్డం ప్రశాంత్ రెడ్డి, ఆరె రవి గౌడ్, కొత్త అనిల్ కర్రె అనిల్ దుద్దేల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## పేరుకే 'చేయూత'.. కాంగ్రెస్ పాలనలో కొత్త పెన్షన్లకు మోక్షం లేదు.. !



సత్యమేవ జయతే – కరీంనగర్ కరీంనగర్ : అధికారమే ధ్యేయంగా అలవి కానీ హామీలిచ్చిన కాంగ్రెస్ పార్టీ, వాటిని అమలు చేయకుండా తప్పించుకునే ధోరణి ప్రదర్శిస్తున్నదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అధికారంలోకి రాగానే తూచ తప్పకుండా ఎన్నికల మేనిఫెస్టో ప్రకారమే సంక్షేమం సాగుతుందని ప్రకటించిన అప్పటి పీసీసీ అధ్యక్షుడు, ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డి ఆ ప్రకటనను విస్మరించాడనే విమర్శలు వస్తున్నాయి.

కాంగ్రెస్ పార్టీకి పెట్టని కోటలా ఉంటున్న వృద్ధులు, వికలాంగులు, ఒంటరి మహిళలను కూడా పట్టించుకోకపోవటం పట్ల ఆయా వర్గాల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతున్నది. ఇచ్చిన మాట అటకెక్కించిన రాష్ట్ర ప్రభుత్వం ఓట్లేసిన ప్రజలను మోసం చేస్తున్నదనే ఆవేదన వెలిబుచ్చుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వ పనితీరుపై ముఖ్యంగా ఫించన్ దారులు, వృద్ధులు, వికలాంగులు మనోవేదనకు గురవుతుండగా.. తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. తాము అధికారంలోకి వస్తే ప్రస్తుత పెన్షన్ రెండింతలు చేస్తామంటూ మేనిఫెస్టో ద్వారా ప్రకటించటంతో ఆశపడి మద్దతిస్తే, ఏడాదిన్నర గడుస్తున్నా పెన్షన్ పెంపుపై స్పందన లేదని వాపోతున్నారు.

– బీఆర్ఎస్ ప్రభుత్వమే తమకు అండగా నిలిచిందని..

తమను మభ్యపెట్టి ఓట్లేయించుకున్న స్థానిక నాయకులను ప్రశ్నిస్తే, మొండిచేయి చూపుతున్నారంటూ ధ్వజమెత్తుతున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వమే తమకు అండగా నిలిచిందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. దేశంలోనే ఎక్కడా లేని విధంగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆపన్నులను ఆదుకునే క్రమంలో రూ.2,016 కు పింఛన్లు పెంచి, తమను ఆదరించాడని కొనియాడుతున్నారు. ప్రస్తుతమున్న ఫించన్ రెట్టింపు చేసి చేయూత పేరిట రూ.4 వేల చొప్పున ఇంట్లో ఇద్దరికి ఇస్తామని నమ్మించిన కాంగ్రెస్ పార్టీ, కేసీఆర్ పంపిణీ చేసిన మొత్తాన్నే అందజేస్తున్నది. ఇచ్చిన హామీలపై ఎప్పటికప్పుడు మభ్యపెడుతుండగా, ఈ నెలలోనైనా తమ పింఛన్ పెరిగిందా అంటూ అధికారులను దైన్యంగా వేడుకోవటం పరిపాటిగా మారింది.

జిల్లాలో ప్రస్తుతం 1,35,881 మంది వివిధ రకాల పెన్షన్లు పొందుతున్నారు. వీరిలో 53,791 మంది వృద్ధులు, 37,221 మంది వితంతువులు, 2,706 చేనేత, 3,680 మంది గీత, 9,546 మంది బీడీ కార్మికులు, 3,427 మంది ఒంటరి మహిళలు, 54 మంది బీడీ టేకేదార్లు, 2003 మంది ఏఆర్టీ, 538 మంది ఫైలేరియా, 118 మంది డయాలసిస్ పేషెంట్లు, 22,797 మంది వికలాంగులు ఉన్నారు. వీరందరికి ప్రస్తుతం గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రకటించిన పెన్షన్ మాత్రమే అందుతున్నది. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో రాష్టం సంక్షేమ రంగంలో దేశంలో మొదటి స్థానంలో ఉన్నది.

– కేసీఆర్ హయాంలో సామాజిక బాధ్యతగా పింఛన్ల పంపిణీ..

అన్ని వర్గాల ప్రజలకు సంతృప్తికరంగా సంక్షేమ ఫలాలు అందేలా నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలు మిగతా రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచాయనడంలో సందేహం లేదు. ప్రధానంగా కేసీఆర్ హయాంలో పింఛన్ల పంపిణీని సామాజిక బాధ్యతగా తీసుకొని దేశంలోనే ఏ రాష్ట్రంలో లేనంతగా ఇక్కడ అమలు చేశారు. ఏ దిక్కూలేని వారందరినీ పింఛన్ల పరిధిలోకి తీసుకొచ్చి కేసీఆర్ కొండంత అండగా నిలిచారు. పెరుగుతున్న ధరలతో పెన్షన్ దారులు పడుతున్న ఇబ్బందులు గమనించి, కేసీఆర్ 2018 శాసనసభ ఎన్నికల సమయంలో ఆసరా పెన్షన్లు పెంచాలని నిర్ణయించారు.

దివ్యాంగులకు రూ.3,016, ఇతర పెన్షన్ దారులకు రూ.2,016 చొప్పున పింఛను అమలు చేశారు. అంతేకాకుండా గతంలో 65 ఏళ్ళు ఉన్నవారికి ఇచ్చే వృద్ధాప్య పెన్షన్ 57 ఏళ్లకు కుదించి అమలు చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పెన్షన్ల కోసం దరఖాస్తులు ఆహ్వానించగా, ఏడాదిన్నరలో 10 వేలకు పైగా కొత్త దరఖాస్తులు వచ్చాయి. వారు కూడా పెన్షన్ల మంజూరు కోసం వేచిచూస్తున్నారు. ఇప్పటివరకు వీటిపై ఎలాంటి ప్రకటన చేయకపోవడంతో పెన్షనార్థుల్లో నైరాశ్యం అలుముకుంటున్నది.

## టీయూసీఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి : కిరణ్



సత్యమేవ జయతే – నారాయణపేట నారాయణపేట : ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా(టీయూసీఐ) జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని టీయూసీఐ నారాయణపేట జిల్లా అధ్యక్షులు కిరణ్ అన్నారు. బుధవారం మక్తల్ మున్సిపల్ కార్యాలయం ఆవరణలో మహాసభల కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన కిరణ్ మాట్లాడుతూ.. నారాయణపేట జిల్లా కేంద్రంలో జూన్ 15 ,16 తేదీలలో జరిగే ప్రథమ మహాసభలు నిర్వహిస్తామన్నారు. ఈ మహాసభలకు గ్రామపంచాయతీ, మిషన్ భగీరథ, ఆటో, రైస్ మిల్, అంగన్‌వాడీ ఆశ, మధ్యాహ్న భోజనం ఆటో వర్కర్స్, మిషన్ భగీరథ, మధ్యాహ్న భోజన కార్మికులు, భవన, ఇతర నిర్మాణ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.కార్మికులను కట్టు బానిసలుగా మార్చే 4 లేబర్ కోడ్స్‌ను వెంటనే రద్దు చేయాలని, కార్మికులకు కనీస వేతనం ఇరవై ఆరు వేలు ఇవ్వాలనీ కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలనీ డిమాండ్ చేశారు. నరేంద్ర మోదీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ రంగ సంస్థలు కారు చౌకగా అమ్ముతు న్నారని, కార్మిక హక్కులను కాలరాస్తున్నారని విమర్శించారు. కార్మిక హక్కుల దక్కాలంటే పోరాడాలని పిలిపునిచ్చారు. కార్యక్రమంలో కొలిమి రాములు, జి కృష్ణయ్య, బండారి మల్లేష్, నరేందర్, నరసింహ, బండారు రవి, తాయప్ప తదితరులు పాల్గొన్నారు.

## నూతన వ్యవసాయ పద్ధతులపై రైతులు దృష్టి సారించాలి : డాక్టర్ వి.మానస



సత్యమేవ జయతే – నల్గొండనల్గొండ : రైతుల స్థిరాభివృద్ధికి దోహదపడేలా వికసిత కృషి శిక్షణ నూతన వ్యవసాయ పద్దతులపై దృష్టి సాధించాలని భారత వరి పరిశోధన సంస్థ శాస్త్రవేత్త డాక్టర్ వి.మానస, కేవీకే గడ్డిపల్లి శాస్త్రవేత్త ఎ.కిరణ్ అన్నారు. మోతె మండలంలోని సిరికొండ గ్రామంలో బుధవారం రైతులకు సాగులో నూతన సాంకేతిక వినియోగం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు రాపిడ్ మిని సాయిల్ టెస్టు కిట్ ద్వారా మట్టిని పరీక్షించి పోషక లభ్యతను వివరించారు. రసాయన ఎరువులపై ఖర్చు తగ్గించి, సేంద్రీయ వ్యవసాయం వైపునకు రైతులు మళ్లాలన్నారు. పంట మార్పిడి ఆవశ్యకత, వేసవి దుక్కులు వల్ల కలిగే లాభాలు, సమగ్ర వ్యవసాయ విధానాల ద్వారా అధిక దిగుబడి పొందవచ్చునని తెలిపారు. కేవీకే నందు లభించే వివిధ కూరగాయలు, పండ్ల మొక్కల గురించి వివరించారు.

వివిధ రకాల జీవన ఎరువులు వాడటం వల్ల ఉపయోగం, చెరువు మట్టి తోలడం వల్ల ఉపయోగాలు, పచ్చిరొట్ట పంట ఆవశ్యకత అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. వరి, పత్తి, ఇత పంటల విత్తన ఎంపికలో మెళకువలు, కొనుగోలు సమయంలో పాటించాల్సిన జాగ్రత్తలు వివరించారు. వరి సాగులో వెదజల్లే పద్దతి ద్వారా పెట్టుబడి తగ్గించి దిగుబడి పొందవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్త రామకృష్ణబాబు, అరుణ, ఝాన్సీ, రైతులు పాల్గొన్నారు.

సత్యమేవ జయతే



## పచ్చటి పొలాల్లో చిచ్చు..! ఇథనాల్ ఫ్యాక్టరీ పనులు అడ్డుకునేందుకు రైతుల సన్నద్ధం.. భారీగా పోలీసుల మోహరింపు..!



సత్యమేవ జయతే – ఆలంపూర్ ఆలంపూర్ : అలంపూర్ నియోజకవర్గ రాజోలి మండలంలో పెద్దదనివాడ గ్రామంలో పచ్చని పొలాల్లో ఇథనాల్ ఫ్యాక్టరీ చిచ్చు రేగింది. కంపెనీ పనులు మళ్లీ మొదలైన సందర్భంలో రైతులు అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఈ క్రమంలో కంపెనీ నిర్మాణం దగ్గర ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా.. బుధవారం పోలీసులు భారీగా మోహరించారు. ఫ్యాక్టరీ నిర్మాణ పనులు అడ్డుకునే ప్రయత్నంలో కంపెనీ నిర్వాహకులకు రైతులకు మధ్య ఎలాంటి సంఘటన చోటు చేసుకుంటుందోనని ఆందోళనకరంగా ఉద్రిక్తత నెలకొంది. ఫ్యాక్టరీ ఏర్పాటుతో సర్వం కోల్పోవాల్సిన పరిస్థితి వస్తుందని, పెద్ద ధన్వాడ గ్రామస్తులతో పాటు ఆలంపూర్ నియోజకవర్గంలోని ఐజ, రాజోలి మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు తిరుగుబాటుకు సిద్ధమవుతున్నారు.

ఇథనాల్ ఫ్యాక్టరీ నిర్మాణం చేపట్టొద్దంటూ గత నాలుగు మాసాల కిందట అలంపూర్ నియోజకవర్గంలోని 12 గ్రామాల ప్రజలు రిలే నిరాహార దీక్షలు చేపట్టిన సంగతి విధితమే. అప్పుడు ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, మాజీ ఎమ్మెల్యేలు రైతుల దగ్గరికి వెళ్లి ఫ్యాక్టరీ నిర్మాణం ఎట్టి పరిస్థితుల్లో జరగనివ్వమని రైతులకు అన్యాయం జరిగే ఏ ఫ్యాక్టరీలను ఇక్కడ నిర్మించడానికి ఒప్పుకోమని రైతుల పక్షాన ఉంటామని చెప్పి రిలే నిరాహార దీక్షను విరమింప చేశారు. ప్రస్తుతం, కంపెనీ యాజమాన్యం అక్కడ పనులు చేపట్టడానికి పూనుకుంది. పనులు చేపట్టడానికి అవసరమైన సామగ్రినంత తరలించి పనులు ప్రారంభించడానికి సిద్ధమవుతున్నట్లు తెలిసింది. దీన్ని అడ్డుకోవడానికి పెద్ద ఎత్తున రైతులు అక్కడికి వెళ్తున్నారని తెలుసుకున్న పోలీసులు అక్కడ పెద్ద ఎత్తున తమ బలగాలను మొహరించినట్లు రైతులు చెప్పారు . పచ్చని పల్లెల్లో చిచ్చుపెట్టి ఇథనాల్ ఫ్యాక్టరీ వద్దని 12 గ్రామాల ప్రజలు వ్యతిరేకిస్తుంటే రెవెన్యూ, పోలీస్, ప్రజాప్రతినిధులు మాత్రం కంపెనీ యాజమాన్యానికి సహకరిస్తూ రైతుల నోట్లో మట్టి కొట్టే ప్రయత్నం చేస్తున్నారు.

బుధవారం కంపెనీ యాజమాన్యం పనులు ప్రారంభించడానికి సిద్ధమవుతుండడంతో, దానిని అడ్డుకోవడానికి రైతులు పెద్ద ఎత్తున ఫ్యాక్టరీ నిర్మించే స్థలం దగ్గరికి చేరుకుంటున్నారు. గతంలో నిరాహార దీక్ష చేపట్టిన సమయంలో జిల్లా అధికార యంత్రాంగం, పాలక ప్రభుత్వ పెద్దలు ఇచ్చిన హామీలకు నిరసనలు విరమించామని అయితే ప్రస్తుతం మళ్లీ పనులు ప్రారంభించడానికి సిద్ధమవుతున్నారని తాము పాలకుల మాట విని నిరసన విరమింప చేస్తే ఫలితం లేకపోయిందని గ్రామస్తులు మండిపడుతున్నారు. ఆందోళనకు సిద్ధమవుతున్న రైతులను, పోలీసు అధికారులు గ్రామాల్లో బెదిరించే ప్రయత్నం చేస్తున్నట్లు సమాచారం. ఇప్పటికైనా అధికారులు పాలకులు స్పందించి పచ్చని పొలాలను నాశనం చేసే ఫ్యాక్టరీని రద్దు చేయించాలని లేనిపక్షంలో ఈ ఆందోళనలు నిరంతరం కొనసాగుతాయని రైతులు హెచ్చరిస్తున్నారు.

## మార్నింగ్ వాక్‌లో అభివృద్ధి, పారిశుధ్య పనుల పరిశీలన



సత్యమేవ జయతే – మునుగోడు మునుగోడు : మునుగోడు మండలంలోని పలు గ్రామాల్లో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి బుధవారం మార్నింగ్ వాక్ చేసుకుంటూ పారిశుధ్య, అభివృద్ధి పనులను పరిశీలించారు. ఉదయం 6 గంటలకు ఎమ్మెల్యే మండలంలోని పులిపలుపుల గ్రామం చేరుకుని వీధులన్ని కలియ తిరుగుతూ పారిశుధ్య పనులను పరిశీలించారు.

అనంతరం బ్రాహ్మణ వెల్లేముల ప్రాజెక్ట్ నుండి పులిపలుపుల చెరువుకు నీరు అందించడానికి తన సొంత ఖర్చులతో తవ్వించిన కాల్వను పరిశీలించి పెద్ద చెరువులో ఎంత మేరకు నీరు చేరుకుందో పరిశీలించారు. చెరువు కట్ట పటిష్టంగా ఉందా, లేదా అనే విషయాలతో పాటు చెరువు అలుగును గ్రామస్థులతో కలిసి వీక్షించారు.

పులిపలుపుల నుండి బీరెల్లిగూడం గ్రామం వరకు నిర్మిస్తున్న బీటీ రోడ్డు మరమ్మతు పనులను పరిశీలించి, రోడ్డుకు చుట్టు పక్కల ఉన్న రైతులతో మాట్లాడారు. రోడ్డును ప్రమాదకర మూల మలుపులు లేకుండా సక్కగా ఉండేలా చూడాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. అనంతరం ఉకోండి గ్రామానికి చేరుకుని ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కొండ మురళి, మద్రి మత్స్యగిరి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, చండూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ దోటి నారాయణ, మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నారబోయిన రవి ముదిరాజ్, మండల నాయకులు, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.



## మంత్రులతో ముఖాముఖి కార్యక్రమం మళ్లీ ప్రారంభం.

సత్యమేవ జయతే – హైదరాబాద్ హైదరాబాద్ : గతంలో కొన్ని అనివార్య కారణాల వల్ల నిలిచి పోయిన మంత్రులతో ముఖాముఖి కార్యక్రమం బుధవారం తిరిగి పునః ప్రారంభం అయ్యింది. ముఖాముఖి కార్యక్రమం ద్వారా పార్టీ కార్యకర్తలు, ప్రజలు, ప్రజా ప్రతినిధులు తమ సమస్యలను, సూచనలు అభిప్రాయాలను నేరుగా మంత్రులకు తెలియజేసే అవకాశం కల్పించారు. దీంతో గాంధీభవన్‌కు ప్రజలు, పార్టీ కార్యకర్తలు తరలి వచ్చారు. వారి నుంచి భూ పంచాయతీలు, సీనియర్ సిటిజన్ సమస్యలు, ఉద్యోగ అవకాశాలు, పార్టీలో పదవులు తదితర సమస్యలపై మంత్రి ప్రభాకర్ వినతి పత్రాలు స్వీకరించారు.

## రాజన్న దేవాలయంలో కోడెల మరణం తెలంగాణ రాష్ట్రానికి అరిష్టం : హరీశ్‌రావు



రాజన్న దేవాలయంలో కోడెల మరణం తెలంగాణ రాష్ట్రానికి అరిష్టం : హరీశ్‌రావు

సత్యమేవ జయతే – మెదక్

మెదక్ : వేములవాడ రాజన్న దేవాలయంలో కోడెల మరణం తెలంగాణ రాష్ట్రానికి అరిష్టం అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. నర్సాపూర్ నియోజకవర్గంలో పర్యటించిన సందర్భంగా హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. వారం రోజుల్లో భక్తులు సమర్పించిన కోడెలు మరణించడం భక్తుల మనోభావాలను దెబ్బతీస్తున్నాయి. రోజూ కోడెలు చనిపోతున్నా కూడా కాంగ్రెస్ ప్రభుత్వానికి చీమకుట్టినట్లైనా లేకపోగా, కనీస స్పందన కూడా లేదు. కాంగ్రెస్ ప్రభుత్వానికి కనీసం కోడెలకు గడ్డిపెట్టే పరిస్థితి లేదా? ఎందుకు ఇంత నిర్లక్ష్యం. కలెక్టర్, అధికారులు, దేవాదాయ శాఖ, పశుసంవర్ధక శాఖ ఏం చేస్తున్నట్టు? అని హరీశ్‌రావు నిలదీశారు.

దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన వేములవాడ దేవస్థాన పరిస్థితి ఇలా ఉంటే ఎలా? కోడెలను కాపాడలేని దుస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వానికి చేతకాకపోతే చెప్పండి. బీఆర్ఎస్ పార్టీకి కోడెల సంరక్షణ బాధ్యత అప్పగించండి. మీకు ప్రజలు అంటే లెక్కలేదు. దేవుళ్ళంటే లెక్కలేదు అని కాంగ్రెస్ సర్కార్‌పై హరీశ్ రావు మండిపడ్డారు.

## సచివాలయంలో క్యాబినెట్ సబ్ కమిటీతో ఉద్యోగ సంఘాల భేటీ..



సత్యమేవ జయతే – హైదరాబాద్ హైదరాబాద్ : ఉద్యోగ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన క్యాబినెట్ సబ్ కమిటీతో ఉద్యోగ సంఘాల ప్రతినిధులు భేటీ అయ్యారు. కమిటీ చైర్మన్ భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్‌లతో సెక్రటేరియట్ 6వ ఫ్లోర్ లో ఉద్యోగ జేఏసీ నేతలు భేటీ అయ్యారు.

ఇటీవలే క్యాబినెట్ సబ్ కమిటీకి ఉద్యోగుల డిమాండ్లపై రిపోర్ట్ ఇచ్చిన ఐఏఎస్ నవీన్ మిట్టల్, లోకేష్ కుమార్, కృష్ణ భాస్కర్లు కూడా సమావేశంలో పాల్గొన్నారు.

రేపు క్యాబినెట్‌లో ఉద్యోగ సమస్యలు, పెండింగ్ డిఏలు, ఇతర బకాయిలపై నిర్ణయం తీసుకుంటామని ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించిన విషయం తెల్సిందే.

ఉద్యోగుల పదవి విరమణ వయస్సు మరో ఏడాది పెంచుతారానీ ఉద్యోగ వర్గాల్లో చర్చ జరుగుతోంది. పెండింగ్ డీఏలు, ఇతర డిమాండ్లపై కూడా భట్టి నేతృత్వంలోని కమిటీతో ఉద్యోగ సంఘాల ప్రతినిధులు చర్చించనున్నారు. కేబినెట్ సమావేశంలో ఉద్యోగులకు సంబంధించి ఏ ఏ అంశాలపై చర్చకు వస్తుందన్నదానిపై ఒక స్పష్టత వచ్చే అవకాశం ఉన్నది. ఉద్యోగ సంఘాలు ఇటీవల ప్రభుత్వ తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన విషయం తెల్సిందే. ఉద్యోగ సంఘాల అల్టిమేటంతో దిగివచ్చిన ముఖ్యమంత్రి కేబినెట్‌లో చర్చించి ఉద్యోగులకు సంబంధించి సానుకూల నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. ఇదిలా ఉండగా కొత్తగా ఉద్యోగుల పదవీ విరమణ వయస్సును ఒక ఏడాది పెంచాలని ప్రభుత్వం యోచిస్తున్నది. ఉద్యోగ సంఘాలతో జరుగుతున్న మంత్రివర్గ ఉపసంఘం సమావేశంలో దీనిపై కూడా ప్రధానంగా చర్చించే అవకాశం ఉన్నది.

## ఎస్సీ గురుకులాల కార్యదర్శిపై ఫిర్యాదు.. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్..!



సత్యమేవ జయతే – హైదరాబాద్ హైదరాబాద్ : ఎస్సీ గురుకుల విద్యార్థులపై వివక్షపూరిత వ్యాఖ్యలు చేసిన ఎస్సీ గురుకులాల కార్యదర్శి డాక్టర్ వీఎస్ అలుగు వర్షిణిపై హై దరాబాద్ గాంధీనగర్ పోలీస్‌స్టేషన్‌లో ఎస్సీఆర్పీఎస్ నాయకులు ఫిర్యాదు చేశారు. ఆమెపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు.విద్యార్థులను సమానంగా చూడాల్సిన అధికారి ఇలా వ్యాఖ్యానించడం బాధాకరమని అన్నారు.

## భూముల సమస్యలు పరిష్కరించేందుకే రెవెన్యూ సదస్సులు : అదనపు కలెక్టర్ దాసరి వేణు



సత్యమేవ జయతే – వరంగల్ రూరల్ వరంగల్ రూరల్ : చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలను పరిష్కరించేందుకే భూ భారతి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దాసరి వేణు అన్నారు. నర్సింహులపేట మండలంలోని పెద్దనాగరం గ్రామంలో భూభారతి గ్రామ రెవెన్యూ సదస్సులను నిర్వహించారు. పెద్దనాగరంలో నిర్వహిస్తున్న సదస్సుకు జిల్లా అదనపు కలెక్టర, తాహసిల్దార్ రమేశ్ బాబుతో కలిసి పరిశీలించారు. వచ్చిన దరఖాస్తులను పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలు, రైతులు ఎవరైనా సరే భూములకు సంబంధించిన హక్కుల విషయంలో ఇబ్బంది పడుతున్నవారు ఆధారాలతో కూడిన దరఖాస్తులను సమర్పించాలన్నారు. వాటిని పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటూ ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు పూర్తి స్థాయి హక్కులు కల్పించనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని జిల్లాలోని అన్ని మండలాల రైతులు, ప్రజలు వినియోగించుకుని లబ్ధి పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ అఖిల్‌తో పాటు అధికారుల బృందం పాల్గొన్నారు.

## జర్నలిస్టు కుటుంబానికి ఆర్థిక సాయం అందించడం అభినందనీయం : కలెక్టర్ దివాకరం



సత్యమేవ జయతే – ములుగు ములుగు : యూనియన్లకు అతీతంగా ఇటీవల మృతి చెందిన నిరుపేద జర్నలిస్ట్ శంకర్ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేయడం అభినందనీయమని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. ఇటీవల ములుగు జిల్లా కేంద్రంలో జర్నలిస్టుగా విధులు నిర్వహిస్తూ గుండెపోటుతో మృతి చెందిన తొగరి శంకర్ కుటుంబానికి తోటి జర్నలిస్టులు 25 వేల రూపాయల సాయాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అందజేశారు.

తొగరి శంకర్ గుండెపోటుతో మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న వెంటనే వారి కుటుంబానికి ఆర్థిక సాయం అందించాలంటూ వివిధ ప్రచార మాధ్యమాల్లో మీడియా గ్రూపుల్లో తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్ ములుగు జిల్లా శాఖ ఆధ్వర్యంలో పడమటింటి నగేష్, చల్ల గురుగుల రాజుల ఆధ్వర్యంలో యూనియన్లకు అతీతంగా 25 వేల రూపాయలు సేకరించారు. ఈ మొత్తాన్ని పోస్టల్ బాండ్ రూపంలో జర్నలిస్ట్ శంకర్ కుమార్తె సహస్రకు జిల్లా కలెక్టర్ అందజేశారు.

ఇంత మంచి కార్యక్రమానికి ముందుండి విరాళాలను సేకరించిన పడమటింటి నగేష్ , చల్లగురువుల రాజు, సంఘ రంజిత్ లను కలెక్టర్ అభినందించారు. తమ వంతు సహాయంగా శంకర్ కుటుంబానికి ఎస్సీ కార్పొరేషన్ ద్వారా వీలైనంత సాయం అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. బాధితులు జయశంకర్ భూపాల పల్లి జిల్లాకు చెందినవారు కావడంతో అక్కడి అధికారులతో సంప్రదింపులు జరిపి సాయం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ తో పాటు అడిషనల్ కలెక్టర్ మహేందర్ జి, చల్లూరి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## వైద్యం వికటించి బాలింత మృతి.. న్యాయం చేయాలంటూ ఆసుపత్రి ఎదుట కుటుంబ సభ్యుల ఆందోళన



సత్యమేవ జయతే – నాగర్ కర్నూల్‌నాగర్ కర్నూల్ : జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రి కాన్పు కోసం వచ్చిన మహిళ మృతి చెందడంతో కుటుంబ సభ్యులు, బంధువులు ఆందోళనకు దిగారు. కొల్లాపూర్ మండలం ముక్కుడిగుండం గ్రామానికి చెందిన వనజ (25) అనే మహిళ రెండవ కాన్పు కోసం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రికి మంగళవారం వచ్చింది.

ఆమెను పరీక్షించిన వైద్యులు ఆపరేషన్ చేయగా మగ బిడ్డకు జన్మనిచ్చింది. తల్లి పరిస్థితి విషమించడంతో హుటాహుటినా హైదరాబాద్‌కు తరలించగా ఆసుపత్రి వద్ద వనజ మృతి చెందింది. దీంతో ఆగ్రహించిన కుటుంబ సభ్యులు, బంధువులు వైద్యుల నిర్లక్ష్యం వల్లే బాలింత మృతి చెందిందని ఆరోపిస్తూ స్థానిక ఆసుపత్రి ఎదుట, ప్రధాన రహదారి అంబేద్కర్ కూడలి వద్దధర్నాకు దిగారు. మృతురాలి కుటుంబాన్ని ఆదుకోవాలంటూ డిమాండ్ చేశారు. దీంతో ఇరువైపుల వాహనాలు నిలిచిపోయాయి. చివరకు పోలీసుల జోక్యం చేసుకుని బాధితులకు న్యాయం చేస్తామని నచ్చజెప్పడంతో ఆందోళనను విరమించారు.

# మంత్రులతో ముఖాముఖి కార్యక్రమం మళ్లీ ప్రారంభం..వినతి పత్రాలను స్వీకరించిన మంత్రి పొన్నం

మంత్రులతో ముఖాముఖి కార్యక్రమం మళ్లీ ప్రారంభం..వినతి పత్రాలను స్వీకరించిన మంత్రి పొన్నం
సత్యమేవ జయతే – హైదరాబాద్
హైదరాబాద్ : గతంలో కొన్ని అనివార్య కారణాల వల్ల నిలిచి పోయిన మంత్రులతో ముఖాముఖి కార్యక్రమం బుధవారం తిరిగి పునః ప్రారంభం అయ్యింది. ముఖాముఖి కార్యక్రమం ద్వారా పార్టీ కార్యకర్తలు, ప్రజలు, ప్రజా ప్రతినిధులు తమ సమస్యలను, సూచనలు అభిప్రాయాలను నేరుగా మంత్రులకు తెలియజేసే అవకాశం కల్పించారు. దీంతో గాంధీభవన్‌కు ప్రజలు, పార్టీ కార్యకర్తలు తరలి వచ్చారు. వారి నుంచి భూ పంచాయతీలు, సీనియర్ సిటిజన్ సమస్యలు, ఉద్యోగ అవకాశాలు, పార్టీలో పదవులు తదితర సమస్యలపై మంత్రి




# కేసీఆర్‌ను బద్నాం చేసేందుకే నోటీసులు.. రేవంత్ సర్కారుపై కవిత ఫైర్..



సత్యమేవ జయతే – హైదరాబాద్
హైదరాబాద్ : మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కాళేశ్వరం కమిషన్ నోటీసులు జారీ చేయడాన్ని నిరసిస్తూ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నేతృత్వంలో తెలంగాణ జాగృతి హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద మహా ధర్నా నిర్వహించింది. ధర్నాలో కవిత పాల్గొని మాట్లాడారు. రాజకీయ దురుద్దేశంతో కేసీఆర్‌కు నోటీసులు జారీ చేశారని ఆరోపించారు. కేసీఆర్ ఏం తప్పు చేశారని నోటీసులు ఇచ్చారని ప్రశ్నించారు. కేసీఆర్‌కు నోటీసులు ఇచ్చారంటే.. మొత్తం తెలంగాణకు నోటీసులు ఇచ్చినట్లేనని.. తెలంగాణ భూములకు నీళ్లు ఇవ్వడం కేసీఆర్ గారు చేసిన తప్పా ? తెలంగాణను అభివృద్ధిలో నెంబర్ వన్‌గా నిలబెట్టడం తప్పా? అంటూ మండిపడ్డారు. కాళేశ్వరం కమిషన్ కాదు.. అది కాంగ్రెస్ కమిషన్, రాజకీయ కమిషన్ కాళేశ్వరం అంటూ విమర్శించారు. ప్రాజెక్టు అంటే కేవలం మూడు బ్యారేజీలే కాదని.. ఆ ప్రాజెక్టులో 21 పంప్ హౌస్‌లు, 15 రిజర్వాయర్లు, 200 కిలోమీటర్ల మేర టన్నెల్ ఉందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో 1500 కిలోమీటర్ల మేర కాలువలు ఉన్నాయన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో ఎత్తిపోసిన మట్టితో దాదాపు 300 పిరమిడ్లు కట్టవచ్చునని.. కాళేశ్వరంలో వాడిన స్టీల్‌తో వంద ఈఫిల్ టవర్లు కట్టవచ్చన్నారు. కాళేశ్వరంలో పోసిన కాంక్రీట్‌తో 50 బుర్జు ఖలీఫాలు కట్టవచ్చునని తెలిపారు. అంత భారీ ప్రాజెక్టు కాళేశ్వరమని.. ప్రాజెక్టు పూర్తయితే 35 శాతం తెలంగాణ భూభాగానికి నీళ్లు అందిస్తుందన్నారు. 40 టీఎంసీలతో హైదరాబాద్‌కు శాశ్వతంగా నీళ్లు ఇచ్చే ప్రాజెక్టు కాళేశ్వరమని.. మన పరిశ్రమలకు 16 టీఎంసీల నీళ్లు అందించే ప్రాజెక్టు కాళేశ్వరమని.. 90 మీటర్ల అడుగున ఉండే నీళ్లను 600 మీటర్లపైకి.. ఎత్తిపోసే ప్రాజెక్టు కేసీఆర్‌దేనన్నారు. గట్టి గుండే కాబట్టి అంత పెద్ద ప్రాజెక్టును నిర్మించారని.. కాంగ్రెస్ పార్టీ నాయకులకు కలలో కూడా అంతపెద్ద ప్రాజెక్టును కట్టాలన్న ఆలోచన రాదన్నారు.

తెలంగాణ సస్యశ్యామలం కావాలని కట్టిన ప్రాజెక్టు కాళేశ్వరమని.. దాదాపు 40 లక్షల ఎకరాలకు నీళ్లు అందించే ప్రాజెక్టుపై కుట్ర చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం.. కేసీఆర్‌ని బద్నాం చేయడానికి మాత్రమే కాళేశ్వరం కమిషన్ వేసిందని విమర్శించారు. గతంలో కాంగ్రెస్ హయాంలో జలయజ్ఞం పేరుతో ధనయజ్ఞం చేస్తూ 90 శాతం పనులను మెఘా కృష్ణారెడ్డి కంపెనీకి ఇచ్చారని.. మేడిగడ్డకు చిన్న చిన్న మరమ్మతులు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం పొలాలను ఎండబెడుతోందని.. కాళేశ్వరం ప్రాజెక్టులో 15 పంప్ హౌస్ పనులు చేసిన మెఘా కృష్ణారెడ్డిని కమిషన్ ముందుకు పిలిచే ధైర్యం రేవంత్ రెడ్డికి లేకపోవడం సిగ్గుచేటన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కమీషన్ల కోసం, కాంట్రాక్టర్ల కోసం మాత్రమే పనిచేస్తోందని మండిపడ్డారు. 90 శాతం పంప్‌హౌస్‌ల పనులు చేసిన కాంట్రాక్టర్‌ను ఎందుకు వదిలేశారో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ పౌరుషాన్ని చూపించాల్సిన సమయం వచ్చిందని.. ఏపీ ప్రభుత్వం చేపడుతున్న బనకచర్ల ప్రాజెక్టును సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు వ్యతిరేకించడం లేదంటూ నిలదీశారు. తెలంగాణ నీళ్లను ఏపీకి తరలించుకుపోతుంటే రేవంత్ రెడ్డి ఎందుకు కేంద్రానికి ఫిర్యాదు చేయడం లేదని.. గోదావరి %–% పెన్నా అనుసంధానం పేరిట నీళ్ల తరలింపును తక్షణమే అడ్డుకోవాలన్నారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి లేఖ రాయాలని డిమాండ్ చేస్తున్నానన్నారు. చంద్రబాబు ఎన్డీఏలో ఉన్నందున జల దోపిడి చేసినా రాష్ట్ర బీజేపీ నాయకులు ప్రశ్నించడం లేదన్నారు.

ఎనిమిది ఎంపీలు, ఎనిమిది మంది ఎమ్మెల్యేలు ఉన్నా రాష్ట్రానికి కేంద్రం నుంచి ఏమీ తేవడం లేదన్నారు. బీజేపీలో ఉన్న ఒకే ఒక తెలంగాణ బిడ్డ ఈటల రాజేందర్ కూడా మాట్లడకపోవడం శోచనీయమన్నారు. బకనచర్ల ప్రాజెక్టును ఆపే ప్రయత్నం చేసే బాధ్యతను ఈటల రాజేందర్ తీసుకోవాలని కోరారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు జాతీయ హోదా తీసుకొచ్చే బాధ్యతను కూడా ఈటల రాజేందర్ తీసుకోవాలన్నారు. గోదావరి నీటిలో వెయ్యి టీఎంసీల హక్కును సాధించే వరకు తెలంగాణ జాగృతి పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. మంచిర్యాల, రామగుండం ప్రాంతంలో ధర్నాకు వస్తున్న జాగృతి కార్యకర్తలను అరెస్టు చేశారని మండిపడ్డారు. ప్రభుత్వం ఎందుకు ఇంత భయపడుతున్నది? ధర్నాను అడ్డుకునే ప్రయత్నం చేస్తే ఊరుకోబోమన్నారు. హైదరాబాద్‌లో ధర్నా చేయనివ్వకపోతే జిల్లాల్లో, గల్లీల్లో ధర్నా చేస్తామని హెచ్చరించారు.

# ఆర్టీసీ బస్టాప్‌లలోనే అడ్డదిడ్డంగా వాహనాల పార్కింగ్‌లు

సత్యమేవ జయతే – హైదరాబాద్ హైదరాబాద్ : ఆర్టీసీ బస్టాప్‌లలో అక్రమంగా, అడ్డదిడ్డంగా పార్కింగ్‌లు చేస్తుండడంతో ప్రయాణికులు ప్రమాదభరితంగా రోడ్లపై బస్సుల కోసం వేచి ఉండాల్సి వస్తుంది. అసలే చాలా ప్రాంతాల్లో బస్టాప్‌లలో బస్‌షెల్టర్లు లేక ప్రజలు ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ నానా ఇబ్బందులు పడుతుంటే బస్‌షెల్టర్లు ఉన్న ప్రాంతాలలో వాహనదారులు అక్రమంగా పార్కింగ్‌లు చేస్తుండడంతో గత్యంతరం లేక రోడ్లపైనే ఉండాల్సిన పరిస్థితులు ఎదురవుతున్నాయి.
అత్తాపూర్ డివిజన్ హైదర్‌గూడ పిల్లర్ నెంబర్ 140 వద్ద ఉన్న బస్‌షెల్టర్ల ముందు ద్విచక్ర వాహనాలు, కార్లు, ఆటోలు ఇలా పార్కింగ్‌లు చేస్తుండడంతో బస్‌షెల్టర్లల్లో ఉన్న వారు బస్సులు ఎక్కేందుకు వెళ్లే సమయానికి ఆర్టీసీ బస్సు డ్రైవర్లు వాటిని ముందుకు పోనిస్తున్నారు. ఆర్టీసీ బస్సు డ్రైవర్లు సైతం బస్సులను కొద్ది సేపే ఆపుతుండడంతో గత్యంతరం లేక ప్రయాణికులు రోడ్లపై వేచి ఉండి బస్సులు వచ్చిన సమయంలో ఎక్కి తమ గమ్యస్థానాలకు వెళ్తున్నారు. ఈ చౌరస్తా ఎప్పుడు రద్దీగా ఉండడంతో పాటు వ్యాపార సముదాయాలు అనేకం ఉన్నాయి. ఈ ప్రాంతాల్లో ఉన్న దుకాణాల్లోకి వచ్చే వాహనాదారులు ఎక్కడ ఖాళీ స్థలం కనిపిస్తే చాలు అక్కడే పార్కింగ్‌లు చేసుకుంటూ వెళ్తున్నారు.
అలాగే ఆర్టీసీ బస్‌షెల్టర్ ముందు సైతం పార్కింగ్‌లు చేస్తున్నారు. ఉదయం నుంచి రాత్రి వరకు రద్దీగా ఉండే ఈ ప్రాంతంలో ఎప్పుడు చూసిన బస్టాప్‌లో ఆటోలు, కార్లు, ద్విచక్ర వాహనాలు పార్క్ చేసే




ఉంటాయి. వీటిని పక్కకు పెట్టుకోవాలని ప్రయాణికులు కోరిన వారి మాటలు లెక్క చేయకుండా పార్క్ చేసి వెళ్లిపోతున్నారు. గతంలో బస్‌షెల్టర్లు లేకపోవడంతో అధికారులకు అనేకమార్లు వినతిపత్రాలు అందించి అధికారుల దృష్టికి సమస్యను తీసుకువెళ్లి బస్‌షెల్టర్ ఏర్పాటు చేసుకుంటే ఇది కాస్తా అక్రమ పార్కింగ్‌లకు అడ్డాగా మారిపోయిందని ప్రయాణికులు వాపోతున్నారు. ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు, ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక చొరవ తీసుకోని అక్రమంగా పార్కింగ్‌లు చేస్తున్న వాటిని తొలగించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

## మాజీ ఎంపీ మధు యాష్కీ ఇంట్లో కాంగ్రెస్ నేతల లంచ్ మీటింగ్..! అసలేం జరుగుతుంది..?

సత్యమేవ జయతే – హైదరాబాద్ హైదరాబాద్ : రాష్ట్రంలోని సీనియర్ కాంగ్రెస్ నేతలు ఒక సమావేశం పెట్టుకున్నారు. మాజీ ఎంపీ మధయాష్కీ ఇంట్లో బుధవారం లంచ్ ఏర్పాటు చేశారు. ఈ విందుకు 2009 %–% 2014 మధ్య కాలంలో ఎంపీలుగా పనిచేసిన వారిని ఆహ్వానించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం కొట్లాడిన కాంగ్రెస్ పార్టీలో ఉన్నవారిని పిలిచారు. మాజీ ఎంపీలు కేశవరావు (కేకే), గుత్తా సుఖేందర్ రెడ్డి, విజయశాంతి, పొన్నం ప్రభాకర్‌లతోపాటు ఆనాడు కీలకంగా వ్యవహరించిన మాజీ మంత్రి జానారెడ్డి తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.
ఆనాడు ఉద్యమం సమయంలో ఎలా పోరాడారన్నదాన్ని నెమరువేసుకున్నారు. నాటి పోరాటాన్ని డాక్యుమెంటరీ చేయాలన్న ప్రతిపాదన వచ్చింది. నాటి పోరాటాన్ని అతి త్వరలోనే ఒక పుస్తకంగా తీసుకురావాలన్న ప్రతిపాదన కూడా వచ్చింది. మధుయాష్కీ గౌడ్ డాక్యుమెంటరీ, పుస్తక రచనకు చొరవ తీసుకోనున్నారు. ఇదే సమయంలో రాష్ట్ర మంత్రి వర్గ విస్తరణపై కూడా చర్చ జరిగినట్టు తెల్సింది. ప్రభుత్వంలో పక్కా కాంగ్రెస్ వాళ్లుండాలని, ప్రతిపక్షం సవాళ్లను తిప్పికొట్టాలని అనుకున్నారు.

## జహీరాబాద్ నూతన డిఎస్పీగా పదవి బాధ్యతలు స్వీకరించిన సైదా నాయక్




సత్యమేవ జయతే– జహీరాబాద్
జహీరాబాద్ నూతన డిఎస్పీగా పదవి బాధ్యతలు స్వీకరించిన సైదా నాయక్ ను గిరిజన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బుధవారం నాడు బొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ సంఘం ముమ్మిడి మెదక్ జిల్లా అధ్యక్షులు జైపాల్ నాయక్,జిల్లా నాయకులు మాజీ ఉపసర్పంచ్ వడిత్య ప్రకాష్ నాయక్, గిరిజన సంక్షేమ సంఘం జహీరాబాద్ డివిజన్ అధ్యక్షులు రఘునాథ్ రాథోడ్,సుభాష్ చందర్ గోపాల్ రాజ్, కిరణ్ లు పాల్గొన్నారు

## పాడి రైతులకు పెండింగ్ బిల్లులు చెల్లించాలని రాస్తారోకో



సత్యమేవ జయతే – నల్గొండనల్గొండ : పాడి రైతుల బకాయి బిల్లులు వెంటనే చెల్లించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని మదర్ డైయిరీ మాజీ డైరెక్టర్ చింతలపూరి వెంకటరామిరెడ్డి, రాజాపేట పాల సొసైటీ చైర్మన్ సంధిల భాస్కర్ గౌడ్ హెచ్చరించారు. బుధవారం పాడి రైతుల పెండింగ్ బిల్లులు చెల్లించాలని రాజాపేట మండల కేంద్రంలోని పాల శీతలీకరణ కేంద్రం ఎదురుగా మండల పాల సొసైటీ చైర్మన్లు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇప్పటివరకు సహనంతో, మదర్ డైరీ పైన ఉన్న నమ్మకంతో నెలల తరబడి పాల బిల్లులు చెల్లించకపోయిన ఊరుకున్నామని, కానీ తమ సహనాన్ని చేతగానితనంగా భావించి పాడి రైతులను గోస పెట్టడం సరికాదన్నారు.
ఈ నెల 6న సీఎం రేవంత్ రెడ్డి నియోజవర్గ పర్యటనలో భాగంగా విజయ డైరీకి నిధి ఇచ్చే విధంగా మదర్ డైరీకి కూడా కొంత నిధిని తక్షణమే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య చొరవ తీసుకుని సీఎం నోటి వెంట మదర్ డైరీని ఆదుకుంటామనేటువంటి స్పష్టమైన హామీ వచ్చే విధంగా బాధ్యత తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల సొసైటీ చైర్మన్లు ఎడ్ల సత్తిరెడ్డి రామిడి బాపురెడ్డి, మల్లారెడ్డి మహేందర్ రెడ్డి, భూపాల్, బాలయ్య, రాజు బ్రహ్మయ్య, నర్సింలు, బాబు, సిద్ధులు, పాడి రైతులు పాల్గొన్నారు.

## మదర్ డెయిరీ ఆఫీస్‌కు తాళం.. పాల బిల్లులు చెల్లించాలని నిరసన



సత్యమేవ జయతే – నల్గొండనల్గొండ : మూడు నెలలకు సంబంధించిన పాల బిల్లులను చెల్లించాలని పాడి రైతులు డిమాండ్ చేశారు. మండలంలోని ముషపట్ల గ్రామానికి చెందిన రైతులు బుధవారం పట్టణంలోని పాలశీతలీకరణ కేంద్రం గేటుకు తాళం వేసి రైతులు ఆందోళన నిర్వహించారు. పాల బిల్లులు చెల్లించాలని మదర్ డెయిరీ చైర్మన్ మధుసూదన్ రెడ్డిని ఫోన్‌లో కోరగా.. గేట్లకు తాళాలు వేసి ఆందోళన చేస్తే సహించేది లేదని హెచ్చరించారని.. తమాషాలు చేయకుండా ఆందోళన విరమించాలని భయభ్రాంతులకు గురిచేశారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ కవితతో పాటు పాడి రైతులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సులు : తహసీల్దార్ పార్ధసారథి



సత్యమేవ జయతే – షాద్‌నగర్ షాద్‌నగర్ : గ్రామీణ ప్రాంతాలలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను ప్రజలు పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ పార్థసారథి అన్నారు. ఫరూఖ్‌నగర్ మండలంలోని ఎలికట్ట, శేరిగూడ గ్రామంలో బుధవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో అయన పాల్గోని పిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎలికట్ట గ్రామంలో రైతుల నుండి 8 దరాఖాస్తులు స్వీకరించినట్లు తెలిపారు. టిలో విరాసత్‌లను పరిష్కరించనున్నట్లు తెలిపారు. రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని గ్రామీణ ప్రజలు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సులు : తహసీల్దార్ పార్ధసారథి



సత్యమేవ జయతే – షాద్‌నగర్ షాద్‌నగర్ : గ్రామీణ ప్రాంతాలలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను ప్రజలు పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ పార్థసారథి అన్నారు. ఫరూఖ్‌నగర్ మండలంలోని ఎలికట్ట, శేరిగూడ గ్రామంలో బుధవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో అయన పాల్గోని పిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎలికట్ట గ్రామంలో రైతుల నుండి 8 దరాఖాస్తులు స్వీకరించినట్లు తెలిపారు. టిలో విరాసత్‌లను పరిష్కరించనున్నట్లు తెలిపారు. రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని గ్రామీణ ప్రజలు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఈ 5 నగరాలను ఓసారి లుక్కేయండి..

# వీలైతే వెళ్లి చూడండి..!








ఎప్పుడూ చూసే పర్యాటక ప్రదేశాలు కాకుండా ఈసారి ప్రపంచంలోని కొన్ని అద్భుతమైన నగరాల గురించి తెలుసుకుందాం. అవెలా ఉంటాయి. వాటి ప్రత్యేకలతేంటి చూద్దాం.

ప్రపంచంలో ఎన్నో అందమైన నగరాలు ఉన్నాయి. నిత్యం వివిధ దేశాల నుండి పర్యాటకులను రారమ్మని ఆహ్వానిస్తుంటాయి. దీంతో చాలా మంది ట్రావెలర్లు ఆయా ప్రదేశాలకు వెళ్లి అక్కడి అనుభూతులను మనసారా ఆస్వాదిస్తారు. అలాంటి నగరాల్లో కొన్ని చాలా ప్రత్యేకమైనవి కూడా ఉంటాయి. అందులో ఈ 5 నగరాలు సైతం ప్రపంచ టూరిస్టుల మనసు గెలుచుకున్నాయి. కొద్ది రోజులు అక్కడ ఉండి స్థానిక సంస్కృతి సంప్రదాయాలు తెలుసుకొని వారు ప్రత్యేక అనుభూతికి గురయ్యారు. మీరు కూడా అలాంటి ప్రత్యేకమైన నగరాలేవో.. అక్కడున్న విశేషాలేంటో తెలుసుకోవాలనుకుంటే ఈ సమాచారం మీకోం. (%ళాష్ట్రశేశీ జతీవసత్: ఖఅంజూశ్రీఖంష్ట్ర)

%సరాజేవో, బోస్నియా..

సరాజేవో, బోస్నియా.. బోస్నియాలోని సరాజేవో ప్రపంచంలోని అందమైన నగరాల్లో ఒకటి. నగరం చుట్టూ ప్రకృతి దృశ్యాలు కనువిందు చేస్తాయి. అలాగే ఈ నగరంలో గత కాలానికి చెందిన చేదు జ్ఞాపకాలు కూడా కనిపిస్తుంటాయి. అయితే, ఇప్పుడు ఈ సరాజేవో భిన్న సంస్కృతి సంప్రదాయాలకు నిలయంగా మారింది. దీంతో ప్రజలు చాలా ప్రశాంతంగా ఉన్నారు. అక్కడ చర్చిలు, మసీదులు, ప్రార్థనా మందిరాలు దాదాపు ఒకదాని పక్కన మరొకటి కనిపించడం ఆశ్చర్యం కలిగిస్తుంది. అందుకే ఈ నగరాన్ని "యూరోపియన్ జెరూసలేం" అని పిలుస్తారు.

ఏథెన్స్, గ్రీస్..

ప్రపంచంలోని అతి పురాతన నగరాల్లో ఒకటి గ్రీస్‌లోని ఏథెన్స్. ఇదో అద్భుతమైన, చారిత్రకమైన నగరం. ఇప్పటికీ అక్కడ అనేక చారిత్రక అవశేషాలు కనిపిస్తుండటం విశేషం. అలాగే అక్కడి పార్క్‌లు, బీచ్‌లు, అద్భుతమైన నిర్మాణాలు, సుందరమైన ప్రదేశాలు పర్యాటకులను మైమరపిస్తుంటాయి. రెండు దశాబ్దాలుగా అక్కడి మౌలిక సదుపాయాలు కూడా మెరుగుపడటంతో టూరిజం రంగంలోనూ మంచి గుర్తింపు సాధించింది. దీంతో ఈ చారిత్రక నగరాన్ని ఒక్కసారైనా చూసితీరాల్సిందే.

బాన్స్కో, బల్గేరియా..

బల్గేరియాలోని బాన్స్కో అనే నగరం అత్యంత అందమైనదని చెప్పొచ్చు. ఇది పిరిన్ నేషనల్ పార్క్‌లో భాగమైన పిరిన్ హిమాలయ పర్వతాల దిగువన ఉండే అద్భుతమైన పర్యాటక ప్రదేశం. ఇక్కడ ఉండే టోడోర్కా శిఖరం అనేక కార్యకలాపాలకు ప్రసిద్ధి చెందింది. దీంతో ఇక్కడికి వచ్చే పర్యాటకులు మంచు అందాల్లో తడిసిముద్దవుతారు. స్కీయింగ్, స్నోబోర్డ్ వంటి సాహస క్రీడలు ఆస్వాదించేవారికి ఇదో స్వర్గధామం అని చెప్పొచ్చు. అలాగే పిరిన్ నేషనల్ పార్క్‌లోని క్రాగీ ఆల్పైన్ చెట్ల అందాలు, సమీపంలో అండే హిమనీ సరస్సులు, ఎత్తైన పర్వత శిఖరాలు ఎవరికైనా తప్పక నచ్చుతాయి.

టోక్యో, జపాన్..

జపాన్‌లోని టోక్యో ప్రపంచంలోనే అద్భుతమైన ఎలక్ట్రానిక్ సిటీ అని చెప్పొచ్చు. అక్కడ రాత్రివేళ ఏ మూలకెళ్లినా కళ్లు జిగేల్ మనే విద్యుద్దీపాల అందాలే కనువిందు చేస్తాయి. ముఖ్యంగా టోక్యోలో చూడాల్సిన వాటిల్లో స్కై ట్రీ, షిబుయా క్రాసింగ్, సకురా ట్రీ లైన్డ్ స్ట్రీట్స్ తప్పక ఉంటాయి. అలాగే అక్కడి అందమైన పార్కులు, ఆలయాలు, సంస్కృతి సంప్రదాయాలు కూడా తప్పక ఆస్వాదించాల్సినవే. అలాగే ముందుగా చెప్పినట్లు ఈ నగరంలో ఎలాంటి ఎలక్ట్రానిక్ ప్రాడక్ట్స్‌కైనా దొరుకుతాయి.

మెర్‌జౌగా, మొరాక్కో..

మొరాక్కోలోని మెర్‌జౌగా అనేది అద్భుతమైన ఎడారి ప్రాంతం. ఇక్కడికి చాలా మంది పర్యాటకులు వచ్చి సేద తీరుతుంటారు. ఇది సహారా ఎడారికి ప్రధాన ద్వారం అని కూడా చెప్పొచ్చు. అలాగే ఇక్కడ తప్పక సందర్శించాల్సిన వాటిల్లో ఎర్గ్ చెబ్బీ ప్రధానమైన ఎడారి ప్రాంతం. అక్కడ పర్యాటకులు వివిధ రకాల కార్యకాలపాలను ఆస్వాదిస్తారు. సాండ్ డ్యూన్స్‌లో ట్రెక్కింగ్, క్యాంపింగ్, హైకింగ్, సఫారీ రైడ్లు ఆస్వాదిస్తుంటారు. దీంతో ఇది కేవలం అందమైన ప్రదేశంగానే కాకుండా మంచి సాహసయాత్రగానూ మిగిలిపోతుంది.

## హాలీ డే ట్రిప్ ప్లాన్ చేస్తున్నారా?

# వీసా లేకుండానే ఈ దేశాలు చుట్టేయండి

హాలీ డేస్ అనగానే చాలామంది టూర్స్ ప్లాన్ చేస్తుంటారు. ఫ్యామిలీ, ఫ్రెండ్స్‌తో కలిసి సరదాగా హాలీ డే ట్రిప్ వేస్తుంటారు. ఒక్కో ఏడాది ఒక్కో ప్రాంతానికి వెళ్తూ ఎంజాయ్ చేస్తుంటారు.

కొంతమందికి అయితే భారత్‌తో పాటు విదేశాల్లోని ప్రాంతాలను కూడా తిరిగి రావాలని కొంతమందికి కోరిక ఉంటుంది. కానీ విదేశాలకు వెళ్లాలంటే పాస్‌పోర్టు, వీసా కావాలి.. దీనికి చాలా తతంగం ఉంటుందనే ఆలోచనతో చాలామంది వెనక్కి తగ్గుతుంటారు. చూసిన ప్లేస్‌లు అయినా సరే మళ్లీ మళ్లీ వెళ్లొస్తుంటారు. కానీ వీసాతో పని లేకుండా స్వేచ్ఛగా తిరిగి రావడానికి కొన్ని దేశాలు భారతీయులను ఆహ్వానిస్తున్నాయని తెలుసా! మన వాళ్లకు ఆయా దేశాలే ఈ వీసాలు, వీసా ఆన్ అరైవల్ ఏర్పాటు చేస్తున్నాయి. మరి ఆ దేశాలేంటో ఒకసారి చూద్దామా..

### మాల్దీవులు

హాలీ డేస్‌లో రిలాక్సేషన్‌కు మాల్దీవులు చక్కటి ప్లేస్ అని చెప్పొచ్చు. ముఖ్యంగా హనీమూన్‌కు వెళ్లే కొత్త జంటలకు ఇది చాలా ఫేమస్. టూరిస్టులు చూసేందుకు, ఎంజాయ్ చేసేందుకు ఇక్కడ చాలా ప్రదేశాలు ఉంటాయి. ఎన్నో అడ్వెంచరస్ గేమ్స్ కూడా ఆడేందుకు అవకాశం ఉంటుంది. అందుకే కాస్త ఖర్చయినా సరే చాలామంది మాల్దీవులను ప్రిఫర్ చేస్తుంటారు. అయితే మాల్దీవులకు వెళ్లాలంటే వీసా ఉండాలని చాలామంది అనుకుంటుంటారు. కానీ అక్కర్లేదు. భారతీయుల కోసం అక్కడి ప్రభుత్వం వీసా ఆన్ అరైవల్ సమకూరుస్తోంది. ఈ విధానం ప్రకారం ఎలాంటి ఛార్జీలు లేకుండానే వీసాలను పొందవచ్చు. 30 రోజుల నుంచి 90 రోజుల కాలపరిమితితో ఈ వీసా పొందవచ్చు.

### బ్యాంకాక్ ( థాయిలాండ్ )

వెకేషన్ అనగానే చాలామంది నోట వినిపించే పేరు థాయిలాండ్. కుర్రకారు నుంచి పెద్దవాళ్ల దాకా ఒక్కసారైనా బ్యాంకాక్ వెళ్లి ఎంజాయ్ చేసి రావాలని అనుకుంటుంటారు. థాయిలాండ్‌లో ఒక్క బ్యాంకాక్ మాత్రమే కాదు.. క్రిబి, ఫుకెట్, ఫిఫి దీవులు కూడా పర్యాటకులను విపరీతంగా ఆకర్షిస్తుంటాయి. ఇక్కడికి హాలీ డే ట్రిప్ వెళ్లాలని అనుకుంటే ఎలాంటి వీసా అక్కర్లేదు. థాయిలాండ్ వెళ్లిన తర్వాత కేవలం 35 అమెరికన్ డాలర్లు చెల్లించి టూరిస్ట్ వీసా తీసుకోవచ్చు. ఈ వీసాతో 15 రోజుల పాటు థాయిలాండ్‌లోని అన్ని దీవులు తిరిగేసి రావొచ్చు.

### ఇండోనేసియా

అందమైన బీచ్‌లకు, నోరూరించే వంటకాలకు ఇండోనేసియా ఫేమస్ అని చెప్పొచ్చు. ఇక్కడి సముద్ర తీరంలో సేద తీరేందుకు ప్రపంచవ్యాప్తంగా పర్యాటకులు ఇక్కడికి వస్తుంటారు. ఇక్కడికి వెళ్లాలంటే కూడా ముందుగా వీసా తీసుకోవాల్సిన అవసరం లేదు. ఇండోనేసియా వెళ్లిన తర్వాత దాదాపు 30 అమెరికన్ డాలర్లు చెల్లించి టూరిస్ట్ వీసా పొందవచ్చు. దీని కాలపరిమితి రెండు నెలలు ఉంటుంది.

### కాంబోడియా

ప్రకృతి ప్రేమికులకు కాంబోడియా వీనుల విందును కలిగిస్తుంది. ఇక్కడ అడవులు, చెట్లతో పాటు పురాతన బౌద్ధ ఆలయాలు, కోటలు, బురుజులు విపరీతంగా ఆకట్టుకుంటాయి. ఇక్కడికి వెళ్లాలని అనుకుంటే ఆన్‌లైన్‌లో డబ్బులు చెల్లించి ఈ- వీసా పొందవచ్చు. లేదా కాంబోడియా వెళ్లిన తర్వాత 30 రోజుల గడువుతో వీసా తీసుకోవచ్చు.

### శ్రీలంక

భారత్‌కు దక్షిణ దిక్కున ఉన్న శ్రీలంక ప్రకృతి అందాలకు నెలవు. ఇక్కడి విభిన్న వృక్ష జాతులు, దట్టమైన అడవులు, బీచ్‌లు ఈ ప్రాంతానికి పేరు తీసుకొస్తున్నాయి. ఎలక్ట్రానిక్ ట్రావెల్ ఆథరైజేషన్ పద్ధతిలో శ్రీలంకకు అనుమతిస్తారు. ఆన్‌లైన్‌లో దాదాపు 30 డాలర్లు చెల్లించడం ద్వారా ఈ వీసాను పొంది.. నెల రోజుల పాటు శ్రీలంకలో తిరిగి రావొచ్చు.

### నేపాల్

హిమాలయాలలో ఉన్న నేపాల్ ప్రకృతి అందాలకు నెలవు. ఇక్కడి లేక్ టేబుల్ ల్యాండ్ పర్యాటకుల్ని మంత్రముగ్ధుల్ని చేస్తుంది. ఈ దేశానికి వెళ్లాలంటే పాస్‌పోర్టు కూడా అవసరం లేదు. ఏదైనా గుర్తింపు పత్రం చూపిస్తే సరిపోతుంది. భారతీయులకు ఎలాంటి షరతులు విధించరు.

### భూటాన్

ఈ దేశం సంప్రదాయాలకు పెద్దపీట వేస్తుంది. కలుషితం కాని ప్రకృతి సౌందర్యాన్ని ఇక్కడ చూడవచ్చు. ఇక్కడి కట్టు, బొట్టు అన్నీ ప్రత్యేకంగా నిలుస్తున్నాయి. ఇక్కడకు వెళ్లాలంటే వీసా అక్కర్లేదు. గడువు కూడా లేదు.

### మారిషస్



వాటర్‌ఫాల్స్, దట్టమైన అడవులు, బ్లూ బే మెరీనా పార్క్, పీటర్ బోత్ కొండలు, నేచుర్ పార్క్ చూడదగిన ప్రదేశాలు. ఈ దేశంలో వీసా లేకుండా 90 రోజులు ఉండవచ్చు.

### వియత్నాం

చారిత్రక ప్రదేశాలు, ఆలయాలు అంటే ఆసక్తి ఉన్నవాళ్లు వెళ్లేందుకు వియత్నాం చక్కటి ప్రదేశం. భారత్ నుంచి వచ్చే టూరిస్టుల కోసం ఇక్కడే తక్కువ ధరలో వీసాలను అందిస్తున్నారు. 30 రోజుల నుంచి 90 రోజుల వరకు బస చేసేందుకు వీలుగా ఇక్కడ వీసాలు పొందవచ్చు. దీనికోసం దాదాపు రూ.7800 చెల్లించాల్సి ఉంటుంది.

ఇవే కాదు ఇంకా చాలా దేశాలు వీసాలు లేకుండా భారతీయులను తమ దేశానికి ఆహ్వానిస్తున్నాయి. ఆయా దేశాలకు వెళ్లిన తర్వాత వీసాలు పొందే ఛాన్స్ ఇస్తున్నాయి. ఆ జాబితా కోసం ఇక్కడ క్లిక్ చేయండి.

# ఎడమవైపు నిద్రపోవడం వల్ల ఎన్నో ప్రయోజనాలు..

# తెలిస్తే మీరు కూడా ఇలానే నిద్రపోతారు..

తల తూర్పు వైపు పెట్టి పడుకోవాలని కుదరకపోతే దక్షిణం వైపు తలపెట్టి పడుకోవాలని చెప్పారు.. అంతేకాని.. ఉత్తరం వైపు తలపెట్టి పడుకోకూడదని నియమం పెట్టారు. ఇక కుడివైపు నిద్రపోవడం మంచిది కాదని.. ఎడమవైపు మాత్రమే నిద్రపోవాలని కూడా చెప్పారు. ఈరోజు ఎడమవైపు తిరిగి నిద్రపోవడం కలిగే ఆరోగ్య ప్రయోజనాలు గురించి తెలుసుకుందాం..మన పూర్వీకులు పెట్టిన నియమాలు, సాంప్రదాయాలు నేటి తరానికి చాదస్తంగా కనిపించవచ్చు.. కానీ ఆ నియమాల్లో శాస్త్రీయ కోణం దాగి ఉందని ఇప్పటికే అనేక విషయాల్లో రుజువైన సంగతి తెలిసిందే. ఇక ఆహారం తినే విషయంలోనే కాదు..శరీరానికి విశ్రాంతినిస్తూ నిద్ర పోయే విషయంలో కూడా మన పెద్దలు కొన్ని నియమాలను పెట్టారు.

తల తూర్పు వైపు పెట్టి పడుకోవాలని కుదరకపోతే దక్షిణం వైపు తలపెట్టి పడుకోవాలని చెప్పారు.. అంతేకాని.. ఉత్తరం వైపు తలపెట్టి పడుకోకూడదని నియమం పెట్టారు. ఇక కుడివైపు నిద్రపోవడం మంచిది కాదని.. ఎడమవైపు మాత్రమే నిద్రపోవాలని కూడా చెప్పారు. ఈరోజు ఎడమవైపు తిరిగి నిద్రపోవడం కలిగే ఆరోగ్య ప్రయోజనాలు గురించి తెలుసుకుందాం..

భోజనం చేసిన అనంతరం జీర్ణం చెయ్యటానికి జఠరాగ్ని యాక్టివేట్ అవుతుంది. మెదట మెదడు లోని రక్తం , తర్వాత ఇతర అవయవాల్లోని రక్తమంతా తిన్న ఆహారాన్ని పచనం చేయడానికి పొట్ట భాగానికి చేరుతుంది. అపుడు మెదడు విశ్రాంతిని కోరుకుంటుంది. అందువలన నిద్ర వస్తుంది. తగినంత నిద్ర విశ్రాంతి శరీరానికి మంచిది.

ఉదయం లేక మధ్యాహ్న భోజనం తర్వాత 30 నుండి 40 నిమిషాల వరకు ఖచ్చితంగా నిద్ర పోవలెను. ఏ కారణం చేతనైనా విశ్రాంతి తీసుకునే అవకాశం లేని వారు కనీసం 10 నిమిషాల పాటు వజ్రాసనం వేయాలి. ఇక రాత్రి భోజనం తర్వాత వెంటనే నిద్ర పోకూడదు. కనీసం రెండు గంటల గ్యాప్ ఇచ్చిన అనంతరం నిద్రపోవాలి. రాత్రి భోజనం చేసిన వెంటనే నిద్రపోతే డయాబెటీస్, హార్ట్ ఎటాక్ వంటి వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది.

పడుకునే విధానం: ఎడమ ప్రక్కకు తిరిగి , ఎడమ చెయ్యి తలకిందకు వచ్చే విధంగా పడుకొని విశ్రమించాలి . ఇలా నిద్రపోవడాన్ని వామ కుక్షి అవస్థలో విశ్రమించటం అంటారు. ఎవరైనా అలసటకు గురైనప్పుడు ఇలా ఎడమ వైపున తిరిగి పడుకుంటే అలసట తొలగి పోతుంది. మిగతా రోజంతా ఉత్సాహంగా పనులు చేసుకుంటారు.

ప్రయోజనాలు: గర్భిణీ స్త్రీలకు మంచి రక్త ప్రసరణ జరుగుతుంది. గర్భాశయంకు , కడుపులోని పిండానికి, మూత్ర పిండాలకు చక్కని రక్త ప్రసరణ జరుగును . వెన్ను నొప్పి , వీపు నొప్పుల నుండి ఉపశమనం కలుగుతుంది. భోజనం తర్వాత జరిగే జీర్ణక్రియలో సహాయ పడుతుంది . వీపు , మెడ నొప్పులున్నవారికీ ఉపశమనం ఇస్తుంది. శరీరంలో వున్న విష, వ్యర్ధ పదార్ధలని తొలగించే రసాయనాలకు తోడ్పడుతుంది . కాలేయం, మూత్ర పిండాలు సక్రమంగా పని చేస్తాయి . జీర్ణ ప్రక్రియ సక్రమంగా జరుగుతుంది. గుండెకు శ్రమ తగ్గి సక్రమంగా పని చేస్తుంది. ఉదయం అలసట లేకుండా ఉత్సాహంగా వుంటారు.





## డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యాలలో అత్యంత ప్రమాదకరమైనది ఏది..? మూడు వ్యాధుల లక్షణాలు, నివారణ చర్యలు

వర్షంలో దోమల వల్ల వచ్చే వ్యాధుల ప్రమాదం గణనీయంగా పెరుగుతుంది. భారీ వర్షాలు, నీరు నిలిచిపోవడం, వరదలు వంటి పరిస్థితులలో దోమలు వృద్ధి చెందడానికి అవకాశం ఉంటుంది. వర్షాకాలం, తరువాతి నెలల్లో డెంగ్యూ-మలేరియా..

వర్షంలో దోమల వల్ల వచ్చే వ్యాధుల ప్రమాదం గణనీయంగా పెరుగుతుంది. భారీ వర్షాలు, నీరు నిలిచిపోవడం, వరదలు వంటి పరిస్థితులలో దోమలు వృద్ధి చెందడానికి అవకాశం ఉంటుంది. వర్షాకాలం, తరువాతి నెలల్లో డెంగ్యూ-మలేరియా, చికున్‌గున్యా వంటి వ్యాధుల రోగులు పెద్ద సంఖ్యలో కనిపిస్తారు. ఇటీవలి నివేదిక ప్రకారం.. జూలై మొదటి 10 రోజులలో ఢిల్లీ-ఎన్‌సిఆర్‌లో డెంగ్యూ రోగుల సంఖ్య గణనీయంగా పెరిగింది. డెంగ్యూ-మలేరియా లేదా చికున్‌గున్యా చాలా ప్రమాదకరమైనవి. అలాగే ప్రతి సంవత్సరం వాటి కారణంగా చాలా మంది మరణిస్తున్నారు. అందుకే వాటిని నివారించడంపై దృష్టి పెట్టాలి. ఈ మూడు వ్యాధులను అర్థం చేసుకోవడం ద్వారా మాత్రమే వాటిని సమర్థవంతంగా నివారించవచ్చు. ఈ మూడింటికి తేడా ఏమిటో తెలుసుకుందాం..

డెంగ్యూ: డెంగ్యూ వైరస్ వల్ల వచ్చే వైరల్ ఇన్ఫెక్షన్. ఈ వైరస్ సోకిన దోమలు పగటిపూట ఎక్కువగా కుడతాయి. అందుకే ఫుల్ స్లీవ్ దుస్తులు ధరించాలని ప్రజలకు సూచిస్తున్నారు వైద్యులు. సాధారణ జ్వరం నుంచి అధికంగా వచ్చే అవకాశాలు. ఫ్లూ వంటి లక్షణాలతో పాటు కొన్ని సందర్భాలలో రక్తస్రావం, రక్తపోటు లెవల్స్ పడిపోవడం, మరణం కూడా సంభవించవచ్చు. డెంగ్యూ జ్వరం కారణంగా రక్తంలో ప్లేట్‌లెట్స్ వేగంగా తగ్గుతాయి. అతి పెద్ద విషయం ఏమిటంటే, వ్యాధి సోకిన వ్యక్తిని సంప్రదించడం వల్ల డెంగ్యూ జ్వరం రాదు. దీన్ని నివారించడానికి, దోమలను నివారించాలి.మలేరియా: డెంగ్యూ లాంటి మలేరియా కూడా ప్రమాదకరం. ఈ వ్యాధి పరాన్నజీవి వల్ల వస్తుంది. పరాన్నజీవి సోకిన దోమలు కుట్టడం వల్ల మలేరియా సోకుతుంది. మలేరియాలో, అధిక జ్వరం మరియు వణుకు ఇవ్వడం ద్వారా చలిగా అనిపిస్తుంది. మలేరియా కూడా తీవ్రంగా ఉంటుంది. దీని కారణంగా, ఊపిరితిత్తులలో ద్రవం పేరుకుపోతుంది, దీని కారణంగా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఉంటుంది. కొన్నిసార్లు మలేరియా కిడ్నీ-కాలేయం కూడా దెబ్బతింటుంది. అయితే, ఈ వ్యాధిని మందులతో నయం చేయవచ్చు.

**ఇవి కూడా చదవండి**

కారంతో కూడిన ఆహారం తిన్న తర్వాత కడుపు మంటగా ఉందా..? ఇలా చేయండి!

ఆ వయస్సు వారిని వేధిస్తున్న రుతుక్రమ సమస్య.. ఆయుర్వేద చిట్కాలతో దూరం కావాల్సిందే..!

ఈ నాలుగు డయాబెటిస్‌ను అదుపులో ఉంచుతాయి..? ఇవి రోజువారీ ఆహారంలో చేర్చుకోండి

చికున్‌గున్యా: చికున్‌గున్యా కూడా దోమల వల్ల వచ్చే వ్యాధి. ఇది చికున్‌గున్యా వైరస్ ద్వారా వ్యాపిస్తుంది. దీని మొదటి లక్షణాలు జ్వరం, చర్మంపై దద్దుర్లు. జ్వరం అకస్మాత్తుగా వస్తుంది. చాలా వేగంగా ఉంటుంది. దీంతో పాటు కీళ్ల నొప్పులు, తలనొప్పి, వికారం, వాంతులు వంటి సమస్యలు కూడా రావచ్చు. చికున్‌గున్యాకు నిర్దిష్ట యాంటీవైరల్ ఔషధం లేదు. దోమల వల్ల వచ్చే ఇతర వ్యాధుల మాదిరిగానే దీనిని చికిత్స చేస్తారు. చికున్‌గున్యా బారిన పడిన రోగులు పుష్కలంగా నీరు, ద్రవాన్ని తాగడం మంచిది.దోమల వల్ల వచ్చే వ్యాధులను నివారించే మార్గాలుఫుల్ స్లీవ్ దుస్తులు ధరించండి.రాత్రి పడుకునేటప్పుడు కిటికీలు, తలుపులు మూసి ఉంచండి.దోమతెర ఉపయోగించండి. దోమల కాయిల్స్‌ను నివారించండి.



## దేశంలో 10 కోట్లు దాటిన మధుమేహుల సంఖ్య..

# శరవేగంగా విస్తరిస్తున్న షుగర్ వ్యాధి

మధుమేహం..! ప్రపంచ సమాజాన్ని పట్టిపీడిస్తున్న వ్యాధి ఇది..! క్రమశిక్షణ తప్పిన ఆహారపు అలవాట్లు, శారీరక శ్రమ లేకపోవడం, మానసిక ఒత్తిళ్లతో మనుషులు ఈ వ్యాధిని కొనితెచ్చుకుంటున్నారు. ఈ వ్యాధి హఠాత్తుగా ప్రాణాలు తీయకపోయినా చెట్టుకు చెదలు పట్టినట్లుగా మనిషి ఒంట్లో చేరి.. ఏ మాత్రం నిర్లక్ష్యంగా ఉన్నా ఒక్కో అవయవాన్ని నిర్వీర్యం చేస్తూ చివరకు మరణానికి చేరువ చేస్తుంది..! అయితే, మన దేశంలో ఇది మరింత వేగంగా విస్తరిస్తున్నది..! కేవలం గత నాలుగేళ్లలోనే దేశంలో మధుమేహుల సంఖ్య 44 శాతం పెరిగిందని తాజా అధ్యయనంలో తేలింది




**13.6 కోట్ల మందిలో ప్రీడయాబెటిక్ లక్షణాలు**

దేశంలో మధుమేహం విస్తృతిపై (ఇండియన్ కౌన్సిల్ ఫర్ మెడికల్ రిసెర్చ్) చేసిన ఓ అధ్యయనం తాజాగా యూకేకు చెందిన మెడికల్ జర్నల్ లాన్‌సెట్‌లో ప్రచురితమైంది. ఆ అధ్యయనం ప్రకారం ప్రస్తుతం మన దేశంలో మధుమేహుల సంఖ్య 10 కోట్ల మార్కును దాటింది. 2019లో 7 కోట్లుగా ఉన్న ఆ సంఖ్య కేవలం నాలుగేండ్లలో 44 శాతం పెరిగింది. అంతేగాక ప్రస్తుతం దేశంలో ప్రీడయాబెటిక్స్ (త్వరలో మధుమేహం బారినపడే అవకాశం ఉన్నవాళ్లు) సంఖ్య కూడా భారీగా పెరిగిపోయింది. దేశవ్యాప్తంగా 13.60 కోట్ల మందిలో ప్రీడయాబెటిక్ లక్షణాలు ఉన్నాయి. అంటే దేశం మొత్తం జనాభాలో ప్రీడయాబెటిక్స్ సంఖ్య 15.3 శాతంగా ఉన్నది.

**గోవాలో ఎక్కువగా మధుమేహుల శాతం**

ఇక రాష్ట్రాల వారీగా చూస్తే గోవాలో డయాబెటిక్ రోగుల శాతం (26.4 శాతం) ఎక్కువగా ఉన్నది. పుదుచ్చేరి (26.3 శాతం), కేరళ (25.5 శాతం) ఆ తర్వాత వరుసగా రెండు, మూడు స్థానాల్లో ఉన్నాయి. ఇక దేశవ్యాప్తంగా చూస్తే దేశం మొత్తం జనాభాలో 11.4 శాతం మంది మధుమేహం వ్యాధిగ్రస్తులు ఉన్నారు. మధుమేహుల సంఖ్య తక్కువగా ఉన్న ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, బీహార్, అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రాలకు తాజా అధ్యయనం హెచ్చరికలు చేసింది. రాబోయే ఐదేళ్లలో ఆయా రాష్ట్రాల్లో షుగర్ రోగుల సంఖ్య శరవేగంగా పెరిగే అవకాశం ఉన్నదని హెచ్చరించింది.

**యూపీలో ప్రతి డయాబెటిక్ పేషెంట్‌కు నాలుగు ప్రీడయాబెటిక్ కేసులు**

ఇక గోవా, కేరళ, తమిళనాడు, చండీగఢ్‌లలో డయాబెటిస్ కేసులతో పోలిస్తే ప్రీడయాబెటిక్ కేసులు ఎక్కువగా ఉన్నాయి. పుదుచ్చేరి, ఢిల్లీల్లో డయాబెటిక్, ప్రిడయాబెటిక్ కేసులు సమంగా ఉన్నాయి. అయితే కొన్ని రాష్ట్రాల్లో డయాబెటిక్ రోగుల సంఖ్య తక్కువగా ఉన్నప్పటికీ, ప్రీడయాబెటిక్ కేసుల సంఖ్య చాలా ఎక్కువగా ఉన్నదని పరిశోధకులు తెలిపారు. ఉదాహరణకు ఉత్తరప్రదేశ్‌లో డయాబెటిక్ రోగుల సంఖ్య కేవలం 4.8 శాతంగా ఉన్నది. కానీ అక్కడి ప్రీడయాబెటిక్ కేసుల సంఖ్య మాత్రం 18 శాతానికి పైగా ఉన్నది. అంటే జాతీయ సగటు 15.3 శాతం కంటే ఇది చాలా ఎక్కువ. ఆ రాష్ట్రంలో ఒక్క డయాబెటిక్ పేషెంట్ ఉంటే.. నలుగురు ప్రీడయాబెటిక్స్ ఉన్నారన్నమాట. వీళ్లంతా డయాబెటిక్ రోగులుగా మారితే అత్యధిక షుగర్ రోగులు ఉన్న రాష్ట్రంగా యూపీ నిలుస్తుంది.

సిక్కింలో డయాబెటిక్స్, ప్రీడయాబెటిక్స్ రెండూ ఎక్కువే

మధ్యప్రదేశ్‌లో ప్రతి డయాబెటిక్ పేషెంట్‌కు ముగ్గురు ప్రీడయాబెటిక్ లక్షణాలు కలిగినవాళ్లు ఉన్నారు. సిక్కింలో డయాబెటిక్ రోగులు, ప్రీడయాబెటిక్స్ సంఖ్య రెండూ ఎక్కువగానే ఉన్నాయి. ప్రీడయాబెటిక్ అంటే శరీరంలో షుగర్ స్థాయిలు ఉండాల్సిన దానికంటే కాస్త ఎక్కువగా ఉంటాయి. కానీ టైప్-2 డయాబెటిక్‌గా పరిగణించాల్సినంత ఎక్కువగా ఉండవు. ఈ ప్రీడయాబెటిక్ లక్షణాలు ఉన్నవాళ్లు తమ జీవనశైలిని మార్చుకోకపోతే కొన్ని నెలల్లోనే డయాబెటిక్ రోగులుగా మారిపోవచ్చని, కొందరు ఆ తర్వాత కూడా ప్రీడయాబెటిక్స్‌గానే కొనసాగవచ్చని, మరికొందరు జీవనశైలిని మార్చుకుని, హెల్తీ డైట్, వ్యాయామాలతో ప్రీడయాబెటిక్ లక్షణాలను పోగొట్టుకోవచ్చని వైద్య నిపుణులు చెబుతున్నారు.

# ఆకర్ష ఆక్సిడెంట్లు!

మేడమ్! నాలో వయసుకు మించిన వృద్ధాప్య లక్షణాలు కనిపిస్తున్నాయి. ఫ్యామిలీ డాక్టర్‌ను సంప్రదిస్తే యాంటీ ఆక్సిడెంట్లు సిఫారసు చేశారు. అయితే, నాకో సందేహం. సౌందర్యానికి, యాంటీ ఆక్సిడెంట్లకు సంబంధం ఉన్నదా?

**ఓ పాఠకురాలు**

మీ డాక్టర్ సలహా సరైందే. వయసు పెరిగేకొద్దీ చర్మం నిగారింపును కోల్పోతుంది. నిస్తేజం అవుతుంది. ముడతలు వచ్చేస్తాయి. ఈ మార్పును ఎవరూ ఆపలేరు. కాకపోతే, తగిన జాగ్రత్తలతో ఆ తీవ్రతను తగ్గించవచ్చు, ఆ పరిణామాన్ని కొంత మేర వాయిదా వేయవచ్చు. ఈ ప్రయత్నంలో యాంటీ ఆక్సిడెంట్స్‌దే కీలక భూమిక. చర్మం బిగుతుగా ఉండేందుకు, కళగా కనిపించేందుకు, నునుపుదేలేందుకు.. యాంటీ ఆక్సిడెంట్ల సహకారం అవసరం.

విటమిన్-ఎ, సి, ఇలలో ఇవి లభిస్తాయి. టమాట, పాలకూర, అల్లం, గ్రీన్ టీ, పుచ్చకాయ, డార్క్ చాకొలెట్ మొదలైన వాటిలో కూడా యాంటీ ఆక్సిడెంట్స్ అపారంగా ఉంటాయి. ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు ఉన్నవారికి ఏ సప్లిమెంట్లతోనూ పెద్దగా పని ఉండకపోవచ్చు. అయినా అవసరం అనిపిస్తే వైద్య నిపుణులను సంప్రదించండి.

# బయోటిక్స్ అభయం

తిండి అరగడం కోసం, బలమైన రోగ నిరోధక వ్యవస్థ కోసం, నిలకడైన మూడ్ కోసం.. ఇంకా ఎన్నో ప్రయోజనాలు చేకూరాలంటే పొట్టకు మంచి చేసే పదార్థాల గురించి తెలుసుకోవాల్సిందే. పొట్ట లోపల ఉన్న మంచి బ్యాక్టీరియాను పెంపొందించడానికి మనం తీసుకునే ఆహారాన్ని ప్రీబయోటిక్ ఫుడ్ అంటారు. మొక్కల నుంచి లభించే ఫైబర్ పొట్టలో మంచి బ్యాక్టీరియాకు ఆహారాన్ని సమకూరుస్తుంది. అలా మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. ం

అరటిపండ్లు, ఉల్లిగడ్డలు, వెల్లుల్లి, జెరూసలేం ఆర్టిచోక్స్ (పొద్దు తిరుగుడు జాతికి చెందిన మొక్క), ఆస్పరాగస్ (తెలుగులో పిల్లితేగ అంటారు లిల్లీ జాతికి చెందింది), ఆపిల్, డాండీలియన్ గ్రీన్స్, ఓట్స్ మంచి ప్రీబయోటిక్ పదార్థాలు.

**ప్రొబయోటిక్స్..**

మన ఆహారంలోని కొన్ని రకాల సజీవ బ్యాక్టీరియా పొట్టలోకి వెళ్లి అక్కడున్న మంచి బ్యాక్టీరియాను కోట్లాదిగా పెంచుతుంది. ఇలాంటి పదార్థాలనే ప్రొబయోటిక్స్ అంటారు. పెరుగు, యోగర్ట్ లాంటివి పొట్టకు మేలుచేసే ప్రొబయోటిక్స్.

**పోస్ట్‌బయోటిక్స్...**

ప్రీబయోటిక్ పదార్థాల మీద ఆధారపడి ప్రొబయోటిక్స్ అభివృద్ధి చెందుతాయి. ఈ రెండిటి కలయిక వల్ల ఏర్పడే ఉప ఉత్పత్తులే పోస్ట్‌బయోటిక్స్. ఇవి పొట్టలో మంచి బ్యాక్టీరియాను పెంచుతాయి. హానికరమైన బ్యాక్టీరియా పెరుగుదలను నెమ్మదింపజేస్తాయి. దీనికోసం ప్రీబయోటిక్స్, ప్రొబయోటిక్స్ ఆహార పదార్థాలు రెండిటిని వేరువేరుగా తీసుకోవాలి.

**సింబయోటిక్స్..**

పొట్ట ఆరోగ్యం కోసం ఇచ్చే సప్లిమెంట్లలో ఈ పదం కనిపిస్తుంది. ఇది ప్రీబయోటిక్స్, ప్రొబయోటిక్స్ మిశ్రమం. అయితే ఈ రెండు సమృద్ధిగా ఉండే ఆహార పదార్థాలు తినడం కంటే, వీటి మిశ్రమాన్ని ఒకేసారి తీసుకోవడం ప్రభావవంతంగా ఉంటుందా? అనేదానిపై పరిశోధనలు స్పష్టతను ఇవ్వలేదు. కాబట్టి, సింబయోటిక్ సప్లిమెంట్లు వాడే విషయంలో డాక్టర్ సలహా తప్పనిసరి.



# మహేంద్రజాలం టక్కుటమారం



**రత్నాకర నగర మహారాజు చనిపోగా.. శరభుడు అనే వ్యక్తి ఆ రాజు దేహంలోకి పరకాయ ప్రవేశం చేశాడు. అతణ్ని వంచించడానికి ఇంద్రజాల విద్య తెలిసిన భద్రుణ్ని ఆశ్రయించింది యువరాణి కాంతిసేన. దాంతో రాజు దేహాన్ని విడిచి శరభుడు వేరొక యువకుడి దేహంలోకి మారిపోయాడు.రత్నాకర నగరానికి రాణిగా కాంతిసేన పట్టాభిషిక్తురాలైంది. అప్పటివరకూ చెలికత్తెగా ఉన్న కేసరిణి.. మంత్రిమండలిలో చోటు సంపాదించింది. మహారాజు మరణ రహస్యాన్ని తన ఇంద్రజాల విద్యతో ఛేదించిపెట్టాడు భద్రుడు. పరకాయ ప్రవేశంతో తమ రాజ్యంలో అలజడికి కారణమయ్యాడు శరభుడు. ఆ తరువాత శాలివాహనుడనే యువకుడి దేహంలోకి మారాడు. వాళ్లిద్దరినీ అడ్డు తొలగించుకోవాలని, వారి విద్యలను తాను సంగ్రహించాలని కాంతిసేన నిర్ణయించుకుంది. కానీ, ఆమె ప్రయత్నంలో శంతనుడు.. పాపం ఒక పావులా మారాడు. భద్రుడితో శంతనుడికి ముందునుంచీ స్నేహం ఉంది. ఇప్పుడు కొత్తగా శాలివాహనుడితో కూడా స్నేహం మొదలుపెట్టాడు. ఇద్దరికీ కాంతిసేనపై మోజుంది. వాళ్లిద్దరినీ ఆమెతో కలిపేందుకు కేసరిణితోపాటు శంతనుడు కూడా సహకరించాడు.**

కాంతిసేన వాళ్లిద్దరినీ వరించినట్లే కనిపించింది. అయితే ముందుగా ఒక షరతు పెట్టింది. దానిప్రకారం వాళ్లు తమ విద్యలను ఆమెకు ధారపోయాలి. ఆమె షరతు విని భద్రుడు, శరభుడు కూడా ముందుగా కలవరపడ్డారు. ఆ విద్యలు ఒకసారి వేరొకరికి ఇచ్చేస్తే.. ఇక తమకు ఉపకరించవు. అయినా కాంతిసేనను పెళ్లాడాలనే కోరికతో.. భద్రుడు తన ఇంద్రజాల విద్యను, శరభుడు పరకాయ ప్రవేశ విద్యను కాంతిసేనకు ధారపోసేశారు.మరునాడే పెళ్లిముహూర్తం పెట్టిస్తానని, ఇద్దరికీ వేర్వేరుగా మాటిచ్చిన కాంతిసేన.. వాళ్లకు ద్వీపాంతరవాస శిక్ష విధించింది.

వాళ్లిద్దరితోపాటుగా అనుకోకుండా శంతనుడు కూడా నౌకలో ఎక్కాల్సి వచ్చింది.నడిమంతరంగా వచ్చిన విద్యలు రెండూ వచ్చినట్టే పోయాయని శరభుడు, భద్రుడు విచారించారు. దుష్టులతో సహవాసం చేసినందుకు తగిన ఫలితం లభించిందని శంతనుడు బాధపడ్డాడు.

ఆ నౌక కుశద్వీపంలో ఆగింది. అక్కడ దిగగానే నరమాంస భక్షకులు వారిని చుట్టుముట్టారు. ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ముగ్గురూ పరుగులు మొదలుపెట్టారు. వాళ్ల అదృష్టం బాగుండి.. సమయానికి ఆ ద్వీపాన్ని ఏలే కుశధ్వజుడనే రాజు అక్కడికి వేటకు వచ్చాడు. వీళ్లను రక్షించి, కోటకు తీసుకువెళ్లాడు.తన కొడుకైన వీరసేనుణ్ని పిలిచి%ో% "పుత్రా! వీళ్లు ముగ్గురూ జంబూద్వీపం నుంచి వచ్చారు. ఒక మోసగత్తె వల్ల తమ ఇంద్రజాల, పరకాయ ప్రవేశ విద్యలను పోగొట్టుకున్నారు. నువ్వు మహేంద్రజాల విద్యా నిపుణుడివి కదా! వీళ్లకు తగిన న్యాయం చేయగలవా?!" అన్నాడు.

వీరసేనుడు అంగీకరించాడు. ముగ్గురినీ వెంటబెట్టుకుని, రత్నాకర నగరానికి చేరుకున్నాడు. తన మహేంద్రజాల విద్యతో ఒక ఉద్యానవనం కల్పించుకుని, దానిలో మహేంద్ర భవనం నిర్మించాడు. నగరంలో విశేషాలు తెలుసుకురమ్మని కొందరు సేవకులను పంపాడు. భద్రుడు, శరభుడు, శంతనుడు ముగ్గురూ కూడా యోగుల్లా గడ్డాలు పెంచి, ఉద్యానంలో తపస్సు చేసుకుంటున్నట్లు నటించసాగారు.

నగరి వెలుపల కొత్తగా ఉద్యానం వెలిసినట్లు చారుల వల్ల కాంతిసేనకు తెలిసింది. తన ప్రియసఖురాలైన కేసరిణిని పిలిచి, విశేషాలు తెలుసుకుని రమ్మని పంపింది. కేసరిణి వస్తూనే యోగుల వేషాల్లో ఉన్న ముగ్గురినీ గుర్తుపట్టింది. వాళ్లను మాటల్లో పెట్టి, మాయచేసి.. వచ్చినవాడు వీరసేనుడని, మహేంద్రజాల విద్యా నిపుణుడని తెలుసుకున్నది. తిన్నగా వీరసేనుని వద్దకు వెళ్లి, తాను మహారాణి కాంతిసేన పంపగా వచ్చానని చెప్పి.. కొన్ని కానుకలు సమర్పించింది.

వీరసేనుడు వాటిని అంగీకరించకుండా.. "మీరు బ్రాహ్మణ ధనాన్ని అపహరించారు. మీవంటి పాతకుల పూజ మేము అంగీకరించం. వాళ్ల సొత్తు వాళ్లకిచ్చి వేయండి. లేదంటే బలాబలాలు చూసుకుందామని మీ రాణికి నా మాటగా చెప్పు" అన్నాడు.అప్పుడు కేసరిణి యుక్తిగా.. "మీరు ఒకవైపు వాదనే విని తీర్పు చెబుతున్నారు. మా కాంతిసేన చక్కనిది. స్త్రీలలో రత్నం వంటిది. రత్నం నిజానికి మీవంటి రాజుల వద్ద ఉండాలి. వాళ్లు ముగ్గురూ గులకరాళ్ల వంటివాళ్లు. తమ విద్యలను ఎరవేసి, తన రాజ్యాన్ని కాజేయాలని చూశారు. అందుకే తగిన రీతిగా దండించింది. మీరొక్కసారి ఆమెను చూడండి. ఆమె పుణ్యం ఫలిస్తే మీరే ఆమెకు తగిన భర్త కాగలరు" అంటూ అతనికి ప్రీతి కలిగేలా మాట్లాడింది.

**అప్పటికి వీరసేనుడు ఏ సమాధానమూ చెప్పలేదు.**

మరునాడు కాంతిసేన సఖులతో కలిసి వీరసేనుడు నిర్మించుకున్న భవంతికి సమీపంలో ఒక ఉద్యానవనం కల్పించి, దానిలో విహరించ సాగింది. దానిని ఇంద్రజాలంగా గ్రహించిన వీరసేనుడు, తన మహేంద్రజాల విద్యతో.. జంఝామారుతం చెలరేగేలా చేశాడు. ఉరుములు, మెరుపులు, పిడుగులతో కుండపోతగా వర్షం కురిపించాడు. ఒక్క ముహూర్తకాలంలో కాంతిసేన నిర్మించిన ఉద్యానవనం నాశనం అయిపోయింది.అది చూసిన కాంతిసేన ఈసారి.. అనేక క్రూరమృగాలతో నిండిన అడివిని సృష్టి చేసింది. దానిని చూసిన శరభుడు మొదలైన వారంతా హాహాకారాలు చేశారు.

"భయపడకండి" అని వారితో చెబుతూ.. ఆ మృగాలను వేటాడే జంతువులను సృష్టించాడు వీరసేనుడు. చూస్తుండగానే కాంతిసేన పుట్టించిన జంతువులన్నీ మాయం అయ్యాయి. అప్పుడు కాంతిసేన.. 'అయ్యయ్యో! చూసేవారిని కనీసం ఒక్కరోజుపాటు మాయలో ముంచెత్తే నా ఇంద్రజాలం పనిచేయకుండా పోయిందే?! అతడు సృష్టించిన వనం, జంతువులు చెక్కుచెదరకుండా ఉన్నాయి. నేను చేసినవేమో ధ్వంసమైపోయాయి. ఈ మహేంద్రజాలాన్ని జయించడం శక్యం కాకుండా ఉంది' అని చాలాసేపు ఆలోచించుకుంది.

చివరికి వీరసేనునిలో మదన వికారాన్ని కలిగించేలా కొన్ని మాయలు కల్పించింది. ఎంత వారలైనా కాంతదాసులే కదా! ఆమె రూపురేఖా విలాసాలకు, కురిపించిన హొయలకు వీరసేనునికి దిమ్మతిరిగి పోయింది. అలా అతని మతిచెడగొట్టి, కాంతిసేన తన మందిరానికి తరలి వెళ్లిపోయింది. ఆ రాత్రంతా వీరసేనుడు చెప్పలేని తాపాన్ని అనుభవించాడు. అతనికి ఉపశమనాన్ని అనుగ్రహించే దేవతలా కేసరిణి దిగివచ్చింది.

"ఆర్యా! మీ మహేంద్రజాల విద్యముందు మా మహారాణి విద్యలు ఎందుకూ కొరగావు. తనను గెలిచినట్లే భావించమని, తనను చేపట్టమని మీకు విన్నవిస్తున్నది" అని సందేశం వినిపించింది.

వీరసేనుడు పూర్తిగా కాంతిసేన విసిరిన వలలో చిక్కుకుపోయాడు. ఆమెను చేపట్టడానికి నిశ్చయించుకున్నాడు. ఆనాటి సాయంత్రమే అచ్చంగా తన రూపంలోనే ఉండే ఒక మాయా సుందరిని సృష్టించి.. ఉద్యానానికి పంపింది కాంతిసేన. ఇంద్రజాలానికి, నిజానికి తేడా గుర్తుపట్టలేనంత మోహంలో మునిగిపోయి ఉన్నాడు వీరసేనుడు. కేసరిణి మధ్యవర్తిగా ఉండి.. వారిద్దరికీ గాంధర్వ వివాహం జరిపించింది. పుష్పశయ్య అమరించి, ఏకాంతం కల్పించి వారిమధ్య నుంచి తొలగిపోయింది. వీరసేనుడు కోరికతో ముందడుగు వేసే సమయంలో.. మాయా యువతి మంచం దిగి, దూరంగా నిలబడింది.

"సుందరీ! మనకు కొదవేమున్నది?! వెనుదీయడం దేనికి? నీ కోరిక ఏమిటో చెప్పు" అన్నాడు వీరసేనుడు.

అప్పుడా సుందరి.. "నవమన్మథా! నీకు నిజంగా నెరవేర్చే ఉద్దేశం ఉందో లేదో తెలియకుండా.. నా మనసులోని కోరిక బయటికి చెప్పుకొని నేను పలచన కావడం ఎందుకు?" అన్నది వయ్యారాలు పోతూ.

ఆమె కనుసైగలు అతనిలో సెగలు రేపాయి.

"ఆహా సుందరీ! నేనాగలేను. నిన్నిప్పుడే ధర్మపత్నిగా స్వీకరించాను కదా! నావద్ద ఉన్నది ఏదైనా సరే నీదే. ఇది ముమ్మాటికీ నిజం" అన్నాడు వేగిరపడుతూ. "మీ మహేంద్రజాల విద్య నాకు అనుగ్రహించండి" అని కోరింది మాయా యువతి."అంతేనా.. ఇంత చిన్న కోరిక కోరడానికి సంశయం ఎందుకు? పోయి నీళ్లు తెచ్చుకో. ఇప్పుడే నీకు విద్య ధారపోస్తాను" అన్నాడు వీరసేనుడు ఏమీ ఆలోచించకుండా.

నీరు తెచ్చే నెపంతో మాయా యువతి వెళ్లింది. ఈసారి స్వయంగా కాంతిసేనే వచ్చింది. మహేంద్రజాల విద్యను స్వీకరించింది. అక్కడితో తన ఇంద్రజాలాన్ని ఉపసంహరించింది. వీరసేనుడు తెలతెలబోతుండగా.. అతనికి సాయం చేయడానికి వచ్చిన ముగ్గురితోపాటు చెరసాలలోకి తోయించింది.

"ఒక్క ఆడదాని చేతిలో నలుగురం మోసపోయాం. మన తెలివితేటలు, నేర్చిన విద్యలు ఎందుకూ పనికిరాకుండా పోయాయి" అని భద్రుడు వాపోయాడు.

వీరసేనుడిలో ఇంకా ఆశ చావలేదు. "మిత్రమా! ఎలాగోలా ఈ ఖైదు నుంచి తప్పించుకుపోయే మార్గం వెతికిపట్టుకుందాం. గజదొంగలైన నా మిత్రులు ఇద్దరున్నారు. వాళ్లకు టక్కు %--% టమార విద్యలు తెలుసు. వారిముందు కాంతిసేన ఎందుకూ కొరగాదు. చూస్తుండండి.. ఎలాగైనా వాళ్లను తీసుకొచ్చి, దీనికి ప్రతిక్రియ చేసి తీరతాను" అని ప్రతిజ్ఞ చేశాడు.

కొంతకాలం గడిచింది. కాంతిసేన తండ్రి సంవత్సరీకాలు వచ్చాయి. ఆ సందర్భంలో మహారాణి కొందరు ఖైదీలకు క్షమాభిక్ష పెట్టింది. కారాగార అధికారులు పొరపాటుగా వీరసేనుడిని, మిగిలిన ముగ్గురినీ కూడా విడిచి పెట్టేశారు. ఒక్కక్షణం కూడా ఆలస్యం చేయకుండా వాళ్లు ముగ్గురూ రత్నాకర నగరాన్ని దాటి వెళ్లిపోయారు. వీరసేనుడి సొంత ఊరైన కుశద్వీపాన్ని చేరుకున్నారు. వీరసేనుడు తన మిత్రులైన దొంగలిద్దరినీ రప్పించాడు.

"టక్కరీ! టమారీ! మీరు నాకో ఉపకారం చేయాలి. ఇంద్రజాల విద్యలు నేర్చిన ఒక ఆడది మమ్మల్ని అవమానించింది. మీరెలాగైనా ఆమెను ఎత్తుకు రావాలి. మీ విద్యలు ఎదురులేనివి. ప్రాకారాలు, గోపురాలు, గోడలు, తలుపులు ఏవీ మీ గమనానికి అడ్డం పడవు కదా.. మీరు తలుచుకున్న చోటుకు ఏ ఆటంకమూ లేకుండా వెళ్లిపోగలరు కదా!" అని కోరాడు.

"రాజమిత్రమా! మీ కోరిక నెరవేర్చడం మా తక్షణ కర్తవ్యం" అంటూ వాళ్లిద్దరూ అప్పుడే బయల్దేరారు.

మాయారూపులై మూసి ఉన్న తలుపుల నుంచి, రాతికట్టడాలలో నుంచి కూడా తేలికగా నడుచుకుంటూ.. రాజమందిరంలో ప్రవేశించారు వాళ్లిద్దరూ. అంతఃపురంలో కలకలం రేకెత్తించారు. అంతఃపుర స్త్రీలను భయపెట్టారు. చివరికి కాంతిసేనను చేజిక్కించుకుని, ఆమెతో సహా.. రాజభటుల చేతికి చిక్కకుండా కోట దాటిపోయారు. అతివేగంగా ప్రయాణించి కుశద్వీపం చేరుకుని, వీరసేనుని ముందు ఆమెను నిలబెట్టారు.

ఆమెను చూసి.. "కాంతిసేనను తెమ్మంటే పరిచారికను తెచ్చారేమిటిరా?!" అని వీరసేనుడు విసుక్కున్నాడు."ఈమే ముందుకొచ్చి 'నేనే కాంతిసేనను!' అంటే.. సరిగ్గా విచారించకుండానే తీసుకొచ్చాం. మొత్తంమీద అదెవరో కానీ జిత్తులమారిలా ఉంది. పోనివ్వండి యువరాజా! మరోసారి రత్నాకర నగరానికి వెళ్తాం. మీరు గుర్తులు చెప్పండి.. కాంతిసేనను తప్పకుండా తీసుకువస్తాం" అని టక్కరి, టమారి ప్రతిజ్ఞ చేసి వెళ్లిపోయారు.

ఈసారి వాళ్లిద్దరూ సరైన జాగ్రత్తలు తీసుకున్నారు. కాంతిసేనను పట్టుకుని బంధించి, కోట దాటించారు. అడవి మార్గం గుండా ఆమెతో కలిసి ప్రయాణించ సాగారు. మార్గమధ్యంలో ఒకచోట కాంతిసేన కుప్పకూలిపోయింది. ఆమె శరీరం చల్లబడి, ముఖం వివర్ణమైపోయింది. దేహంలో ప్రాణం పోయింది.'ఇప్పుడేం చేయాలి? ఈ శవాన్ని తీసుకుపోయి యువరాజు ముందుంచాలా?! దీనినిక్కడే పారేసి పోవాలా?!'.. అని తర్కించుకోసాగారు టక్కరి, టమారి.అంతలో వాళ్లను అనుసరిస్తూ వచ్చిన కేసరిణి.. "అయ్యా! ఈమె మా మహారాణి. అయిందేదో అయిపోయింది. మీరీ శవాన్ని అప్పగిస్తే, ఉత్తరక్రియలు నిర్వహించుకుంటాం" అని బతిమాలింది.

టక్కరి, టమారి అంగీకరించారు. ఉత్త చేతులతో వెళ్లి, వీరసేనుడి ముందు నిలబడ్డారు."మీరిద్దరూ మరోసారి మోసపోయారు" అన్నాడు వీరసేనుడు నిర్వేదంతో. "అదేమిటి యువరాజా! భయం వల్ల ఆమె చనిపోవడం మేం కళ్లారా చూశాం" అన్నారు టక్కరి, టమారి."కాదు.. ఆమె పరకాయ విద్యలో ప్రవీణురాలు. బహుశా మీరు చూసిన సమయంలో ఏదో దేహాన్ని ఆశ్రయించి చనిపోయినట్లు నాటకం ఆడి ఉంటుంది. కావాలంటే మీరు మళ్లీ వెళ్లి చూడండి. ఆమె బతికే ఉంటుంది" అని చెప్పాడు. "అదే నిజమైతే.. ఈసారి ఆమె మానుంచి తప్పించుకోలేదు" అని హుంకరించారు టక్కరి, టమారి.

# చెంబులకొద్దీ నీళ్లు ముంచి ఇస్తుంటే.. బడికి పోయినా బాగుండె అని అనిపించింది!

**'బడి ఎగ్గొట్టడానికి ఏం కారణం దొరుకుతుందా!?' అని ఎదురు చూసే నాకు.. గొప్ప అవకాశం లభించింది. ఆ రోజు ఉదయాన్నే.. "ఇవాళ్ల మనింటికి శానమంది పట్వారీలు వొస్తరు. మరి ఇక్కడ్నే తింటరు గావొచ్చు!" అంటూ నాన్న.. అమ్మకు ఓ హింట్ ఇవ్వడం నా చెవిన పడింది. ఇక అంతే! వాన వచ్చేముందు ఆకాశం మబ్బులు కమ్మి, ఎక్కడినుంచో చల్లగాలిని పంపి సంకేతం ఇచ్చినట్లుగా.. మనమూ సిగ్నల్ ఇవ్వాలిగా మరి! పొద్దున్నే నాన్న దగ్గరికి వెళ్లి.. "నాన్నా! నాకు కడుపు నొస్తుంది కొంచెం!" అన్నాను మొహం కాస్త బాధగా పెట్టి. "కొంచెం ఆగినాక అది ఎక్వ అయ్యే అవకాశం కూడా ఉండొచ్చు!".. నవ్వుతూ అన్నది అటుగా వచ్చిన అమ్మ. నాన్న దానికి ఏ మాత్రం స్పందించకుండా, నా పొట్టను మృదువుగా నిమిరి (చిన్నపిల్లల్ని నాన్న అలాగే గారాబం చేసేవాడు).. "బుజ్జీస్! రాత్రి ఏం తిన్నవ్?" అని అడిగాడు. నాకేం గుర్తు లేదు. తిండికి కడుపు నొప్పికి సంబంధం ఉంటుందనే సత్యం, దాని ఆధారంగా నిజనిర్ధారణ చేస్తారనే లౌక్యం.. రెండూ తెలియని అయిదేళ్ల వయసు.**

సరే, ఎలాగైతేనేం.. మొత్తానికి బడి ఎగ్గొట్టాను. పదకొండింటికల్లా ఒకరి వెనుక ఒకరు దాదాపుగా ఇరవైమంది దాకా వచ్చారు. వాళ్లంతా చుట్టుపక్కల ఊర్లనుంచి వచ్చారు. పైగా అప్పట్లో భోజన వసతి కల్పించే హొటళ్లు లేవు. కాబట్టి, వాళ్లు మా ఇంట్లోనే భోంచేస్తారని తెలిసి లోపల్లోపల సంతోషం వేసింది.నాన్న.. వాళ్లు తెచ్చిన దఫ్తరాలు (ఫైల్స్ అనుకుంటా) చూస్తున్నాడు. అమ్మ లోపల వంట చేస్తున్నది. ఒకళ్లిద్దరు ఇంటిముందు వేపచెట్టు కిందా, ఇంటి పక్కన చింతచెట్టు కిందా మాట్లాడుకుంటున్నారు.

ఇంతలో నీళ్లకుండకు బట్టలు తొడిగినట్టున్న ఒకాయన నన్ను చూసి.. "పాపా! అమ్మను కొన్ని మంచినీళ్లు ఇయ్యమని చెప్తవా?!" అనడిగాడు. "ఓ!" అని లోపలికి తుర్రుమన్నాను. నానమ్మ స్నానం చేస్తున్నది. అమ్మ వంటపనిలో తలమునకలై ఉంది. నాకు జాలేసింది. అయినా ఈ పొగ గొట్టాలకు, నీళ్ల కుండలకు అమ్మ నీళ్లివ్వడం ఎందుకు? అనిపించింది. పైగా నేను బడి ఎగ్గొట్టి ఇంట్లో ఉన్నాను. కనుక నీళ్లయినా ఇవ్వడం నా గురుతర బాధ్యత అనుకున్నాను. "అమ్మా! వాండ్లకు మంచినీళ్లట!" అన్నాను. ఎవరూ లేకపోవడం చూసి.. "అయ్యో! నేను మడిగట్టుకొని ఉన్ననే! సరే.. అక్కడ నీళ్లకుండ ఉన్నది. అక్కడ్నే చెంబు ఉన్నది. సగం సగం ముంచి.. గ్లాసులల్ల పోసిస్తవా బిడ్డా!" అన్నది అమ్మ. అమ్మ మాట నెరవేర్చే పనిలో నీళ్లు ముంచి మోసుకెళ్లి ఇచ్చాను. "రెండు జాంబులు తీస్కరాపో!" అన్నాడొకాయన. వెళ్లి రెండు స్టీల్ గ్లాసులు తెచ్చాను. అది మొదలు.. నేను చెంబుల కొద్దీ నీళ్లు ముంచి అక్కడిదాకా వెళ్లడం, వాళ్లు గుటకాయ స్వాహా చేసి ఇవ్వడం. మళ్లీ వెళ్లడం! ఇవ్వడం! 'అయ్యో! బడికి పోయినా బాగుండె' అని మొదటిసారి అనుకున్నాను. చివరికి నీళ్లు మోసీ మోసీ నా కాళ్లు నొప్పి పుట్టినాయి. దాహం వేస్తుంది. నాన్నేమో నా వైపు చూట్టం లేదు. ఆఖరికి ఇక దప్పికి ఆగలేక ఓ గుంజకు చేరగిలబడి.. గ్లాసు తెచ్చుకునే ఓపిక కూడా లేక ఆ చెంబునే నోట్లో కుచ్చుకుని నీళ్లు గటగటా తాగాను. ఒకాయన చూడనే చూశాడు. "అయ్యో! చెంబు ఎంగిలి జేసినావే పిల్లా!" అని ఘోర అపరాధం జరిగినట్టు ఫీల్ అయ్యాడు.మల్లెపువ్వులాగా తెల్లని బట్టలేసుకున్న ఇంకొకాయన.. "శభాష్ బేటీ! మంచి పని జేసినవ్! అయినా అయిదేండ్ల చిన్నపిల్లతోటి మంచినీళ్లు తెప్పిచ్చుడు మనదే తప్పు!" అన్నాడు. నాకాయన బాగా నచ్చాడు. ఇంతలో నాన్న చూసి.. నా దగ్గర ఉన్న చెంబు తీసుకుని పక్కన పెట్టి, వేరే చెంబుతో వాళ్లకు నీళ్లు అందించాడు. ఇంతకీ అప్పుడు అందరూ మంచినీళ్లను గ్లాసు పైకిఎత్తి తాగేవారు తప్ప.. నోట్లోకి కుచ్చుకుని తాగేవారు కాదు. అది పెద్ద తప్పు అన్నమాట. మా ఇంటికి అప్పుడప్పుడూ గిర్దావర్లు వచ్చేవారు. వాళ్లకు కూడా తెగ మర్యాద చేసేవాడు నాన్న. అందులో ఒకాయన రహమాన్ సాబ్. ఈయనకు నిలువ పచ్చళ్లూ, రోటి పచ్చళ్లూ, పులిహోరా, పప్పుచారు లాంటివి చాలా ఇష్టం. ఎప్పుడు వచ్చినా మా ఇంట్లో ఇష్టంగా భోజనం



చేసేవాడు. మా నాన్న దగ్గరుండి ఆయనకు వడ్డన చేస్తుంటే.. "ఎందుకు గా తురకాయనకు నువ్వు ఒడ్డిచ్చుడు?! అన్ని అక్కడ పెడ్తె ఆయనే తింటడు గదా!?" అనేది నానమ్మ. నాన్నమాత్రం.. "గట్లుంటదా?! ఇంటికి ఒచ్చిన అతిథికి మర్యాద చేయొద్దా?!" అనేవాడు.

ఓసారి ఆయన మా ఇంటికి వచ్చి కుర్చీలో కూర్చున్నాడు. నాన్న ఎందుకో లోపలికి వెళ్లాడు. అటుగా వెళ్లిన నన్ను ఆయన దగ్గరికి రమ్మని పిలిచాడు. నేను అనుకోకుండా వెంటనే.. "వెవ్వెవ్వె!" అంటూ వెక్కిరించి, లోపలికి పరిగెత్తాను. నాన్న బయటికి వెళ్లాక ఆయన చెబుతాడేమోనని చాటుగా నిలబడి చూశాను. ఆయన నాన్నతో ఏమీ చెప్పలేదు. నాన్న లోపలికి వెళ్లగానే ఆయన మళ్లీ నా వైపు నవ్వుతూ చూశాడు. నేను మళ్లీ.. "వెవ్వెవ్వె!" అన్నాను. ఇలా ఎందుకో గానీ, ఆయన ఎప్పుడు ఇంటికి వచ్చినా.. నాకు కనిపిస్తే అలాగే వెక్కిరించేదాన్ని. ఒకసారి నాన్న చూసి నన్ను గట్టిగా మందలించాడు. "మాఫ్ కీజియే సాబ్! ఛోటీ బచ్చీ హైనా! కుచ్ నై జాన్తీ! గలత్ హో గయా!" అన్నాడు ఆయనతో. "ఫర్వానై! ఇస్‌మే గలత్ క్యాహై? బచ్చీ హై" అన్నాడు రహమాన్ సాబ్ నవ్వుతూ. అమ్మ లోపలికి పిలిచి నాకు క్లాసు పీకింది. ఆ తరువాత ఆయనెప్పుడు వచ్చినా.. నాకు కొన్ని చాక్లెట్లు ఇచ్చి, నాతో కబుర్లు చెప్పించుకునేవాడు.

చాలా ఏళ్ల తరువాత నేను బ్యాంక్‌లో సీఆర్ఓగా పనిచేస్తున్నప్పుడు.. ఏదో అకౌంట్స్ పని మీద వరంగల్ కలెక్టర్ ఆఫీస్‌కు వెళ్లాను. కలెక్టర్ గారిని కలిశాక, డీఆర్వో ఛాంబర్‌కు వెళ్లాను. ఆయనతో మాట్లాడుతుంటే, అక్కడే ఓ కుర్చీలో కూర్చున్నాయన నా వైపు తిరిగి.. "ఇప్పుడు కూడా అందర్నీ వెక్కిరిస్తున్నావా బేటీ!" అన్నాడు. 'ఈయనెవరు ఇలా అంటున్నాడు?' అనుకుని చూస్తే.. ఆయన రహమాన్ సాబ్!! "నువ్వు బ్యాంక్ ఆఫీసర్ అయినావంటే శానా సంతోషంగ ఉన్నది. పట్వారి సాబ్ ఎట్లున్నరు?!" అని అడిగారు. ఏమీ అర్థం కాకచూస్తున్న డీఆర్వో గారికి చెప్పారు.. "ఈమె చిన్నప్పుడు నన్ను బాగా వెక్కిరించేది. అఫ్‌కోర్స్ తనకప్పుడు ఐదారేళ్లు ఉంటాయి అంతే!" అని.

రహమాన్‌గారు డీఆర్వోగా చేసి రిటైర్ అయ్యారనీ, ఏదో పెన్షన్ పనిమీద వచ్చారనీ తెల్సింది. డీఆర్వో గారు మా ఇద్దరికీ కాఫీ తెప్పించారు. ఇంటికొచ్చాక నాన్నకు చెబితే.. ఎంత సంతోషించాడో! నిజంగా ఈ ప్రపంచం ఎంత పెద్దదో.. అంత చిన్నది కదా!

# పాతాళ గుహ

**ఆబాలగోపాలాన్నీ అలరించిన కాశీమజిలీ కథలను.. 1930వ దశకంలో మధిర సుబ్బన్న దీక్షితులు రచించారు. మణిసిద్ధుడనే యతి కాలినడకన కాశీయాత్ర చేస్తూ.. తన వద్దనున్న మణి సహాయంతో, దారిమధ్యలో అనేక దేశాల విశేషాలు తెలుసుకుని.. గోపాలకుడితో చెప్పిన కథలే ఈ కాశీమజిలీలు. 12 సంపుటాలుగా వచ్చిన ఈ కథల్లో.. ప్రస్తుతం మీరు చదవబోతున్నది 10వ భాగంలోని కథ.కన్యాకుబ్జాన్ని తాళధ్వజుడు అనే రాజు పాలిస్తున్నాడు. అతనికి అనేకమంది కుమారులు ఉన్నారు. వారిలో పెద్దవాడి పేరు వీరవర్మ, రెండోవాడు సుధన్వుడు. పదహారేళ్ల వయసువాడైన వీరవర్మ.. ఒకనాడు తమ్ముడితో కలిసి తండ్రిని చూడటానికి వచ్చాడు.**

"తండ్రీ! నేనిప్పుడు ధనుర్వేదమంతా చదివాను. దాని ఫలం ఎలా ఉంటుందో తెలుసుకోవడానికి దిగ్విజయ యాత్ర చేయాలని అభిలాష కలిగింది. అందుకు మీ అనుమతి కోరుతున్నాను" అని అడిగాడు.

కుమారుని కోరిక విని, వారి తల్లి తల్లడిల్లింది.

"కుమారా! యువరాజుగా పట్టభద్రుడివై ఇంటి వద్దనే సుఖంగా ఉండకుండా.. ఇలా అందరితోనూ కయ్యానికి కాలుదువ్వడం ఎందుకు? దిగ్విజయ యాత్ర అంటే మాటలా!? మహాశూరులతో పోరు చేయాల్సి వస్తుంది. శత్రువులకు జాలి ఉండదు. అయినా జయాపజయాలు దైవాయత్తాలు! బాబూ! యుద్ధానికి పోవద్దు" అని నచ్చజెప్పబోయింది. కానీ, తాళధ్వజుడు కానీ, వీరవర్మ కానీ ఆమె మాటలను అంగీకరించలేదు.

"రేపటి రోజున రాజు కాదగినవాడు ముందుగానే తన వీరపరాక్రమాలను లోకానికి తేటతెల్లం చేయడం అవసరం. దిగ్విజయ యాత్ర తప్పకుండా చేయాల్సిందే! నీకు ఆరునెలలు సమయం ఇస్తున్నాను. నీతో కూడా నీ పెద్ద తమ్ముడైన సుధన్వుడిని తీసుకుని వెళ్లు. చతురంగ బలాలతో తరలి వెళ్లండి. తూర్పుదిక్కున నీ కీర్తిపతాకను ఎగురవేసి రా.. జయోస్తు!" అన్నాడు రాజు.

వీరవర్మ, సుధన్వుడు తల్లిదండ్రులకు నమస్కరించి బయల్దేరారు. తూర్పుదిక్కున ఉన్న అంగ వంగ కళింగ రాజ్యాలలో చొరబడి.. ఆయా పాలకులను శరణాగతులను చేసుకున్నారు. తమ సార్వభౌమత్వాన్ని వారిచేత అంగీకరింప చేశారు. తండ్రి విధించిన గడువు సమీపిస్తుండటంతో ఇద్దరూ ఇంటిముఖం పట్టారు.

సేనలతో కలిసి వస్తూ ఒక అరణ్యం మధ్యలో విడిది చేశారు. అది ఒక రుషిగారి తపోవనం. ఆ సంగతి తెలియని సేనావాహిని.. అది మామూలు అరణ్యమే అనుకుని, చెట్లకొమ్మలను విరిచేస్తూ.. పూలు %--% పళ్లను రాల్చేస్తూ.. అంతా చిందరవందర చేసేశారు.

అంతలో అక్కడికి ఒక మునికుమారుడు వచ్చి, వారిపై ఆగ్రహావేశాలు ప్రదర్శించ సాగాడు.

వీరవర్మ అతనికి నమస్కారం చేసి.. "స్వామీ! ఇది మీ తపోవనమని తెలియక ఇక్కడ విడిది చేశాం. మీరు శాపానుగ్రహ సమర్థులు. మమ్మల్ని క్షమించండి" అని వేడుకున్నాడు.

అప్పుడు శాంతించిన మునికుమారుడు.. "మా గురువుగారు ఇక్కడికి దగ్గరలోనే ఉన్నారు. మీరు ఆ మహాత్ముని వద్దకు వచ్చి, తప్పు ఒప్పుకొని వెళ్లండి. లేకపోతే ముప్పు రాగలదు" అన్నాడు.

ఆ మాటలకు అంగీకరించిన వీరవర్మ.. వినీత వేషాన్ని ధరించి ఒంటరిగా, గురువు వద్దకు వెళ్లాడు. రుద్రాక్షమాలలు ధరించి, భస్మ లేపనుడైన ముని పాదాలకు సాష్టాంగం చేసి.. "మహాత్మా! నేను తాళధ్వజుని కుమారుణ్ని. నా పేరు వీరవర్మ. మా సేన తెలియక మీ తపోవనాన్ని చిందరవందర చేసింది. మీరు ప్రసన్నులై, మా తప్పు మన్నించాలని కోరుతున్నాను" అన్నాడు.

"నువ్వు తాళధ్వజుని కుమారునివా?! మీరెవరో తెలియక మా శిష్యుడు మిమ్మల్ని అదిలించినట్లు ఉన్నాడు. పోనివ్వు. ఇదీ మంచిదే! ఈపూట మా ఆతిథ్యం స్వీకరించి, రేపు వెళ్లవచ్చు" అన్నాడు ఆ ముని. దాంతో వీరవర్మ మనసు తేలికపడింది.

"రాకుమారా! అదే నా తపోవన శైలం. ఎన్నెన్నో అద్భుతాలకు నిలయం. ఆ కొండమీదనున్న గుహలో నిలిచి చూస్తే ఇంద్రాది దిక్పాలకుల నగరాలు కనిపిస్తాయి. ఇంకా ఆ కొండపైన అనేక వినోదాలు ఉన్నాయి. నా శిష్యుడు నీకవన్నీ చూపిస్తాడు. వెళ్లి చూసి రా.. ఈలోగా భోజనాదికాలు సిద్ధం చేయిస్తాను" అని చెప్పాడు ముని.

వీరవర్మకు మనసులో ఇష్టం లేకపోయినా, కాదంటే మునిగారికి ఎక్కడ కోపం వస్తుందో అని ఒప్పుకొన్నాడు. తన తమ్ముణ్ని, సేనలను అక్కడే విడిది చేయమని చెప్పి.. శిష్యుడితో కలిసి కొండపైకి మెట్ల మార్గంలో వెళ్లాడు. శిష్యుడు ఆ పర్వతం మీద అనేక వింతచెట్లను, పూలను చూపిస్తూ ఒక గుహ వద్దకు తీసుకువెళ్లాడు. దానిముందు ఒక గోపురం ఉంది. పెద్దపెద్ద కవాటాలు మూసి ఉన్నాయి.

"ఏమిటిది స్వామీ! ఏదైనా సౌధద్వారమా.. గుహాముఖమా? దీనిలో ఎవరైనా ఉన్నారా?" అని అడిగాడు వీరవర్మ.

అందుకు మునికుమారుడు.. "మా గురువుగారు చెప్పిన గుహ ఇదే! దీనిలోకి వెళ్తే దిక్పాలకుల నగరాలు కనిపిస్తాయి. రాకుమారా! ఈ తలుపులు బలశాలులు కానీ తీయలేరు. కొంచెం సాయంపట్టు" అన్నాడు.

వీరవర్మ అతణ్ని తప్పుకోమని చెప్పి, ఒక్కతోపుతో తలుపులు తెరిచాడు. లోపల విశాలంగా ఉంది. గోడలు చిత్ర విచిత్రమైన ప్రతిమలతో నింపి ఉన్నాయి.

"స్వామీ! ఈ బొమ్మలే దిక్పాలకులా?!" అని ప్రశ్నించాడు వీరవర్మ.

"కాదు రాజపుత్రా! అదుగో.. ఆ బల్లమీద నిలబడి చూస్తే ఆ విశేషాలన్నీ కనిపిస్తాయి. దానినెక్కి చూడు" అని చెప్పాడు మునికుమారుడు.

వీరవర్మ ఒక్క ఉదుటున బల్లపైకి ఎక్కాడు. అంతలో పక్కనే అమర్చిన మీట ఒకటి గుబేలుమని సడలింది.

ఆ బల్ల భూగర్భంలోకి జారిపోసాగింది. అదో పెద్ద సొరంగం. గుండ్రంగా, నునుపుగా.. పట్టుకోవడానికి ఏ ఆధారం లేకుండా ఉంది. కన్ను పొడుచుకున్నా ఏమీ కనిపించని చీకటి.

అంతూదరీ ఏమీ లేని అగాధంలో పడిపోతున్నాడతను. గట్టిగా అరిచినా ప్రయోజనం ఏమీ కనిపించలేదు. తల తిరుగుతున్నది. ఏమీ ఆలోచించ లేకపోతున్నాడు. కొంతసేపటికి స్పృహతప్పింది.ఆ బల్ల అలా ఎంతసేపు అగాధంలోకి జారిపోయిందో తెలియదు. చివరికి అతడున్న రాతిబల్ల రెండుగా విడిపోయింది. వీరవర్మ ఒక ఇసుక పరుపుమీద పడ్డాడు. అక్కడొక రాక్షసుడు ఉన్నాడు. ప్రాణం కడబట్టి ఉన్న వీరవర్మ నెత్తిమీద ఒక గదతో మోదబోయాడు. అంతలో లంబోదరి అనే రాక్షసి వచ్చింది.

"ఆగు.. ఆగరా కుంభా! ఆ మానవుణ్ని చంపవద్దు" అని వారించింది.

"దేవీ! ఈ కళేబరంలో ఇంకా ప్రాణం ఉంది. వీణ్ని పూర్తిగా చంపి రాజుగారి వంటశాలకు తీసుకుపోవాలి కదా!" అని ప్రశ్నించాడు కుంభుడు.

దానికి లంబోదరి.. "కుంభా! మన సేనాని నరాంతకుల వారి ఇల్లాలిప్పుడు చూలాలిగా ఉన్నది. ఆమెకు పాపం తాజా నరమాంసం తినాలని కోరికగా ఉందట. ఎల్లుండే ఆవిడగారి సీమంతం. ఆనాటికి ఎలాగైనా తాజా మాంసం సంపాదించమని నరాంతకుల వారు నన్ను ఆదేశించారు. వీణ్ని అక్కడికి పంపిద్దాం. కానీ, ఇప్పుడే చంపితే ఎల్లుండికి శవం కుళ్లిపోతుంది. అందువల్ల వీణ్ని ఇలాగే తీసుకుపోయి వారికి అప్పగించు. నీకు మంచి బహుమానం దొరుకుతుంది. రాజుగారు కనుక అడిగితే, ఇవాళ ఏ కళేబరమూ శిలాయంత్రం నుంచి పడలేదని చెప్పుకో!" అని బోధించింది.



కుంభుడు సరేనంటూ వీరవర్మను ఒక తట్టలో వేసుకుని, నెత్తిన పెట్టుకుని బయల్దేరాడు.

ఆ రాజ్యాన్ని పాలించే రాక్షసరాజు పేరు వజ్రకంఠుడు. అతని కూతురు పద్మసేన. ఆమె తన చెలికత్తె అయిన ద్విజటతో కలిసి, ఉద్యానంలో విహరించి ఇంటికి తిరిగి వెళ్తున్న సమయంలో.. దైవవశాత్తూ వీరవర్మను తట్టలో పెట్టుకుని వెళ్తున్న కుంభుడు కనిపించాడు. రాజకుమారిని చూడటంతోనే కుంభుడు పక్కకు తొలగిపోవడానికి ప్రయత్నించాడు. అతని వాలకం కనిపెట్టిన రాజపుత్రిక.. అనుమానంతో దగ్గరికి పిలిచింది.

"ఎవరు నువ్వు? ఆ గంపలో ఏముంది? నీ ముఖం చూస్తుంటే ఏదో దాస్తున్నావని తెలుస్తున్నది. నిజం చెప్పు" అని నిలదీసింది పద్మసేన.

వాడు గజగజా వణుకుతూ.. "తల్లీ! నేను మీ దాసుణ్ని. శిలాయంత్రాన్ని కాపాడే లంబోదరికి అనుచరుణ్ని. ఆమె చెప్పిన పనినే నెరవేరుస్తున్నాను" అని చెప్పాడు."ఆ తట్టలో ఏముందో చూపించు!?" అని అడిగింది పద్మసేన.

ఆ రాక్షసుడు గంప కిందపెట్టాడు. పైమూత తీశాడు.

మేలిమి బంగారు వర్ణంలో మెరిసిపోతున్న వీరవర్మను చూసి పద్మసేన కన్నులు విప్పారాయి. అతని అవయవ సౌష్టవం అచ్చెరువు కలిగించింది.

"అయ్యయ్యో! ఇతనింకా ప్రాణంతోనే ఉన్నట్లున్నాడు. వీణ్ని ఇలా నొక్కిపెట్టావేమిరా?! బయటికి తీయి" అని ఆజ్ఞాపించింది.

కుంభుడు అతణ్ని తట్టలోనుంచి బయటికి తీశాడు. రాకుమార్తె అశ్వశకటంలో పడుకోబెట్టాడు."ఓరీ! రాజుగారు తినాల్సిన మాంసాన్ని నువ్వు వేరేచోటికి తరలించబోయావు. ఇదెంత పెద్ద అపరాధమో తెలుసా?! మా రాకుమారి మంచిది కాబట్టి నీకు ఆపద గడిచింది. ఈ విషయం ఎక్కడా చెప్పకు" అని కుంభుణ్ని బెదిరిస్తూ శకటాన్ని ముందుకు పోనిచ్చింది పరిచారిక ద్విజట.

ఇద్దరూ కలిసి వీరవర్మను అంతఃపురంలోకి చేర్చారు. అతని ఒంటికి చమురు పట్టించి.. సందులు కదిలించారు. వేడినీళ్లతో కడిగారు. మెత్తని శయ్యపైకి చేర్చి.. గోరువెచ్చని పాలను కొద్దికొద్దిగా పట్టించారు.అలా ఎన్నిరోజులు సేవలు చేశారో తెలియదు. చివరికి అతనికి స్పృహ వచ్చింది.తన పక్కనే ఉన్న పద్మసేనను చూసి.. "నేనెక్కడున్నాను.. సుకుమారీ! నువ్వెవరు? ఇది స్వర్గమా!? నీవు అప్సరవా!?" అని ప్రశ్నించాడు.అందుకు పద్మసేన నవ్వి.. "ఆర్యా! ముందుగా మీరెవరో తెలియచేయండి. తరువాత మా గురించి చెబుతాను" అన్నది."నేను భూలోకవాసిని. తాళధ్వజుని కుమారుణ్ని. నన్ను వీరవర్మ అంటారు. దిగ్విజయ యాత్రనుంచి తిరిగి వస్తూ ఒక మునీశ్వరుని శాసనం ప్రకారం చిత్రకూటమెక్కి, భూగర్భంలోకి జారిపోయాను. నాకు అంతవరకే జ్ఞాపకం ఉంది. తరువాత ఏం జరిగిందో తెలియదు. అతను నిజమైన మహర్షే అయితే.. ఇది దిక్పాలకుల నగరాల్లో ఒకటి కావాలి. నువ్వు దేవకన్యవు కావాలి" అని పలికాడు వీరవర్మ.

"రాజపుత్రా! నువ్వు మోసపోయావు. ఇది ఊర్ధ్వలోకం కాదు. సప్త పాతాళ లోకాలలో మొదటిదైన అతల లోకం. దీని పాలకుడైన వజ్రకంఠుడు మా తండ్రి. ఆయన భూలోకంలో ఒక బోనువంటి యంత్రాన్ని ఏర్పాటుచేశాడు. అక్కణ్నుంచి ఇక్కడివరకు ఒక సొరంగాన్ని తవ్వించాడు. దానికి అలంబసుడనే రాక్షసుణ్ని కాపలాగా నియమించాడు. వాడు మునివేషం ధరించి, అక్కడికి వచ్చే మనుషులను ఆ యంత్రంలో ఎక్కించి, సొరంగంలో తోస్తాడు. అందులో పడినవారు సగం ప్రాణం కోల్పోయి, ఈలోకాన్ని చేరుకుంటారు. అలా పడ్డ మానవులను మావాళ్లు వండుకు తింటారు" అని వివరంగా చెప్పింది పద్మసేన.ఆ మాటలు నమ్మశక్యంగా అనిపించలేదు వీరవర్మకు.

"నువ్వు రాక్షస స్త్రీవా?! ఇంత సుకుమారంగా ఉన్నావు. పైగా నామీద దయచూపించి, బతికించావు ఎందుకు?!" అని ప్రశ్నించాడు.

"నా తండ్రి రాక్షసుడే కానీ, మా తల్లి అప్సరజాతికి చెందినది. నాకు రాక్షసజాతి అంటే సుతరామూ ఇష్టం లేదు. మావాళ్లు నాకు స్వయంవరం చాటించారు. రేపో మాపో పెళ్లికొడుకులు నాకోసం రానున్నారు. కానీ నేను మిమ్మల్ని చూడగానే వరించాను" అని చెప్పి తలవంచుకుంది పద్మసేన.

కొద్దిసేపటివరకు వీరవర్మ ఏమీ మాట్లాడ లేకపోయాడు. కొద్దిసేపటి తరువాత మంచం మీదనుంచి లేచి కూర్చున్నాడు.

"సుందరీ! నేనిక్కడికి వచ్చి సుమారు ఎన్ని రోజులై ఉంటుంది?" అని ప్రశ్నించాడు.

"మీ కాలమానానికి మా కాలమానానికి సుమారుగా పక్షం రోజుల తేడా ఉంటుంది. మా కాలమానం ప్రకారం రెండురోజుల కిందటే మిమ్మల్ని ఇక్కడికి తీసుకువచ్చాను" అని చెప్పింది పద్మసేన.

"అలా అయితే ఆ బిలంలో పడి ఎన్నిరోజులు కిందికి జారానో కదా!".. స్వగతంగానే పైకి అనుకున్నాడు వీరవర్మ.

సరిగ్గా అదే సమయానికి.. వీరవర్మ సోదరుడైన సుధన్వుడు శిలాయంత్రంపై జారి, ఇసుక పరుపుమీద పడ్డాడు. వెంటనే జాగరూకుడైన కుంభాసురుడు రాతిగదతో సిద్ధమయ్యాడు. ఇది వరకు లాగానే లంబోదరి వాణ్ని వారించింది. "ఒరేయ్! వాడు ప్రాణాలతో ఉన్నాడో లేదో చూడు" అన్నది.

# తీకు తీర లేవరా..

పంద్రాగస్టుకు వర్షం అడ్డొచ్చేది కనుక.. మా బళ్లో జనవరి 26 వేడుకలు గొప్పగా చేసేవారు. తరువాతి రోజుల్లో స్కూల్ డేనూ బాగా జరిపేవారు. వ్యాసరచన, వక్తృత్వం, చిత్రలేఖనం, పాటల పోటీలు.. వారంరోజుల ముందునుంచీ జరిగేవి. ఆటల పోటీలు కూడా అంతే! రెండు వారాల ముందునుంచే హడావుడి మొదలయ్యేది.మాబడిలో విద్యార్థుల సంఖ్య పెరగడంతో.. మెయిన్ బిల్డింగ్ సరిపోయేది కాదు. ఊరివాళ్ల సహకారంతో నిర్మించిన ఓ పొడవాటి గుడిసెలో ఎనిమిదో తరగతి రెండు సెక్షన్లూ జరిగేవి. బయటి ప్రపంచం కనిపించేది గనుక మాకూ ఆ గుడిసే అద్భుతంగా ఉండేది. ఓ పొడవైన గుడిసెలో ఇండోర్ పోటీలు జరిగేవి. పోటీలు అయ్యేటప్పుడు మాకు మధ్యాహ్నం క్లాసులు ఉండేవి కావు. లంచ్ అవగానే.. ఆటలు మొదలు పెట్టేవారు. పోటీల విషయానికొస్తే ఒక్క పాటల్లో తప్ప.. నేను అన్నిట్లో పేరు ఇచ్చేదాన్ని. ఇలా అనేకంటే.. ముందు మా టీచర్లే నాపేరు రాసేవారు. వ్యాస రచన, వక్తృత్వ పోటీల్లో నాకే ఫస్ట్ ప్రైజ్ వచ్చేది. పోటీలున్న రోజుల్లో క్లాసులు పెద్దగా జరిగేవి కావు గనుక, లంచ్ అవర్లో ఇంటికి వచ్చి మరికొంత సేపు బిందాస్‌గా గడిపేవాళ్లం.

ఓసారి ఇలాగే ఇంటికి వచ్చాం. అక్క తొమ్మిది, నేను ఎనిమిదో తరగతిలో ఉన్నాం. అక్క స్నేహితులందరూ ఇంటికొచ్చారు. అమ్మ పెట్టిన కిచిడీ తిని.. ఇంటి వెనుక పెరట్లోకి దౌడు తీశాం. నేను నా సహజ లక్షణం ప్రకారం జామచెట్టు ఎక్కాను. ఆ చెట్టు ఏడాది పొడవునా విరగకాసేది. అక్క ఫ్రెండ్స్ అందరికీ పండ్లు తెంపి కిందికి విసిరేశాను. అందరూ కబుర్లు చెప్పుకొంటూ దూరంగా ఉండగా.. ఒక్క రోజారాణి అనే పక్కూరి అమ్మాయి మాత్రం ఆ చెట్టు కిందినుంచి కదల్లేదు. "రమా! నువ్వు చెట్టు దిగేదాన్క ఇక్కడ్నే ఉంట తియ్యి" అని నన్ను సంతోషపెడదామని చూసింది. నేనేం ఉబ్బిపోలేదు. "ఏంగాదు తియ్యి. నేను ఈ చెట్టు రోజుకు పదిసార్లు ఎక్కుత, దిగుత. కావాల్నంటే నువ్వు కూడా పో అక్కా!" అన్నాను. అక్క ఫ్రెండ్స్‌ను మనం కూడా 'అక్కా!' అనుట ధర్మమే కదా! ఆమె వదల్లేదు. అవీ ఇవీ మాట్లాడి చివరికి "రమా ఇవ్వాళ ఉపన్యాస పోటీల ఏం మాట్లాడుతవోయ్!" అని అడిగింది. అలాంటి విషయాల్లో నా సోయిలో నేనుండను. అడిగింది కదా.. అని నేను ప్రిపేర్ అయిన మ్యాటర్ అంతా నోటికి చెప్పేశాను. ఆ తరువాత చూడమని నా నోట్‌బుక్ కూడా ఆమెకు ఇచ్చాను. "అబ్బ! మంచిగ ప్రిపేర్ అయినవు గదబ్బా! నీకే ఒస్తది ఫస్ట్‌ప్రైజ్!" అని నన్ను మెచ్చుకున్నది. ఆ తర్వాత స్కూల్‌కి వెళ్లాం. మధ్యాహ్నం ఒంటిగంటకు వక్తృత్వ పోటీ మొదలైంది. అంశం.. 'స్వాతంత్ర్యోద్యమంలో నా అభిమాన దేశ నాయకుడు' అనుకుంటా. ముందు పదో తరగతి వాళ్లు, తరువాత తొమ్మిదో తరగతి వాళ్లు, ఆ తరువాత మా వంతు.. అంటే ఎనిమిదో తరగతి. కొందరు కాగానే.. 'రోజారాణి, నైన్త్ ఏ' అని పిలిచారు. వెంటనే మన సోదరి నడుచుకుంటూ వెళ్లి, మొత్తం నా పాయింట్స్ అన్నీ.. వరుసక్రమం కూడా మార్చకుండా చెప్పేసింది. గాంధీ మహాత్ముడు.. దక్షిణాఫ్రికాలో రైలు పెట్టెలోనుంచి బయటికి వెళ్లగొట్టబడటం, స్వదేశానికి రావడం, సహాయ నిరాకరణోద్యమం, దండి మార్చ్, రౌండ్ టేబుల్ సమావేశాలు, సత్యాగ్రహం, సబర్మతి ఆశ్రమం, అహింసే ఆయుధం.. ఇలా చెబుతూ పోతుంటే నేను తెల్లబోయి, ఆశ్చర్యపోయి, దిగ్భ్రాంతి చెంది.. ఎన్ని పర్యాయ పదాలున్నాయో అవన్నీ పొంది.. విభ్రమతో చూస్తూ ఉండిపోయాను. ఈ లోగా మనకూ కొద్దిమంది ద్రోణాచార్యులు ఉంటారు కదా! ఆ ముందు రోజు క్లాస్‌లో నేను చెప్పిందంతా ఆమె మాట్లాడుతుంటే.. 'అరె! రమ స్పీచ్ ఈమె మాట్లాడుతున్నదేంది?!' అనుకున్నారట. గాంధీ గురించి నేను చెబుదామనుకున్నవి ఇంకేమీ మిగల్లేదు. ఇంక నా బొంద.. నేనేం చెబుతాను? చెప్పినా ఆమె చెప్పిన తరువాత అవే చెబితే నాది కాపీ అవుతుంది. నాకు ఒకటే టెన్షన్! నేనేం చెప్పినా మా టీచర్లు.. 'ఇదేనా నువ్వు నేర్చుకున్నది?' అంటారేమోనని. అంత ఇదిలోనూ నాకు రోజారాణి తెలివికీ, జ్ఞాపకశక్తికీ ముచ్చటేసింది.నాకు ఒక్క ఇరవై నిమిషాలే టైం మిగిలింది. ఒక్క వేలు చూపించి బయటికి వచ్చి.. మాదే కాక పై తరగతులవాళ్ల ఉపవాచకాలు (నాన్ డిటైల్డ్ బుక్స్) కూడా తెచ్చుకుని 'ఝాన్సీ లక్ష్మీబాయి' గురించి కొంత సమాచారం సంపాదించాను. నా జన్మనామం ఝాన్సీ మరి! నా పేరు పిలవడానికి కొద్దిగా ముందు వచ్చి కూర్చున్నాను. నా పేరు పిలవగానే వెళ్లి ఝాన్సీ రాణి గురించి మాట్లాడాను. ఆమె పేరు మనూ తంబే అనీ, యుద్ధవిద్యలు నేర్చుకోవడం, భర్త చనిపోవడం, కొడుకును వీపుపై కట్టుకుని యుద్ధానికి వెళ్లడం.. ఇలా అప్పటికప్పుడు నేర్చుకున్నవన్నీ మాట్లాడేశాను. మొత్తానికి ఏదో 'కలిపి కొట్టరా కావేటి రంగా!' అన్నట్టయింది నా పని. చివరికి నాకు సెకండ్ ప్రైజ్ వచ్చింది. ఆ తరువాత మా అభిమాన గురువు వరదారెడ్డి సార్ నిజనిర్ధారణ జరిపి, విషయమంతా తెలుసుకున్నారు. ఆ అమ్మాయిని పిలిచి మందలించారు. పాపం.. ఆమెకు ప్రైజ్ కూడా రాలేదు. నన్ను పిలిచి.. "ఎందుకురా! అడిగినోళ్లకు, అడుగనోళ్లకుఅందరికీ చెప్పుడు? ఇప్పుడు జూడు, ఆ పిల్ల జెయ్యంగ నీకు ఫస్ట్ ప్రైజ్ రాకుండ బాయె! ఇంకొకసారి జెప్పినవంటే చూడు!" అని కోప్పడ్డారు. నేను ఏమాత్రం పశ్చాత్తాపం చెందకుండా.. "మనకు తెల్సింది నలుగురికి చెప్పాల్నని మీరే చెప్పిను గద సార్!" అన్నాను. "నీ ఖర్మ!" అని తల కొట్టుకున్నాడు ఆయన. మా అక్క రోజారాణికి క్లాస్ పీకిందట. 'ఏహె! నేను రమను ఉత్తగనే అడిగిన! నేను కూడ శాన రాసుకొని నేర్చుకున్న!' అన్నదట. "ఎందుకు చెల్లే! నువ్వు నన్ను పిలిస్తె అప్పుడే దాన్ని మాతోపాటు దూరంగ తీసుకొని పోదును!" అని అక్క నన్ను కూడా తగురీతిలో మందలించింది. నేను అలాంటప్పుడు.. 'స్పీచ్ ఈజ్ సిల్వర్, సైలెన్స్ ఈజ్ గోల్డ్!' సూక్తిని పాటిస్తూ, వీలైనంత అమాయకంగా మొహం పెట్టి మాట్లాడకుండా ఉంటాను.



# దెబ్బకు దెబ్బ



మొగులుమీది పల్లెల ముప్పై ఇండ్లు ఉంటయి. అన్ని ఇండ్లకు ఒక్కటే కిరాణ దుకునం ఉంది. ఆయినె ఆడింది ఆట.. పాడింది పాట.. శెప్పింది ధర.. ఇచ్చిందే మాలు! ఆయినెను మాట అనడానికి లేదు. అట్లని సామాను కొనకుంట ఉండలేరు. ఆని ఇకమతులు.. జోకుట్ల గోల్‌మాల్ అన్ని దెలిశినా.. ఒక్కటే దుకునమాయె! ఊరోల్లంత గప్‌చిప్‌గ ఉందురు. కాదంటె ఉప్పుకారం గొనాల్నన్నా అడివిలకెల్లి ఆరేడు కోసులు నడిశి పోవాలె. ఆ ఊల్లెనే రాయబోసు అనే ఒక ముసలాయినె గూడ ఉంటుండె. ఆయినెకు జెరంత కండ్లు మస్కమస్క గనిపిత్తయి గని.. సర్వం దెల్శినోడు. సర్వం జూశినోడు. రెండు మూడు బర్లున్నయి.

పాలు, పెరుగు అమ్ముకుంట ఆల్ల కుటుంబం బతుకుతాంది. దీలె పండుక్కు పోలెలు జేసుకుందామని కొత్త కోడలు పిల్ల అడిగితే.. బెల్లం దెద్దామని దుకునంకు వోయిండు రాయబోసు. రాయబోసుకు కండ్లు జరంత మస్కగ కనిపిత్తయని దుకునపాయినెకు దెలుసు. కిలో బెల్లం ఇయ్యిమంట రాయబోసు అడుగంగనే.. కండ్లు కనవడయని ముప్పావు కిలో బెల్లం జోకి, కిలో అంట ఇచ్చిండు. రాయబోసు వోతుంటే.. "తాతా! పండుక్కు ఇంట్ల నెయ్యడుగుతాండ్లు! ఓ కిలో అంత నెయ్యి వంపు" అంట జెప్పిండు. "అట్లనే!" అంట రాయబోసు ఇంటికి వోయి.. నెయ్యి జోక్కొని దెచ్చిచ్చిండు. నెయ్యి గిన్నెను కాంటకేశిన దుకునపాయినె.. "అగో! గిది ముప్పావు కిలోనే ఉంది" అనంగనే, "మా ఇంట్ల బాట్లుగీట్లు ఉంటయా బిడ్డా! నువ్విచ్చిన బెల్లానికే మా కోడలు ఎత్తుగట్టి నెయ్యిచ్చింది. బెల్లం కిలంతుంటె నెయ్యి గూడ కిలంతనే ఉంటది" అంట జెప్పిండు. తేలు గుట్టిన దొంగోలె.. నోరు మూస్కోని రాయబోసుకు పైసలిచ్చిడు దుకునపాయినె.

సత్యమేవ జయతే



# స్వయంభువుడు తాడ్ బండ్ వీరాంజనేయుడు

**భాగ్యనగరంలో ఏటా నిర్వహించే హనుమాన్ జయంతి వేడుకల గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాల్సిన అవసరం లేదు. స్వామివారీ సేవలతో మొదలయ్యే ఈ వేడుకలు శోభాయత్రతో ఘనంగా ముగుస్తాయి. ఏటా చైత్ర పౌర్ణమిరోజు హన్ మాన్ (చిన్నజయంతి), వైశాఖ బహుళదశమినాడు (పెద్ద హను మాన్) జయంతిని ఘనంగా నిర్వహిస్తారు. లక్షలాది దీక్షాపరులు, భక్తులు స్వామివారిని దర్శించుకొని తరిస్తారు. ముఖ్యంగా పెద్ద హన్ మాన్ జయంతి సందర్భంగా మూడురోజుల పాటు హెూమం యాగాదులు నిర్వహిస్తారు. నేడు పెద్ద హనుమాన్ జయంతి ఈ సందర్బంగా సికింద్రాబాద్ లోని సిక్ విలేజ్ లో ఉండే ప్రముఖ హనూమాన్ టెంపుల్ తాడ్ బండ్ వీరాంజనేయస్వామి దేవాలయం పై ప్రృతేక కథనం.**







– తాడ్ బండ్ ప్రాంతంలో నెలకొన్న శ్రీ వీరాంజనేయస్వామి దేవాలయం స్వయంభువుడని ప్రతీతి. మొగలులు, రాజపుత్రులు, కుతుబ్ షాహీలు ఈ దేవాలయం కోసం కొన్ని అభివృద్ధి పనులు చేసినట్లు చెబుతుంటారు.

– ఇక్కడ ఉన్న మరో ప్రత్యేకత ఏంటంటే... హనూమాన్ వైవాహిక జీవితానికి సంబంధించిన విశేషాలు శిలాఫలకం పై ఉంటుంది. నవ వ్యాకరణంలో చివరి నాలుగు అంకాలను పూర్తి చేయాలంటే ఖచ్చితంగా గృహస్థుడై ఉండాలని, ఇందుకోసం తన కమార్తె సువర్చలను వివాహం చేసుకోవాలని స్వామివారికి గురువైన సూర్యుడు సూచిస్తాడు. ఇందుకు అంగీకరించిన ఆంజనేయుడు ఆమెను వివాహమాడతాడు. కానీ, ఆపై బ్రహ్మచారిగానే కొనసాగాడు. ఇక సువర్చల స్వామివారి ధ్యానంలోనే తన శేష జీవితాన్ని గడిపేస్తుంది. ఇక్కడ వీరిద్దరి ప్రతిమలు ఇక్కడ మనకు గోచరిస్తాయి.

– గర్భాలయం మొత్తంను గ్రానైట్ రాయితో నిర్మించారు. ముఖమండపం విశాలంగా ఉంటుంది. విమాన గోపురం, మహారాజ గోపురాలతో శోభాయమానంగా ఉంటుంది.

– 40 రోజులపాటు జరిగే మండల దీక్షలు, మండల ప్రదక్షిణాలు, మండల అభిషేకాల కోసం తెలుగు రాష్ట్రాల నుంచే కాదు, పొరుగు ప్రాంతాల నుంచి కూడా భక్తులు ఈ దేవాలయానికి వస్తుంటారు. మండల ప్రదక్షిణాలు మరియు పూజల కోసం ప్రత్యేకంగా నలభై రోజులపాటు ఇక్కడే ఉండాలని కోరుకుంటారు.

– భక్తుల సౌకర్యార్థం ఆలయ నిర్వాకులు పలు సత్రాలను నిర్మించారు. సత్రాలతో పాటు భోజనశాలలు తదితర సౌకర్యాలు ఈ మందిరంలో భక్తుల కోసం ఏర్పాటు చేశారు.

– ఈ ఆలయం రజత, బంగారు జూబ్లీ ఉత్సవాలను కూడా జరుపుకుంది

– ప్రతి మంగళ, శనివారాలలో ఇక్కడ కోలాహలం మాములుగా ఉండదు. వేల సంఖ్యలో స్వామివారి దర్శనార్థం తరలివస్తుంటారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఆలయ సిబ్బంది అన్ని రకాల వసతులను విస్తృతంగా ఏర్పాటు చేస్తారు.

– వాహన పూజకు ఈ ఆలయం బాగా ఫేమస్.

– తక్కువ సొమ్ముతో పెళ్ళి వేడుకలు, ఆధ్యాత్మిక, సామాజిక కార్యక్రమాలకు నిర్వహించుకునేందుకు ఓ కళ్యాణ మండపం కూడా ఉంది. కళ్యాణ మండపం అద్దెకు తీసుకున్నవారికి అధిక గదులు కేటాయిస్తారు. (కళ్యాణ మండపం బుకింగ్ కోసం : శ్రీ క్యాస లక్ష్మీ నారాయణ, ట్రస్టీ ఫోన్ నెం: 040 – 656 41 658. గదుల కేటాయింపుల కోసం ఫోన్ నెం. 040 -664 99 966, 98490 18297)

దర్శన వేళలు :

– ప్రతిరోజూ (మంగళ, శనివారాలలో తప్ప) ఉదయం 5. 00 గంటల నుండి 11.30 వరకు, సాయంత్రం 4.00 గంటల నుండి 8.30 వరకు.

– మంగళవారం ఉదయం 4.00 గంటల నుండి 12.00 వరకు, సాయంత్రం 4.00 గంటల నుండి 9.00 వరకు

– శనివారం ఉదయం 4.00 నుండి 12.30 వరకు

**మంగళ, శనివార అభిషేకాల సమయం :**

– అభిషేకం ఉదయం 4.00గంటలకు

– మిగతా రోజులలో అభిషేకం ఉదయం 5.00 గంటలకు. (అభిషేకం తరువాత సింధూర అలకారం మరియు విశ్వరూప అలంకారం ఉంటాయి)

వాహన పూజ మరియు అర్చన సమయ వేళలు :

– ప్రతిరోజూ (మంగళ, శనివారాలు తప్ప) ఉదయం 8.30 గంటలనుండి 11.00 వరకు తిరిగి సాయంత్రం 4.30 గంటలనుండి 8.00 వరకు– మంగళవారం ఉదయం 8.30 గంటలనుండి 11.30 వరకు, సాయంత్రం 4.30 గంటలనుండి 8.30 వరకు.– శనివారం ఉదయం 8.30 గంటలనుండి 11.30 వరకు, సాయంత్రం 4.30 గంటలనుండి 10.00 వరకు.హనూమాన్ జయంతి సందర్భంగా భక్తులు కోలాహలంగా నిర్వహించే శోభాయాత్ర ఈ తాడ్ బండ్ ఆలయం వద్దే ముగుస్తుంది. దీంతో ఇక్కడ పోలీసులు ప్రత్యేకమైన నిఘాతోపాటు గట్టి భద్రత చర్యలు తీసుకుంటారు.

# శనీశ్వరుడి ప్రత్యేకతలు



హిందూ సంస్కృతీ, సంప్రదాయాలలో శనిగ్రహానికి విశిష్టమైన ప్రాధాన్యత వుంది. కాలమానప్రకారం చంద్రుడు పక్షంలోని పదమూడవ రోజును త్రయోదశి అని అంటారు. ఇది సంవత్సరంలో పన్నెండుసార్లు వస్తుంది. ఇందులో కొన్నింటికి హిందూ ధర్మంలో ప్రత్యేక విశిష్టత వుంది. శనికి త్రయోదశి అంటే చాలా ఇష్టం. అందుకే శనివారంనాడే శనిగ్రహానికి పూజలు నిర్వహిస్తారు. ఏ త్రయోదశి అయితే శనివారంరోజు సంభవిస్తుందో.. ఆరోజున శని విగ్రహాన్ని "శనీశ్వరుడి"గా పిలుచుకుంటారు. ఇటువంటి సమయంలో శని మానవులు కోరుయన్న యోగాలను అందించి, మూడు దోషాలను దూరం చేస్తాడని ప్రజలు విశ్వసిస్తారు. మొత్తం నవగ్రహాలకు ఈ శనీశ్వరుడు అధిపతి. పురాణాలప్రకారం త్రయోదశినాడు శనైశ్చరుని భక్తితో ఆరాధించిన వారికి ఎటువంటి అవాంతరాలు కలగుండా.. వారికి శుభం జరుగుతుందని తెలిపి వుంది. భూమి సూర్యుని చుట్టూ తిరగడానికి 24 గంటలు పడుతుంది. అదే శనిగ్రహం సూర్యుని చుట్టూ తిరగడానికి ఏకంగా 30 సంవత్సరాల కాలం పడుతుంది. అందుకే శనిగ్రమాన్ని "మందుడు" అని మహర్షులు పేరు పెట్టారు. అంతేకాదు... శనిగ్రహుడు జీవరాసులను సత్యమార్గంలో నడిపించడానికి అవతరించాడని కూడా వారు పేర్కొంటున్నారు. సాధారణంగా చాలామంది శని పేరు వినగానే అందరూ భయపడిపోతారు. ఆందోళనలకు గురి అవుతుంటారు. అయితే ఆయన్ని భక్తితో శ్రద్ధగా కొలిస్తే.. సకలఐశ్వర్యాలతోపాటు శుభాలను ప్రసాదిస్తాడని నమ్ముతారు.శనివారం – త్రియోదశినాడు నల్లటి దుస్తులు ధరించి, శనిస్వామికి నువ్వులనూనెతో అభిషేకం చేయిస్తే సంతోషిస్తాడని భక్తులు నమ్ముతుంటారు. మందపల్లి మందుడు :తూర్పుగోదావరి జిల్లాలోని కొత్తపేట మండలంలో మందపల్లి అనే గ్రామం వుంది. ఈ గ్రామంలోనే ప్రాచీనమైన శనీశ్వరాలయం వుంది. ఈ ఆలయానికి దగ్గరలోనే ధండిచి మహర్షి ఆలయం కూడా వుంది. పురాణాల ప్రకారం.. ధండిచి మహర్షి అసురులను చంపడానికి ఇంద్రుడికి తన వెన్నుముకను దానంగా ఇచ్చాడు. మందపల్లి శనీశ్వర స్వామి ఇతర ఆలయాలకు కాస్తంత భిన్నం. శత్రు, రోగ, రుణ బాధల నుంచి విముక్తి కోసం వేలాదిమంది భక్తులు వస్తుంటారు. జాతక చక్రంలో శనితో సమస్యలున్నవారు కూడా వస్తుంటారు.పూర్వం అశ్వత్థ్, పిప్పలాదులనే రాక్షసులు ఈ ప్రాంతంలో తపస్సు చేసుకునే మునులను సంహరించి వారిని భక్షించేవారట. అప్పుడు వారంతా వెళ్లి అక్కడే పరమేశ్వరుని తపస్సులో ఉన్న శనీశ్వరునితో మొరపెట్టుకున్నారట. వారి ఆవేదనలను విన్న శనీశ్వరుడు ఆ రాక్షసులను హతమార్చాడు. అసుర సంహారం వల్ల కలిగిన బ్రహ్మహత్యాపాతకాన్ని నివారించుకునేందుకు మందపల్లిలో శివలింగాన్ని ప్రతిష్ఠించి పూజలు చేశాడట. అప్పట్నుంచి ఆ ఆలయం శన్కైశ్చర క్షేత్రంగా పేరుపొందింది. అర్ధాష్టమశనితోనూ బాధపడేవారు ఈ స్వామికి తైలాభిషేకం జరిపిస్తే అవన్నీ తొలగిపోతాయని ప్రతీతి. ఇటీవలే కర్ణాటకలోని ఉడుపిలో దేశంలోనే అతిపెద్దదైన శనీశ్వరుడి విగ్రహాన్ని (23 అడుగులు) ఆవిష్కరించారు.



# వ్యతిరేకతల నివారణకు క్రీం బగళాయై నమః

పీతాంబరాం తాం ద్విభుజాం త్రినేత్రాం గాత్రగోజ్జ్వలా శిలా ముద్గర హస్తాం చ స్మరేత్తాం బగళాముఖీమ్"జిహ్వాగ్రమాదాయ కరేణ దేవీం వామేన శత్రూన్ పరిపీడయంతీం గదాభిఘాతేన చ దక్షిణేన పీతాంబరాఢ్యాం ద్విభుజాం భజామి"మన చుట్టూ ఉండే ప్రకృతికి సంబంధించిన ఎండ, వాన, చలి వంటి ప్రతికూలతలను తట్టుకోవడానికి మనం ఎన్నో ప్రయత్నాలు చేస్తుంటాం. సాధారణంగా మనం తట్టుకునే శక్తి ఉన్నంత వరకు ఏ అంశమైనా ప్రతికూలత కాదు. మన శరీరం, మనస్సులు తట్టుకోలేనప్పుడు మాత్రమే దానిని 'ప్రతికూలత' అంటాం. ఇవి మన చుట్టూ వుండే వ్యక్తులలో, వాతావరణంలోనే కాకుండా మనలో కామ క్రోధాదుల రూపంలోనూ ఉండవచ్చు. మనలోనూ, మనతోనూ వుండే విరోధుల, వ్యతిరేకతలను మనం నిత్యం అధిగమిస్తుండాల్సి వస్తుంది. అదే విధంగా మాత్సర్యం, ఈర్ష్యాది గుణాలవల్ల మనం పొందే సుఖసంతోషాలు మనం పొందలేకుండా పోయే అవకాశం ఉంది. వాటిని మళ్లీ సాధించుకుంటూ ఉండాలి. మన మనస్సైనా, ఇతరులైనా అనవ సరంగా మాట్లాడటం వల్ల వచ్చే సమస్యలను అధిగమించడానికి కూడా మనం ప్రయత్నిస్తూ ఉండాలి. మానవ మాత్రమైన ప్రయత్నాలన్నీ ఒక స్థాయి దాటిన తర్వాత పనికిరావు. అవతలి వారి వ్యతిరేకతల స్థితి తీవ్రంగా ఉంటున్నప్పుడు మనం శక్తిపైన ఆధారపడక తప్పదు. ఆ శక్తులు అనేక రూపాలలో ఉన్నప్పటికీ వ్యతిరేకతలను నివారించగలిగే ప్రత్యేక శక్తి కలిగిన అమ్మవారు 'బగళాముఖీ దేవి'. ఈ అమ్మవారి స్తోత్రాదులు శ్రద్ధతో ప్రతిరోజూ కదలకుండా కూర్చుని నియమబద్ధంగా పఠిస్తే మనలో, మనతో వున్న వ్యతిరేక ప్రభావాలు పోతాయి. మన మాటకు విలువ పెరుగుతుంది. వాక్కును నియమించే శక్తికూడా వస్తుంది. మనం తట్టుకోలేని వ్యతిరేకతలు మనకు వస్తున్న సందర్భంలో మనం ఈ అమ్మవారిని ప్రతిరోజూ ఒక గంటసేపు నియమబద్ధంగా ప్రార్థించడం వల్ల మేలు కలుగుతుంది. 'క్రీం బగళాయై నమః' అనే మంత్రాన్ని అవసరానుకూలంగా, శ్రద్ధాభక్తులతో జపిస్తే మన చుట్టూ అనవసరంగా మాట్లాడేవారు దూరమవుతారు. మన మాటకు, చేష్టకుకూడా ప్రత్యేక శక్తి ఏర్పడుతుంది. ధర్మబద్ధమైన మన జీవన యానానికి అనుకూలతలు ఏర్పడి, కాలం సుగమం అవుతుంది.

# హడావుడిగా స్నానం చేయడం సరైంది కాదు!



ప్రస్తుత ఆధునిక యుగంలో ప్రతిఒక్కరికి స్నానం ఎలా చేయాలోనన్న విషయం అస్సలు తెలియదు. హడావుడిగా బాత్‌రూమ్‌లోకి వెళ్లడం, అలా నాలుగు మగ్గులు ఒంటి మీద నీళ్లు చల్లుకుని స్నానం అయ్యిందనిపించుకుని పనులకు బయలుదేరడం.. ఇలా చాలామంది చేస్తుంటారు. మరికొంత మంది అసలు మొత్తం శరీరం తడవకుండానే స్నానం అయిపోయిం దనిపిస్తుంటారు. అయితే.. ఈ విధంగా స్నానం ఆచరించడం ఏమాత్రం సరైంది కాదని జ్యోతిష్య నిపుణులు చెబుతున్నారు. స్నానం ఆచరించుటకు సరైన విధి వుంది. దాని ప్రకారం నడుచుకుంటేనే స్నానం ఆచరించినట్లవుతుంది. దీని గురించి తెలుసుకోవడం కంటే.. మరో విషయాన్ని తెలుసుకోవాల్సి వుంది. స్నానాలు పలురకాలుగా వుంటాయి. అవేమిటంటే.. సముద్రస్నానం : స్నానాలన్నింటిలో ఇది ఎంతో శ్రేష్టమైంది. ఎందుకంటే ఆ నీటిలో ఉప్పు ఉంటుంది. ఉప్పు వలన శరీరంలోని మలినాలు పూర్తిగా నశించి.. శుభ్రం అవుతారు. అప్పుడు ఎంతో హాయిగా అనుభూతి పొందుతారు. నదీ స్నానం : సముద్ర స్నానం తర్వాత ఉత్తమమైంది నదీ స్నానం. ఉదయాన్నే నదీ స్నానం చేయటం వలన చర్మరోగాలు దరిచేరవు. నదులు కొండలూ, కోనలు, చెట్లూ అడవుల గుండా ప్రవహించడం వలన వాటిలో ఎన్నోఔషధ విలువలు చేరుతాయి. అందకే నదీ స్నానం ఆరోగ్యదాయకం అని చెప్తారు. పుష్కర స్నానం : పుష్కర సమయంలో స్నానం చేయడం వలన స్త్రీ, పురుషుల చేత పుట్టినప్పటి నుంచీ చేయబడిన పాపం తొలిగిపోతుంది అని నమ్మకం. ఆ సమయంలో మనమే కాదు, ముక్కోటి దేవతలు నదిలో స్నానం ఆచరించి తరిస్తారని భక్తుల విశ్వాసం.

ఇంట్లో స్నానం : పుష్కరస్నానం తర్వాత వచ్చేది ఇంట్లో చేసే స్నానం. ఎక్కువ వేడిగానీ, బాగా చల్లగా ఉన్న నీటితో గానీ స్నానం చేయకూడదు. గోరువెచ్చటి నీటితో స్నానం చేయటం వలన శరీరానికి హాయి చేకూరుతుంది. రోగులు, చిన్నపిల్లలు దీనికి మినహాయింపు. హడావుడిగా కాకుండా ఒక పద్ధతిలో స్నానం ఆచరించాల్సి వుంటుంది.స్నానం చేయటం అనేది ఒక విధి మాత్రమే అనుకుని ముగించుట కన్నా అది ఒక భోగంలా సంతృప్తిగా అనుభవించుట నేర్చుకోవాలి. అందుకే ఆనాడు స్నానఘట్టాలు, స్నాన గదులకు మన వారు ఎంతో ప్రాముఖ్యత ఇచ్చి వుంటారు.